ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం 07.01.2025 | సంపుటి : 11 సంచిక : 180 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

## చర్లపల్లి రైల్వే టర్మినల్ ప్రారంభం

- ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ
- ట్రిపులార్ కనెక్టివిటీకి ప్రాధాన్యత
- త్వరలోనే బుల్లెట్ ట్రైన్ కల సాకారం కానుందని వెల్లడి

**హైదరాబాద్(జనంసాక్షి):** భారత్‌లో త్వరలోనే బుల్లెట్ ట్రైన్ కల సాకారం కానుంది అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోందని తెలిపారు. ఆధునిక హంగులతో నిర్మితమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, కిషన్ రెడ్డి, బండి సంజయ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు.

మిగతా 2లో..



## కేంద్రం సహకరిస్తే ట్రిలియన్ ఎకానమీ సాధిస్తాం

### ప్రధాని మోడీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

**హైదరాబాద్(జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం సహకరిస్తే తెలంగాణ ట్రిలియన్ ఎకానమీ సాధిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం చర్లపల్లి టెర్మినల్‌ను ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్చువల్ గా పాల్గొన్నా సిఎం రేవంత్.. ప్రధాని మోడీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా

మిగతా 2లో..



## పాతబస్తీ అభివృద్ధికి ఎంఐఎంతో కలిసి పనిచేస్తాం



### జూపార్కు- ఆరాంఘర్ ఫ్లైఓవర్‌కు మన్మోహన్ సింగ్‌పేరు
### లాంఛనంగా ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా..
- అభివృద్ధి కోసం ముందుకు వెళ్లడమే మా ధ్యేయం
- ఓల్డ్ సిటీ కాదు..ఒరిజనల్ సిటీ అన్న సీఎం
- పాతబస్తీ అభివృద్ధిలో ఎంతో కీలకమన్న ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ

**హైదరాబాద్(జనంసాక్షి):** ప్రధాని మోడీతో కొట్లాడి హైదరాబాద్ ఓల్డ్ సిటీకి మెట్రో రైలును తీసుకొచ్చినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇది ఓల్డ్ సిటీ కాదని ఒరిజనల్ సిటీ అన్నారు. అవసరమైతే అభివృద్ధి కోసం ఎంపి అసదుద్దీన్ ఓవైసీతో కూడా కలుస్తానని అన్నారు. ఆరాంఘర్- జూపార్క్ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. దీనికి దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పెట్టినట్టు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడారు. మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా.. అసదుద్దీన్‌తో కలవాల్సి వస్తే కలుస్తామని తెలిపారు. అభివృద్ధి కోసం మోడీని అనేక విసయాలు కోరామని అన్నారు. తాను ఎంపిగా ఉన్నప్పుడే చర్లపల్లి విస్తరణకు పట్టుబట్టానని అన్నారు. ఓల్డ్ సిటీకి మెట్రో ఇవ్వాలని ప్రధానిని కోరామని అన్నారు. అభివృద్ధి కోసం

మిగతా 2లో..

## తెలంగాణలో ఓటర్లు 3.35 కోట్లు

### 1,66,41,489 మంది పురుషులు
### 1,68,67,735 మంది మహిళా ఓటర్లు
### 5,45,026 యువత..2,22,091 వృద్ధులు
### జాబితా విడుదల చేసిన ఎన్నికల సంఘం



**హైదరాబాద్(జనంసాక్షి):** సవరించిన ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. జాబితా ప్రకారం.. రాష్ట్రంలో మొత్తంగా 3,35,27,925 మంది ఓటర్లు ఉన్నారు. 1,66,41,489 మంది పురుషులు, 1,68,67, 735 మహిళలు 2,829 మంది థర్డ్ జెండర్ ఓటర్లు.. 18 నుంచి 19 వయసున్న వారు5,45, 02685..సీనియర్లు 2,22,091. ఎన్ఆర్ఐలు 3,591. ప్రత్యేక ప్రతిభావంతులు ఓటర్లు 5,26,993. శేరిలింగం పల్లిలో అత్యధికంగా 7,65,982 మంది, అ త్యల్పంగా భద్రాచలంలో 1,54,134 ఓటర్లు ఉన్నారు

మిగతా 2లో..

## సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు

### రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల గృహాలు మంజూరు చేస్తాం
### వరంగల్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం: మంత్రి పొంగులేటి
### రాష్ట్రంలో ఆర్టీసీని అభివృద్ధిలోకి తెచ్చాం: మంత్రి పొన్నం ప్రభాకర్



### మంత్రి కొండా సరేఖతో కలిసి వరంగల్‌లో ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన ఇరువురు

**వరంగల్ బ్యూరో, జనవరి 06 (జనంసాక్షి) :** రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇదిరమ్మ ఇళ్లు కట్టిస్తాం అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. అన్ని మండలాల్లో మోడల్ ఇందిరమ్మ గృహాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం. సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు శాంక్షన్ చేస్తాం అన్నారు. ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని పంపించాం. 80 లక్షల మంది ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వాటిని స్క్రూటినీ చేసి పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా లబ్దిదారులకు అందిస్తాం అని అన్నారు. దరఖాస్తు చేసుకోని వారు భయపడాల్సిన పనిలేదు. ఇందిరమ్మ గృహాలు అనేది నిరంతర ప్రక్రియ, అర్హులకు తప్పకుండా ఇస్తాం. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తి చేసి అందిస్తాం అని అన్నారు. ఇకపోతే ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలో భద్రకాళి ట్యాంక్ బండ్, టెక్స్ టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి వెల్లడించారు. వరంగల్ రీజియన్‌కు తెలంగాణ ఆర్టీసీ కేటాయించిన

మిగతా 2లో..

### వరుస ఎన్‌కౌంటర్లకు మావోయిస్టుల ప్రతీకారచర్య

## ఛత్తీస్‌గఢ్‌లో పేలిన మందుపాతర

### తొమ్మిదిమంది జవాన్ల మృతి

### మరో ఆరుగురి పరిస్థితి విషమం.. బీజాపూర్ ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు
### సుకుమా జిల్లా కుత్రు అటవీ ప్రాంతంలో చోటుచేసుకున్న ఘటన



**రాయపూర్(జనంసాక్షి):** ఛత్తీస్‌గఢ్‌లోని సుకుమా జిల్లా కుత్రు అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలు ప్రయాణిస్తున్న వాహనాన్ని మావోయిస్టులు మందుపాతర పెట్టి పేల్చివేశారు. ఈ ఘటనలో 9 మంది జవాన్లు మృతి చెందగా.. పలువురికి గాయాలయ్యాయి. ఐఈడీ పేలిన సమయంలో వ్యాన్‌లో 15 మంది జవాన్లు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను బీజాపూర్ జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పెట్రోలింగ్‌లో భాగంగా ఉదయం జవాన్లు కుత్రు అటవీ ప్రాంతంలో ప్రయాణిస్తుండగా.. వారిని లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు ఐఈడీ పేల్చివేశారు. గతకొన్నాళ్లుగా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, సుకుమా జిల్లాల్లో మావోయిస్టుల కదలికలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య తరచూ కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. శనివారం అర్ధరాత్రి ఛత్తీస్‌గఢ్ లోని బస్తర్ ప్రాంతంలో భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందగా..ఓ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం భద్రతా దళాలు మావోయిస్టుల కోసం గాలిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మందుపాతర పేలుడులో 9 మంది మరణించగా.. ఆరుగురికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు.. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని స్థానిక పోలీసు అధికారులు తెలిపారు.. మరణించిన తొమ్మిది మందిలో ఎనిమిది మంది దంతెవాడ డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ జవాన్లు, ఒక డ్రైవర్ ఉన్నారు. దంతేవాడ, నారాయణపూర్- బీజాపూర్ జిల్లాల నుంచి బృందాలు పాల్గొన్న జాయింట్ ఆపరేషన్ తర్వాత సిబ్బంది తిరిగి వస్తున్నారని, ఈ సమయంలో ఈ ఘటన చోటు చేసుకుందని తెలిపారు.

మిగతా 2లో..

## నేరుగా కమిషనర్ చేతికే వినతిపత్రాలు

### హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ
### ఒక్కరోజే ఏకంగా 83 వినతుల రాక
### వీటిపై చర్యలకు 3 వారాల గడువు

**హైదరాబాద్(జనంసాక్షి):** హైడ్రా ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. నగరంలో చెరువులు, పార్కులు ఆక్రమించి భవనాలు నిర్మించారంటూ ఎక్కువ శాతం ఫిర్యాదులు అందాయి. బుద్ధ భవన్ హైడ్రా కార్యాలయంలో సోమవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ అధికారులు ఫిర్యాదులు స్వీకరించారు. అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై ఇవాళ ఒక్కరోజే ఏకంగా 83 ఫిర్యాదులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు అందాయి. వివిధ జిల్లాల నుంచీ పెద్దఎత్తున ఫిర్యాదులు రావడంతో వాటిని

మిగతా 2లో..






## భారత్‌లో ప్రవేశించిన చైనా వైరస్

### బెంగళూరులో రెండు,గుజరాత్‌లో ఒకటి హెచ్‌ఎంపీవీ కేసులు నమోదు

ధృవీకరించిన అధికారులు.. భయాందోళనలో ప్రజలు • ప్రత్యేక సమావేశమైన కర్ణాటక ప్రభుత్వం

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** కరోనా వైరస్‌కు పుట్టినిల్లుగా చెప్పుకునే చైనాలో హ్యూమన్ మెటాప్న్యూ మోవైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందుతోన్న విషయం తెలిసిందే. వైరస్ రోగులతో అక్కడి ఆసుపత్రులు, శ్మశానవాటికలు కిక్కిరిసిపోతున్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా హెచ్‌ఎమ్‌పీవీ వైరస్ ఇతర దేశాలకు కూడా వ్యాపిస్తోంది. తాజాగా భారత్‌లో రెండు రెండు కేసులు వెలుగుచూశాయి. కర్ణాటక రాజధాని బెంగళూరులోని బాప్టిస్ట్ ఆసుపత్రిలో 3, 8 నెలల చిన్నారులకు ఈ వైరస్ పాజిటివ్‌గా తేలింది. ఈ విషయాన్ని భారత వైద్య పరిశోధన మండలి సోమవారం ధృవీకరించింది. ఈ నేపథ్యంలో ఈ కొత్త వైరస్ లక్షణాలు, నివారణ చర్యల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. హ్యూమన్ మెటాన్యూమోవైరస్‌ను(హెచ్‌ఎంపీవీ) మొదట 2001లో గుర్తించారు. 2011-12లో అమెరికా, కెనడా, ఐరోపా ఈ వైరస్ కేసులు నమోదయ్యాయి.

**లక్షణాలు ఏంటి?**

హెచ్‌ఎంపీవీ వైరస్ సోకితే సాధారణంగా దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియా వంటి సమస్యలకు సైతం దారి తీయొచ్చు. సాధారణంగా వైరస్ సోకిన మూడు నుంచి ఆరు

మిగతా 2లో..

## భయపడాల్సిన అవసరంలేదు

### మెటాన్యూమోవైరస్‌పై కేంద్రం కీలక ప్రకటన
### సోషల్‌మీడియా ప్రచారాన్ని నమ్మొద్దన్న కేంద్ర మంత్రి జేపీ నడ్డా

**న్యూఢిల్లీ,జనవరి6(జనంసాక్షి):** మెటాన్యూమోవైరస్ పై కేంద్రం కీలక ప్రకటన చేసింది. ఈ వైరస్ గురించి ఎవరూ ఆందోళనపడొద్దని, ఇది కొత్త వైరస్ కాదని, దేశ ప్రజలు ప్రశాంతంగా ఉండాలని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా అన్నారు. 2001లో తొలిసారి గుర్తించిన ఈ వైరస్ ప్రపంచ వ్యాప్తంగా చాలా ఏళ్లుగా ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం పరిస్థితిని చురుగ్గా పర్యవేక్షిస్తోందని, ప్రజారోగ్యాన్ని కాపాడటానికి అవసరమైన చర్యలను అమలు చేస్తుందని ప్రజలకు హామీ ఇస్తూ నడ్డా ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఇది కొత్త వైరస్ కాదని ఆరోగ్య నిపుణులు స్పష్టం చేశారు.

మిగతా 2లో..

## లాయర్‌ను వద్దంటే విచారణకు రాను

### ఏసీబీ కార్యాలయం నుంచి వెనుదిరిగిన కేటీఆర్
### మళ్లీ నోటీసులిచ్చిన అవినీతినిరోధక శాఖ అధికారులు
### 9న విచారణకు హాజరుకావాలని ఆదేశం

**హైదరాబాద్(జనంసాక్షి):** ఫార్ములా ఈ-రేస్ కేసులో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ విచారణ నిమిత్తం ఏసీబీ కార్యాలయం వద్దకు రాగా తన న్యాయవాదిని పోలీసులు అడ్డుకోవడంతో పోలీసులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పోలీసు ఉన్నతాధికారులు ఆయనతో మాట్లాడగా.. న్యాయవాదికి అనుమతి నిరాకరణపై రాతపూర్వకంగా ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. ”ఇవాళ ఏసీబీ కార్యాలయానికి రమ్మన్నారు. అడుగుతున్న సమాచారం మొత్తం ప్రభుత్వం వద్దే ఉంది. గతంలో ఒక మంత్రిగా, ప్రభుత్వంలో నేను నిర్ణయం తీసుకున్నా. నా వద్ద సమాచారం ఉందని అపోహ పడుతున్నారు. నా వాదనను ఇప్పటికే హైకోర్టులో చెప్పా.

మిగతా 2లో..






## సూపర్ రిచ్‌పై పన్నులు విధించండి

### ఈపీఎఫ్ఓ పెన్షన్‌ను కనీసం రూ.5 వేలు చేయాలి
### సత్వరమే 8వ పే కమిషన్‌ను ఏర్పాటు చేయాలి
### బడ్జెట్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న ట్రేడ్ యూనియన్ల డిమాండ్స్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఈపీఎఫ్ఓ పెన్షన్‌ను కనీసం రూ. 5 వేలు చేయాలని ట్రేడ్ యూనియన్లు డిమాండ్ చేశాయి. సత్వరమే 8వ పే కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాయి. 2025-26 బడ్జెట్‌లో సూపర్ రిచ్‌పై ట్యాక్సులు వేయాలన్నాయి. ఈ మేరకు సోమవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో జరిగిన బడ్జెట్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న ట్రేడ్ యూనియన్

మిగతా 2లో..

# భారత్‌లో ప్రవేశించిన చైనా వైరస్

రోజుల్లో వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుప్పిర్లు ద్వారా వైరస్ వ్యాపిస్తుంది. వైరస్ సోకిన వారికి షేక్‌హ్యాండ్ ఇచ్చినా, తాకినా వైరస్ సోకవచ్చు. వైరస్‌తో కలుషితమైన వస్తువులను తాకి, అవే చేతులతో ముక్కు, మూతి, కళ్లను తాకినా వైరస్ సోకుతుంది. ఎక్కువ ముప్పు ఎవరికి? పిల్లలు, వయోధికులు, రోగ నిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్న వారికి హెచ్‌ఎంపీవీ ముప్పు అధికం. తరచూ సబ్బుతో కనీసం 20 సెకన్ల పాటు చేతులను శుభ్రం చేసుకోవాలి. శుభ్రం చేసుకోని చేతులతో ముఖాన్ని ముట్టుకోవద్దు. అనారోగ్య లక్షణాలతో ఉన్న వారికి కొంచెం దూరంగా మసులుకోవాలి. దగ్గేటప్పుడు, తుమ్మేటప్పుడు ముక్కు, నోరుకు టిష్యూ లేదా కర్చీఫ్‌ను అడ్డుపెట్టుకోవాలి. తరచూ కనీసం 20 సెకన్ల పాటు సబ్బు, నీటితో శుభ్రం చేసుకోవాలి. వ్యక్తిగత వస్తువులు ఇతరులు వినియోగించడానికి ఇవ్వొద్దు. అనారోగ్యంగా ఉంటే ఇంటికే పరిమితం అవడం మంచిది. హెచ్‌ఎంపీవీ నివారణకు వ్యాక్సిన్ లేదు. వ్యాధి లక్షణాలను తగ్గించేందుకు, మరిన్ని సమస్యలు తలెత్తకుండా నివారణగా మాత్రమే వైద్య చికిత్సను అందిస్తున్నారు.కరోనా వైరస్‌కు పుట్టినిల్లు అయిన చైనాలో పుట్టిన మరో వైరస్ హ్యూమన్ మెటాన్యూమోవైరస్ భారత్‌లో ప్రవేశించిన సంగతి తెలిసిందే. కర్ణాటక రాజధాని బెంగళూరులోని బాప్టిస్ట్ ఆసుపత్రిలో 3, 8 నెలల చిన్నారులకు ఈ వైరస్ పాజిటివ్‌గా తేలింది. ఈ విషయాన్ని భారత వైద్య పరిశోధన మండలి సోమవారం ఉదయం వెల్లడించింది. ఈ నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం అప్రమత్తమైంది. కర్ణాటక వైద్యారోగ్య శాఖ మంత్రి దినేష్ గుండూరావు ఆరోగ్యశాఖకు చెందిన ఉన్నతాధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. వైరస్ మరింత వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో చర్చించారు. కాగా, హ్యూమన్ మెటా న్యూమోవైరస్‌ను మొదట 2001లో గుర్తించారు. 2011-12లో అమెరికా, కెనడా, ఐరోపా దేశాల్లో ఈ కేసులు నమోదయ్యాయి. హెచ్‌ఎంపీవీ వైరస్ సోకితే దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియా వంటి సమస్యలకు సైతం దారి తీయొచ్చు. సాధారణంగా వైరస్ సోకిన మూడు నుంచి ఆరు రోజుల్లో వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుంపరల ద్వారా వైరస్ వ్యాపిస్తుంది. వైరస్ సోకిన వారినిగానీ, వైరస్‌తో కలుషితమైన వస్తువులనుగానీ తాకి.. ఆ చేతులతో ముక్కు, మూతి, కళ్లను తాకితే వైరస్ సోకుతుంది. పిల్లలు, వృద్ధులు, రోగ నిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్న వారికి హెచ్‌ఎంపీవీ ముప్పు అధికంగా ఉంటుంది. తరచూ సబ్బుతో కనీసం 20 సెకన్‌లపాటు చేతులను శుభ్రం చేసుకోవాలి. దగ్గేటప్పుడు, తుమ్మేటప్పుడు ముక్కు, నోరుకు టిష్యూ లేదా కర్చీఫ్‌ను అడ్డుపెట్టుకోవాలి. అనారోగ్యంగా ఉంటే ఇంటికే పరిమితం కావడం మంచిది.భారత్‌లో హ్యూమన్ మెటాప్న్యూమోవైరస్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. ఇప్పటికే కర్ణాటక రాజధాని బెంగళూరులో ఇద్దరు చిన్నారులకు వైరస్ పాజిటివ్‌గా తేలిన విషయం తెలిసిందే. తాజాగా గుజరాత్ రాష్ట్రంలో మరో కేసు బయటపడింది. రెండు నెలల చిన్నారికి వైరస్ పాజిటివ్‌గా తేలింది. ప్రస్తుతం ఆ శిశువు అహ్మదాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. శిశువు ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం స్థిరంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. బాధిత కుటుంబానికి రాజస్థాన్‌లోని దుంగార్‌పూర్‌గా తెలిసింది. తాజా కేసుతో భారత్‌లో మొత్తం హెచ్‌ఎమ్‌పీవీ కేసుల సంఖ్య మూడుకు చేరింది. అంతకుముందు బెంగళూరులోని బాప్టిస్ట్ ఆసుపత్రిలో 3, 8 నెలల చిన్నారులకు వైరస్ సోకినట్లు తేలిన విషయం తెలిసిందే. మూడు కేసుల్లో వైరస్ సోకిన పిల్లల కుటుంబ సభ్యులకు అంతర్జాతీయ ప్రయాణాలు చేసిన హిస్టరీ లేదు. అయినప్పటికీ వైరస్ బారినపడటం ఆందోళన కలిగిస్తోంది.

## భయపడాల్సిన అవసరంలేదు

ఇది 2001లో మొదటిసారిగా గుర్తించబడింది, ఇది చాలా సంవత్సరాల నుండి ప్రపంచం మొత్తం వ్యాపిస్తోంది. గాలి ద్వారా, శ్వాస ద్వారా వ్యాపిస్తుంది. ఇది అన్ని వయసుల వ్యక్తులను ప్రభావితం చేస్తుంది. శీతాకాలం, వసంత ఋతువులో ఈ వైరస్ ఎక్కువగా వ్యాపిస్తుంది' అని జేపీ నడ్డా చెప్పారు. కర్ణాటక, గుజరాత్‌లకు చెందిన ముగ్గురు పిల్లలకు ఊఓఖు పాజిటివ్ అని తేలిన తర్వాత జేపీ నడ్డా నుంచి ఈ ప్రకటన వచ్చింది. భారత ఆరోగ్య సంస్థలు పరిస్థితిని చురుకుగా పర్యవేక్షిస్తున్నాయని నడ్డా చెప్పారు. ఆరోగ్య మంత్రిత్వ శాఖ, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ , నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ చైనా ఇతర దేశాల పరిణామాలను నిశితంగా గమనిస్తున్నట్లు తెలిపారు. దేశంలో శ్వాసకోశ వైరల్ ఇన్ఫెక్షన్ల గణనీయమైన పెరుగుదల లేని కేంద్రమంత్రి చెప్పారు.





# పాతబస్తీ అభివృద్ధికి ఎంఐఎంతో కలిసి పనిచేస్తాం

ఎవరితోనైనా పోరాడుతామని అన్నారు. అప్పట్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ హయాంలో హైదరాబాద్‌లో పీవీ ఎక్స్‌ప్రెస్ అతిపెద్ద ఫ్లై ఓవర్ నిర్మించారని.. ఇప్పుడు అదే తరహాలో తెలంగాణ ఏర్పడ్డాక రెండో అతి పెద్ద ఫ్లై ఓవర్ నిర్మించుకున్నట్లు వెల్లడించారు. మనకు మనమే సాటి అని చెప్పుకోవడానికి ఇదొక్కటి చాలు అనితెలిపారు. 'హైదరాబాద్ నగర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం. మెట్రో రైలు, రోడ్ల విస్తరణ, శాంతి భద్రతల పరిరక్షణ, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం ప్రాధాన్యతగా పెట్టుకున్నాం. ఫ్లై ఓవర్ ప్రారంభంతో పాటు సీవరేజ్ పనులు ప్రారంభించాం. మూసీ నదిని పునరుజీవింపజేయాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకురావాల్సిన అవసరం ఉంది. నిజాం కాలంలో కాలంలో నిర్మించిన ఉస్మాన్, హిమాయత్ సాగర్‌లను నిర్మించి తాగునీటి సమస్యలు లేకుండా చేశారు. హైదరాబాద్ లేక్ సిటీగా ఉండేది. నిజాం చేసిన అభివృద్ధిని కాపాడుకుంటే ప్రపంచంలో హైదరాబాద్ బెస్ట్ నగరంగా ఉండేది. చిన్న వర్షం వచ్చినా ట్రాఫిక్, వరదలు వచ్చే పరిస్థితి ఏర్పడింది. అక్బరుద్దీన్ చిన్నప్పటి స్నేహితుడు. హైదరాబాద్ డెవలప్‌మెంట్ కోసం ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలు కలిసి పని చేస్తాయి. చర్లపల్లి టెర్మినల్ స్టేషన్ ప్రారంభ సమయంలో మోడీతో మాట్లాడాను. హైదరాబాద్ మెట్రో విస్తరణ కోసం సహకరించాలని కోరాం. ప్రధాని, మేము వేర్వేరు పార్టీల్లో ఉన్న కూడా నగర అభివృద్ధి కోసం, పనుల కోసం మాట్లాడాను. రీజినల్ రింగ్ రోడ్ ఏర్పడితే మరింత డెవలప్ అవుతుంది. రీజినల్ రింగ్ రోడ్‌కు కలిపి రీజినల్ రింగ్ రైల్ కూడా కావాలని ప్రధాని కోరాను.' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. 'మీర్ ఆలం చెరువుపై కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తాం. ఓల్డ్ సిటీ అభివృద్ధికి అక్బరుద్దీన్ అడిగిన పనులన్నింటికీ డబ్బులు మంజూరు చేసే బాధ్యత నాది. ఓల్డ్ సిటీలో గల్లీ గల్లీ నాకు తెలుసు. ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తాం. గత ప్రభుత్వం శంషాబాద్‌కు మెట్రో రైలును గచ్చిబౌలి నుంచి తీసుకువెళ్లాలని ప్రతిపాదించింది.. కానీ మేము ఓల్డ్ సిటీ నుంచి మెట్రో శంషాబాద్‌కు తీసుకెళ్తున్నాం.' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ కార్యమ్రంలో మంత్రి శ్రీదర్ బాబు తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఐటీ టవర్స్ నిర్మిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అనగానే అందరికి ముందుగా ఓల్డ్ సిటీ గుర్తుకు వస్తుందని.. ఆ తరువాతే సైబరాబాద్ ఇతర ప్రాంతాలు గుర్తుకు వస్తాయన్నారు. మేము నిర్మించిన ఫ్లై ఓవర్ రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నాడని కొందరు బీఆర్ఎస్ వాళ్లు అంటున్నారు.. కానీ మేము వచ్చిన తరువాతే సరైన సమయానికి నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేశామని కౌంటర్ ఇచ్చారు. ఓల్డ్ సిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.

# ఛత్తీస్‌గఢ్‌లో పేలిన మందుపాతర

దివారం బస్తర్ ప్రాంతంలో భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మరణించారు. ఆదివారం 4 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా.. సోమవారం మరో మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.. ఈ ఎన్కౌంటర్ నారాయణపూర్ -దంతేవాడ జిల్లాల సరిహద్దు వెంబడి దక్షిణ అబుజ్‌మాద్‌లోని అటవీ ప్రాంతంలో శనివారం సాయంత్రం జరిగింది.

**వారిని వదిలే ప్రసక్తే లేదు..**

ఘటనపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి మాట్లాడుతూ జవాన్ల మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నక్సలిజానికి వ్యతిరేకంగా జవాన్లు బలంగా పోరాడుతున్నారని వెల్లడించారు. ఈ దారుణానికి పాల్పడిన వారిని వదిలే ప్రసక్తే లేదన్నారు. 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించేలా చర్యలు తీసుకుంటామని హోంమంత్రి అమిత్ షా మాటిచ్చారని గుర్తు చేశారు. త్వరగా ఆయన సంకల్పం నెరవేరాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.మావోయిస్టులు పిరికిపంద చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జవాన్ల త్యాగం వృథా పోదన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఛత్తీస్‌గఢ్‌లో నక్సలిజాన్ని పూర్తిగా రూపుమాపుతామన్నారు.



# సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు

112 ఎలక్ట్రిక్ బస్సుల్లో సోమవారం 50 బస్సులను మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రారంభించారు. హనుమకొండ బాలసముద్రం హయగ్రీవాచారి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి బస్సులను ప్రారంభించారు. మరో 25 బస్సులను సంక్రాంతి లోపు, మిగతా వాటిని ఆ తర్వాత ప్రారంభిస్తామని పొంగులేటి తెలిపారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముగ్గురు మంత్రులూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. 'పర్యావరణానికి హాని కలగకుండా తెలంగాణ ఆర్టీసీని బలోపేతం చేస్తున్నాం అని అన్నారు. అందుకే ఎలక్ట్రికల్ బస్సులను అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌కు ఏ టెక్నాలజీ వచ్చినా వెంటనే దాన్ని వరంగల్‌కూ తెస్తాం. ఉమ్మడి ఏపీలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. 4.5 లక్షల గృహాలను ఇప్పుడు మొదటి విడతలో ఇస్తాం అన్నారు. రైతు భరోసాపై వేలాది మంది రైతుల అభిప్రాయాలను సేకరించిన తర్వాతే నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిపొంగులేటి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎకరానికి రూ.12 వేలు చొప్పున రైతు భరోసా కింద ఇవ్వాలని నిర్ణయించాం. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, రేషన్ కార్డులు అందిస్తాం. భూమిలేని అర్హులైన పేదలకు ఏటా రూ.12వేలు ఇస్తాం. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఒకవేళ 200 ఎకరాలు సాగు చేస్తే ఆయనకూ రైతు భరోసా ఇస్తాం. 25 లక్షల మంది అన్నదాతలకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం అన్నారు. సన్న వడ్లు పండించిన రైతన్నలకు రూ.500 బోనస్ ఇచ్చాం. గత ప్రభుత్వం పదేళ్లలో మర్చిపోయిన రేషన్ కార్డులను మేము ఇవ్వబోతున్నాం. ప్రజలు ఇందిరమ్మ రాజ్యంలో ఏం కోరుకున్నారో అవన్నీ నెరవేరుతాయి. పేదోడి సొమ్ము విదేశాలకు పంపించిన అక్రమార్కుడిపై చట్టప్రకారం కేసులు పెడితే ప్రతిపక్షాలు రౌడీల్లా ప్రవర్తిస్తున్నాయి. ప్రతిపక్షాల చిల్లర మాటలకు మా అభివృద్ధి పనులే సమాధానం చెప్తాయని అన్నారు.

రాష్ట్రంలో ఆర్టీసీని అభివృద్ధిలోకి తెచ్చాం: మంత్రి పొన్నం ప్రభాకర్

రాష్ట్రంలో ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ హయాగ్రీవా చారి మైదానంలో వరంగల్ రీజియన్ కు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 50 ఎలక్ట్రికల్ బస్సులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తదితరులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కొత్తగా 3000 మందిని నియామకాల ద్వారా ఆర్టీసీ లో ఉద్యోగాలను ప్రభుత్వం కల్పించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా 1000 బస్సులను కొనుగోలు చేసిందని పేర్కొన్నారు. పర్యావరణహిత మైన ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసిందన్నారు. తొలి దశలో ఎలక్ట్రిక్ బస్సులను జిల్లా కేంద్రాల నుండి హైదరాబాద్ కు నడిపిస్తుందన్నారు. హనుమకొండ జిల్లాకు 112 ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం కేటాయించిందని, మొదటి విడతలో 50 బస్సులను వరంగల్ రీజియన్కు కేటాయించిందన్నారు. సంక్రాంతి పండుగకు మరో 30 బస్సులను ప్రభుత్వం కేటాయించనుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని చేపట్టినట్లు తెలిపారు.

## నేరుగా కమిషనర్ చేతికే వినతిపత్రాలు

స్వీకరించేందుకు అధికారులు నిరాకరించారు. తమ పరిధిలోకి ఆ ప్రాంతాలు రావంటూ వారిని పంపించే శారు. స్వీకరించిన 83 ఫిర్యాదులపై మూడు వారాల్లో చర్యలు తీసుకుంటామని కమిషనర్ రంగనాథ్ హామీ ఇచ్చారు.మరోవైపు సంక్రాంతి నుంచి హైదరాబాద్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్లు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే హైడ్రా పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సంక్రాంతికి పోలీస్ స్టేషన్లు ప్రారంభం అయితే ఇకపై అక్కడ్నుంచే కార్యకలాపాలు నిర్వహించున్నారు. చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు వంటి ఆక్రమణలపై ఫిర్యాదు చేయాలని భావిస్తే నేరుగా హైడ్రా పోలీస్ స్టేషన్లలోనే చేయాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి ఇప్పటికే పూర్తి ఏర్పాట్లు సిద్ధం అయినట్లు తెలుస్తోంది.

# చర్లపల్లి రైల్వే టర్మినల్ ప్రారంభం

ఈ ప్రాజెక్టును రూ. 428 కోట్లతో చేపట్టారు. 19 ట్రాక్‌లు, ఐదు లిఫ్టులు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌తో సౌకర్యవంతమైన ప్రయాణం సాధ్యమవుతుంది. కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. మెట్రో నెట్ వర్క్ 1000 కి.మీ. పైగా పరిధి విస్తరించింది. రైల్వే ఆధునీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. జమ్మూకశ్మీర్, ఒడిశా, తెలంగాణలో కొత్తగా కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయి. దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా కృషి చేస్తున్నాం. ఒక్కో అడుగు వేసుకుంటూ దేశంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నాం. నాలుగు విభాగాల్లో రైల్వేలను అభివృద్ధి చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల అభివృద్ధే మా లక్ష్యం. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోంది. వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లను ప్రవేశపెట్టాం. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో స్లీపర్ వంటి సౌకర్యాలు కల్పించాం. హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరుగుతోంది. త్వరలోనే భారత్‌లో బుల్లెట్ ట్రైన్ కల సాకారం అవుతుంది. కోట్లాది మంది ప్రజలను వందే భారత్ రైళ్లు గమ్య స్థానాలకు చేర్చుతున్నాయి. గడిచిన పదేండ్లలో 30 వేల కిలోమీటర్ల రైల్వే లైన్లను నిర్మించాం. భారత రైల్వేలకు బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తున్నాం. దశాబ్ద కాలంలో రైల్వే కొత్తరూపం సంతరించుకుంది. రైల్వే ఆధునికీకరణ దేశం ముఖచిత్రాన్నే మారుస్తోంది అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు.చర్లపల్లి రైల్వే టెర్మినల్ పూర్తి చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి. చర్లపల్లి టెర్మినల్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. తెలంగాణ ఫార్మా ఇండస్ట్రీకి కేరాఫ్ అడ్రస్‌గా ఉంది. ఎలక్ట్రికల్ వెహికల్ తయారీకి అనుమతి ఇవ్వాలి. ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణానికి సహకరించాలని కోరుతున్నాను. మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నా. రీజనల్ రైలు కూడా అవసరం ఉంది. రైల్ రింగ్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నా. వికారాబాద్ నుంచి కొడంగల్ మీదుగా కర్ణాటకకు రైల్వే లైన్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలి. ప్రధాని కోరుకుంటున్న 5 ట్రిలియన్ ఎకానమీ సాకారం కావాలంటే అన్ని రాష్ట్రాల అభివృద్ధి జరగాలి. తెలంగాణ రాష్ట్రం కూడా ఇందులో భాగస్వామ్యం కావాలని కోరుకుంటుంది. డ్రైపోర్ట్ ఏర్పాటు చేస్తే రాష్ట్రాభివృద్ధికి కూడా ఉపయోగకరంగా ఉంటుంది. 1 ట్రిలియన్ ఎకానమీ కాంట్రిబ్యూట్ చేసేందుకు మాకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నాను అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జనవరి 7 నుంచి సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్‌నగర్-సికింద్రాబాద్ (12757-12758), గుంటూరు-సికింద్రాబాద్- గుంటూర్ ఎక్స్‌ప్రెస్ (17201-17202), సికింద్రాబాద్- సిర్పూర్ కాగజ్‌నగర్-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్(17233-17234) రైళ్లకు చర్లపల్లిలో అదనపు స్టాపేజ్ ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. హైదరాబాద్ స్టేషన్ నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లి వచ్చే రైళ్లు (12603-12604) మార్చి 7 నుంచి,. గోరఖ్‌పూర్- సికింద్రాబాద్ వెళ్లి వచ్చే రైళ్లు (12589-12590) మార్చి 12 నుంచి చర్లపల్లి టెర్మినల్ నుంచే రాకపోకలు సాగిస్తాయని అధికారులు చెప్పారు.

# లాయర్‌ను వద్దంటే విచారణకు రాను

న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది. హైకోర్టు, చట్టాలు, రాజ్యాంగంపై గౌరవంతో ఏసీబీ ఆఫీస్‌కు వచ్చా. నా లాయర్‌ను నాతో రావొద్దని చెబుతున్నారు. రాజమౌళి కంటే మంచి కథలు రాస్తున్నారు.. మిమ్మల్ని నమ్మను అని పోలీసులతో చెప్పాను. టాలీవుడ్ దర్శకుల కంటే కొత్త కొత్త కథలు రాస్తున్నారన్నాను. న్యాయవాదిని తీసుకెళ్లడం రాజ్యాంగపరంగా నాకు ఉన్న హక్కు.నేను మర్యాదగా విచారణకు సహకరిస్తున్నా.. ఇంతమంది పోలీసులెందుకు? న్యాయవాదిని అనుమతించబోమని ఏసీబీ వాళు చెప్పాలి. పోలీసులు ఎందుకు చెబుతున్నారు? హైకోర్టులో ఏసీబీ వాళ్లు గంటలుగా వాదనలు వినిపించారు. ఇవాళ కొత్తగా శోధించి.. సాధించేదేమీ లేదు. రైతు భరోసా ఎగ్గొట్టారు.. దాని నుంచి దారి మళ్లించేందుకు ఈ నాటకాలు. ఇలాంటి నాటకాలకు భయపడం, బాధపడం. నేను ఇక్కడికి రాగానే మా ఇంటిపై దాడులు చేయిస్తారన్న సమాచారం ఉంది. రేవంత్‌రెడ్డి ఇచ్చిన 420 హామీలు అమలు చేసే వరకు కొట్లాడతాం. కేసులు ఎన్ని పెట్టినా భయపడేది లేదు. నాతో పాటు లాయర్లు ఉంటే వాళ్లకు వచ్చిన నష్టమేంటి?" అని కేటీఆర్ ప్రశ్నించారు.

**కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. విచారణకు రాకపోవడంతో మళ్లీ నోటీసులు ఇవ్వాలని ఏసీబీ నిర్ణయించినట్లు సమాచారం. నోటీసులు ఇచ్చి విచారించాలని ఏసీబీ అధికారులు భావిస్తున్నారు. న్యాయవాది సమక్షంలో విచారణ చేయాలని కేటీఆర్ కోరుతున్నారు. ఇప్పటికే కేటీఆర్ క్వాష్ పిటిషన్ తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష పూరితంగా అక్రమకేసు బనాయించిన విషయం తెలిసిందే. విచారణ నిమిత్తం రావాలంటూ ఏసీబీ అధికారులు కేటీఆర్‌కు నోటీలు జారీచేశారు. ఇందులో భాగంగా న్యాయవాదులతో కలిసి ఏసీబీ కార్యాలయానికి చేరుకున్నారు. అంతకుముందు నందినగర్‌లోని తన నివాసంలో న్యాయవాదులతో చర్చించారు. అనంతరం వారితో కలిసి ఏసీబీ ఆఫీస్‌కు బయల్దేరారు. అయితే ఏసీబీ కార్యాలయం వద్ద కేటీఆర్ కారును పోలీసులు అడ్డుకున్నారు. లీగల్ టీమ్‌కు అనుమతి లేదంటూ నిలిపివేశారు. వారిని దించిన తర్వాతే ఆఫీస్‌లోకి రావాలన్నారు. అయితే లీగల్ టీమ్ ఉంటే అభ్యంతరం ఏంటంటూ ప్రశ్నించారు. న్యాయవాదుల సమక్షంలోనే విచారణ జరగాలన్నారు. పోలీసులపై నమ్మకం లేదు కాబట్టే లాయర్లతో వచ్చానన్నారు. లీగల్ టీమ్‌తో రావద్దని నోటీసుల్లో ఉందా, ఉంటే చూపించాలని పోలీసు అధికారులను ప్రశ్నించారు.

**బీజేపీ, కాంగ్రెస్‌కు కూడా గ్రీన్‌కో ఎన్నికల బాండ్లు ఇచ్చింది : కేటీఆర్**

గ్రీన్‌కో 2022లో ఎన్నికల బాండ్లు ఇచ్చింది. 2023లో ఫార్ములా ఈ రేసు జరిగింది. కాంగ్రెస్, బీజేపీకి కూడా గ్రీన్‌కో బాండ్లు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కారణంగా గ్రీన్ కో నష్టపోయింది. అందుకే మరుసటి ఏడాది స్పాన్సర్‌షిఫ్ నుంచి తప్పుకుంది. అది క్విడ్ ప్రోకో ఎలా అవుతుంది..? ఇది రేవంత్ రెడ్డి టీం చేస్తున్న దుష్ప్రచారమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. పార్లమెంట్ ఆమోదించిన ఎన్నికల బాండ్లు అవినీతి ఎలా అవుతుంది. దేశ వ్యాప్తంగా అన్ని పార్టీకు వచ్చిన బాండ్లపై చర్చకు సిద్ధం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ నిర్వహించిన గ్రీన్‌కో సంస్థ ద్వారా బీఆర్ఎస్‌కు రూ. కోట్ల లబ్ధి చేకూరినట్లు ప్రభుత్వం పేర్కొంది. బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల బాండ్ల ద్వారా రూ. 41 కోట్లు చెల్లించినట్లు వెల్లడించింది. గ్రీన్‌కో, అనుబంధ సంస్థలు 26 సార్లు బాండ్లు కొన్నట్లు తెలిపింది. 2022లో ఏప్రిల్ 8 నుంచి అక్టోబర్ 10 మధ్య బాండ్లు కొన్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఏప్రిల్ 8న 20 బాండ్లు, అక్టోబర్ 10న 6 బాండ్లు కొన్నట్టు ప్రభుత్వం వెల్లడించింది. ఫార్ములా-ఈ కారు రేసు కేసులో విచారణ నిమిత్తం కేటీఆర్ ఏసీబీ ఆఫీస్‌కు చేరుకున్నారు. అయితే న్యాయవాదులతో కలిసి విచారణకు రావడంపై పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏసీబీ ఆఫీస్ ప్రధాన గేటు వద్దే కేటీఆ ర్ కారును అడ్డుకున్నారు. దీంతో సుమారు 45 నిమిషాలపాటు అక్కడే వేచి ఉన్నారు. తనను అడ్వకేట్ల సమక్షంలోనే విచారించాలని పట్టుబట్టారు. పోలీసులు అనుమతించకపోవడంతో విచారణకు హాజరు కాకుండా అక్కడి నుంచి వెనుతిరిగారు. అయితే ఈ క్రమంలో తన లిఖితపూర్వక స్టేట్‌మెంట్‌ను ఏసీబీ డీఎస్పీకి అందించారు. ఏసీబీ తనపై నమోదు చేసిన కేసులో తాను తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన విషయా న్ని అందులో ప్రస్తావించారు. అలాగే 'తనకు పంపిన నోటీసులు కేసుకు సంబంధించి తన నుంచి సమాచారంతోపాటు సంబంధిత పత్రాలను ఏసీబీ కోరింది. అయితే అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇవ్వలేదు. అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇచ్చి.. తనకు కొంత సమయం ఇవ్వాలని అందులో కోరారు. అదేవిధంగా రాజ్యాంగం, చట్టం తనకు కల్పించిన హక్కులను వినియోగించుకుంటూనే.. కేసు దర్యాప్తునకు హాజరై సహరిస్తానని తెలిపారు. అయితే హైకోర్టులో తాను వేసిన క్వాష్ పిటిషన్ తీర్పు రిజర్వులో ఉందని, తీర్పు వచ్చేదాకా తనకు గడువు ఇచ్చే అవకాశం పరిశీలించాలని' కోరారు.

# కేంద్రం సహకరిస్తే ట్రిలియన్ ఎకానమీ సాధిస్తాం




మాట్లాడిన రేవంత్.. డ్రైపోర్టు ఇవ్వాలని ప్రధానిని కోరుతున్నాని అన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణానికి, మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. చర్లపల్లి టెర్మినల్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రైల్వే టెర్మినల్ పూర్తి చేసినందుకు ప్రధానికి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. బందర్ పోర్ట్‌కు రైల్వే లైన్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. తెలంగాణలో డ్రైపోర్ట్ ఏర్పాటు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలంగాణ ఫార్మా ఇండస్ట్రీకి కేరాఫ్ అడ్రస్‌గా ఉందన్నారు. ఎలక్ట్రిక్ వేహికిల్ తయారీకి అనుమతి ఇవ్వాలని కోరారు. రీజనల్ రింగ్ రోడ్డు 374 కిలోమిటర్ల నిర్మాణం జరుగుతోందని.. రీజనల్ రైల్ అవసరం కూడా ఉందన్నారు. రైల్ రింగ్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. వికారాబాద్ నుంచి కొడంగల్ మీదుగా కర్ణాటకకు రైల్వే లైన్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ప్రధాని కోరుకుంటున్న 5 ట్రిలియన్ ఎకానమి సకారం కావాలంటే అన్ని రాష్ట్రాల అభివృద్ధి జరగాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కూడా ఇందులో భాగస్వామ్యం కావాలని కోరుకుంటుందన్నారు. డ్రైపోర్ట్ ఏర్పాటు చేస్తే రాష్ట్రాభివృద్ధికి కూడా ఉపయోగకరంగా ఉంటుందని వెల్లడించారు. 1 ట్రిలియన్ ఎకానమి కాంట్రిబ్యూట్ చేసేందుకు తమకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని ప్రధాన మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కాగా.. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్‌లపై ఒత్తిడి తగ్గించి, నగరంలో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు నాల్గో టెర్మినల్‌గా చర్లపల్లి రూపుదిద్దుకున్న విషయం తెలిసిందే. ఆరున్నరేళ్ల కాల వ్యవధిలో దాదాపు రూ.428 కోట్లతో నిర్మితమైన ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే శివారు ప్రాంతాలకు చెందిన ప్రయాణికులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుంది. అలాగే జనవరి 7 నుంచి సికింద్రాబాద్- సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ (12757-12758), గుంటూరు- సికింద్రాబాద్- గుంటూర్ ఎక్స్‌ప్రెస్ (17201-17202), సికింద్రాబాద్- సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్(17233-17234) రైళ్లకు చర్లపల్లిలో అదనపు స్టాపేజ్ ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. హైదరాబాద్ స్టేషన్ నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లి వచ్చే రైళ్లు (12603-12604) మార్చి 7 నుంచి,. గోరఖ్‌పూర్- సికింద్రాబాద్ వెళ్లి వచ్చే రైళ్లు (12589-12590) మార్చి 12 నుంచి చర్లపల్లి టెర్మినల్ నుంచే రాకపోకలు సాగిస్తాయని అధికారులు చెప్పారు.

# సూపర్ రిచ్‌పై పన్నులు విధించండి

ప్రతినిధులు.. పలు డిమాండ్లను కేంద్రం ముందుంచారు. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ.10 లక్షలు చేయాలని కేంద్రాన్ని ట్రేడ్ యూనియన్లు కోరాయి. గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశాయి. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరాయి. సమావేశం అనంతరం యూనియన్ ప్రతినిధులు ఇదే విషయమై మీడియాతో మాట్లాడారు. ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ ఆపాలని కేంద్రాన్ని కోరినట్లు టీయూసీసీ జాతీయ కార్యదర్శి ఎస్‌పీ తివారీ అన్నారు. ఈసారి బడ్జెట్‌లో సూపర్ రిచ్‌పై 2 శాతం అదనంగా ట్యాక్స్ వేసి.. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి ఆ మొత్తాన్ని వినియోగించాలని కోరారు. వ్యవసాయ కార్మికులకు సైతం సామాజిక భద్రత కల్పించాలని, వారికీ కనీస వేతనాలు కల్పించాలన్నారు.ఈపీఎస్ - 95 పెన్షన్ కింద ప్రస్తుతం చెల్లిస్తున్న కనీస పెన్షన్ రూ.1000 నుంచి రూ.5 వేలకు పెంచాలని భారతీయ మజ్దూర్ సంఘ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ (నార్త్ జోన్) పవన్ కుమార్ కోరారు. దాన్ని వీడీఏకు అనుసంధానం చేయాలని కోరారు. రూ.10 లక్షలకు వరకు ఆదాయపు పన్నును మినహాయించడంతో పాటు పెన్షన్ మొత్తంపై పూర్తిగా ఆదాయపు పన్ను తొలగించాలని కోరారు. పాటు పెన్షన్ మొత్తంపై పూర్తిగా ఆదాయపు పన్ను తొలగించాలని కోరారు. ఏడో వేతన కమిషన్ ఏర్పాటు చేసి పదేళ్లు (2014లో) దాటిపోయిందని, 8వ వేతన కమిషన్‌ను సత్వరమే ఏర్పాటు చేయాలని సీఐటీయూ జాతీయ కార్యదర్శి స్వదేశ్ దేవ్ రాయ్ పేర్కొన్నారు. 1980ల్లో కేంద్ర ప్రభుత్వ రంగ ఉద్యోగుల సంఖ్య 21 లక్షలుగా ఉండగా.. 2023-24 నాటికి అది 8 లక్షలకు చేరడంపై ఆందోళన వ్యక్తంచేశారు.

మంగళవారం
07 జనవరి 2025
జనంసాక్షి
www.janamsakshi.org
JANAMSAKSHI DAILY


# ఎయిర్ పోర్టు కోసం భూముల సర్వే ప్రారంభం

- మొత్తం సర్వే చేయాల్సిన భూమి 247 ఎకరాలు
- సుమారు 15రోజులపాటు సాగనున్న సర్వే
- వివరాలు వెల్లడించిన కిలా వరంగల్ తాసిల్దార్ నాగేశ్వరరావు



**వరంగల్ బ్యూరో, జనవరి 06 (జనం సాక్షి) :** వరంగల్ ప్రజల చిరకాల కోరిక మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం కావలసిన నిధులను, జీవోలను విడుదల చేసిన సంగతి తెలిసిందే ఈ క్రమంలో ఏర్పోర్ట్ నిర్మాణానికి కావలసిన భూమిని సర్వే చేయడం అవసరం కాబట్టి సోమవారం కిలా వరంగల్ మండల తహసిల్దార్ నాగేశ్వరరావు తోపాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆనందం, కీర్తన్, సర్వేయర్ రజిత, రోడ్లు భవనాల శాఖకు చెందిన ఏ ఈ ఈ రాజ్ కుమార్ తదితర సిబ్బంది నక్కల పెల్లిలోని భూములను సర్వేతో ప్రారంభించారు.సుమారు నక్కల పెల్లి పరిధిలో 49. 36 ఎకరాలు, గాడి పెల్లి ప్రాంతంలో 197.21 ఎకరాలు మొత్తం సుమారు 247 ఎకరాల భూమి సర్వేలో భాగంగా ముందుగా నక్కలపల్లి లోని భూముల సర్వేను ఉదయం నుండే ప్రారంభించారు.ఈ క్రమంలో ఆయా భూములకు సంబంధించిన రైతులు తమ తమ పట్టాదారు పాస్ పుస్తకాలు తీసుకొని రావడం తమ భూముల గురించి సంబంధిత అధికారులకు వివరించడం కనిపించింది.అయితే నగరానికి అత్యంత సమీపంలో మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి విలువైనటువంటి ఈ భూములకు తగిన విధంగా నష్టపరిహారం చెల్లించి తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని రైతులు కోరారు. తాము భూములు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం తీసుకొని వరంగల్ ప్రజల ఆకాంక్ష నెరవేర్చే దిశలో భాగంగా మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణం కోసం రైతుల నుంచి భూమిని తీసుకునేందుకు సర్వే చేస్తున్నట్లు చెప్పారు.సుమారు 15 రోజుల పాటు ఈ సర్వే కొనసాగుతుందని అన్నారు.ఆయా రైతులు తమకు సంబంధించిన పట్టాదారు పాసు పుస్తకాలతో వచ్చి వివరాలు వెల్లడించాలని కోరారు.

# గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

- అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం : శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- వచ్చే నాలుగేళ్లలో తెలంగాణ రాష్ట్రం రూపురేఖలు మారుస్తాం : ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 6 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపేట వేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.సోమవారం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం తిమ్మారెడ్డి గూడెం గ్రామంలో ఐదు కోట్ల నిధులతో నిర్మించిన బ్రిడ్జి మరియు ఎట్ల ఎర్రవెల్లి గ్రామంలో బీసీ భవనాన్ని మరియు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ళ శాసనసభ్యులు కాలే యాదయ్య,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్,చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భారత్,సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ పేదల సంక్షేమం, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కొనియాడారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎక్కడికక్కడ అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు గుర్తుచేశారు. మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే సమాజం తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మొదట మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకు సిలిండర్, ఇంకా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. త్వరలో సన్న బియ్యం పంపిణీ చేస్తామని అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా త్వరలోనే అందజేస్తామని సూచనప్రాయంగా తెలిపారు.ఇది వరకు గ్రామాలలో సీసీ రోడ్డు, డ్రైనేజీలు ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు గ్రామాలలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. వచ్చే నాలుగేళ్లలో తెలంగాణ రాష్ట్రం రూపురేఖలు మారుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి,షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్,మాజీ ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండు రాహుల్ గుప్తా, షాబాద్ దర్శన్,మద్దూరి పాండు,మద్దూరి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో సైకో వీరంగం

- బ్లేడుతో పాఠశాలలో హల్చల్
- అదుపులోకి తీసుకున్న పోలీసులు



**భీమిని జనవరి 6 (జనంసాక్షి) :** భీమిని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో రాజంపేటకు చెందిన ఇర్ఫాన్ అనే వ్యక్తి పాఠశాలలో చొరబడి విద్యార్థులను భయభ్రాం తులకు గురి చేయడమే కాకుండా బ్లేడుతో హల్చల్ చేశాడు చివరికి తెచ్చుకున్న బ్లేడుతో తన చేతిపై గాయం చేసుకొని వీరంగం సృష్టించాడు విషయం తెలుసుకున్న భీమిని ఎస్ ఐ విజయ్ కుమార్ సిబ్బందిని అక్కడికి పంపగా సిబ్బందిపై దాడికి పాల్పడగా ఎస్సై ఘటన స్థలానికి వెళ్లి ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయగా ఎస్ఐ మీద కూడా దాడికి దిగాడు నలుగురు జవాన్లతో ఆ వ్యక్తిని ఆటోలో భీమిని ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం రాజంపేట గ్రామానికి చెందిన ఎస్కే ఇర్ఫాన్ పెద్ద పేట గ్రామానికి చెందిన తాజుద్దీన్ కుమార్తె సఫియా బేగం తో రెండు నెలల క్రితం ఒప్పందం కుదిరింది కానీ అనివార్య కారణాలవల్ల వివాహం చేయకపోవడంతో పాఠశాలలో చదువుతున్న సఫియా బేగం బంధు దగ్గరికి వెళ్లి బ్లేడుతో బెదిరించే ప్రయత్నం చేయడంతో పాఠశాల ఉపాధ్యాయులు పోలీసులకు సమాచారాన్ని అందించగా ధర్నా స్థలానికి వెళ్లి అతని ఆధునిక తీసుకోవడం జరిగిందని అతని వెంట వచ్చిన నలుగంటి రాజేష్ అనే వ్యక్తి మద్యం సేవించి ఇద్దరు కలిసి వీరంగం సృష్టించే ప్రయత్నం చేశారని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించడం తో పాటు విచారణ జరుపుతున్నట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

# ఆదివాసీ కుటుంబాలకు అండగా పోలీసులు

- బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్



**కాసీపేట, జనవరి 06 (జనంసాక్షి) :** కాసిపేట మండలంలోని దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రొట్టపల్లి పంచాయతీ పరిధిలోని పాతతిరుమలాపూర్ లో దేవాపూర్ పోలీసువారి ఆధ్వర్యంలో ఆదివాసీ గిరిజన కుటుంబాలకు, నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం వారితో కలిసి భోజనం చేసారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ మాట్లాడుతూ ప్రజల కోసమే పోలీసులు ఉన్నారని, ప్రజా శ్రేయస్సే పోలీసుల ధ్యేయం అన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఎన్నో సౌకర్యాలు మెరుగు పడ్డాయని తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలను చక్కగా చదివించుకుని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గిరిజనుల శ్రేయస్సు కోసం పోలీస్ శాఖ ఎల్లవేళలా సంసిద్ధంగా ఉంటుందని తమ పిల్లలు చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటుందని అదేవిధంగా ఆదివాసి గిరిజనుల పిల్లలు కూడా ఉన్నత విద్యనభ్యసించాలి అన్నారు. ప్రభుత్వం అందించే వివిధ లబ్ధి కార్యక్రమాలను గిరిజనులకు చేర వేయడానికి పోలీస్ శాఖ ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో సంసిద్ధంగా ఉందని అన్నారు. గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని సంఘ విద్రోహ శక్తులు వీరిని ప్రలోభాలకు గురిచేసి వీరిని చెడు మార్గం వైపు నడిచేలా ప్రోత్సహిస్తారు కావున వారి ప్రలోభాలకు లొంగకుండా మంచిని ఎంచుకుని సమాజ శ్రేయస్సుకు పాటు పడాలని సూచించారు. ఎటువంటి కష్టం వచ్చినా ఎల్లవేళలా పోలీస్ శాఖ వారికి అందుబాటులో ఉంటుందని వారు పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఆదివాసులు అసాంఘిక శక్తులకు దూరముగా ఉండాలని, గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు కనిపించిన, పోలిసులకు తెలియచేయాలని అభివృద్ధివైపు అదివాసులు దృష్టిసారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు, ఒరియంట్ సిమెంట్ ఫ్యాక్టరీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది,ప్రజలు, కుల పెద్దలు పాల్గొన్నారు.

# రైతుల పాలిట రాబంధుగా మారిన రేవంత్ రెడ్డి

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య
- రైతులకు మద్దతుగా ధర్నా, రాస్తారోకో



**స్టేషన్ ఘన్పూర్, జనవరి 06 (జనం సాక్షి) :** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తే, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పాలిట రాబందుగా మారాడని తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో రైతులకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి వ్యతిరేకంగా, రైతాంగానికి మద్ద తుగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ పార్టీ మండల కమి టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా,రాస్తారోకో కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో రైతు భరోసా కీలకమని, ఇది తక్షణం అమలు అయ్యే లా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వరంగల్ డిక్లరేషన్ ప్రకారం రైతులకు ఎకరానికి 15 వేల రూపా యలు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీలను అమలు చేసే వరకు పోరాటం ఆగదని, రైతుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. మరోవై పు, మాజీ సీఎం కేసీఆర్ ప్రారంభించిన రైతు బంధు పథకానికి అంతర్జాతీయ గుర్తింపు లభించిందని, ఐక్య రాజ్య సమితి ఈపథకాన్ని ప్రత్యేకంగా ప్రశంసించిందని రైతుల సంక్షేమానికి ఆదర్శంగా నిలిచిన ఈ పథకం దేశవ్యాప్తంగా ప్రశంసలందుకుంటోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులపాలిట రాబందుగా మారి న రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమానికి విఘాతం కలిగిస్తు న్నారని అన్నారు. రైతులకు రైతు భరోసా 15 వేలు ఇస్తానన్న రేవంత్ రెడ్డి 12 వేలు ఇస్తాననడం రైతులను మోసం చేసినట్లే అన్నారు. ప్రభుత్వం చెప్పిన ఆరు గ్యారెంటీలు పూర్తిస్థాయిలో వెంటనే అమలు చేయాల ని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేకపోతే బీ అర్ ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాడుతూనే ఉంటుందిఅని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్ గౌడ్, నాయకులు ఆకుల కుమార్, చల్ల చందర్ రెడ్డి, పొన్నం రంజిత్ కుమార్,బంగ్లా శ్రీనివాస్, మారపల్లి ప్రసాద్, గుండె మల్లేష్, కుంభం కుమారస్వా మి, గంగుల శ్రీనివాస్ రెడ్డి, చింత శ్రీనివాస్, మారపాక దేవయ్య,రామచంద్రం,గోవిందు అశోక్, గొడుగు సంజీవ, ఆకారపు అశోక్ శంకర్, లింగస్వామి,స్టేషన్ ఘనపూర్ మండల మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లు, గణపసముద్రం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి

- నెలాఖరులోగా టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలి
- పర్యాటకులను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దాలి
- పర్యాటక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- సాస్కి పథకంలో చేపట్టే పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
- రాష్ట్ర పర్యాటక, యువజన సర్వీసుల శాఖ, కార్యదర్శి పురావస్తు శాఖ డైరెక్టర్ స్మితా సబర్వాల్ తెలిపారు.
- కోటగుళ్ళు, గణపసముద్రం సందర్శన
- అభివృద్ధి ప్రణాళికలపై అధికారులను అడిగి తెలుసుకున్న స్మిత సబర్వాల్




**గణపురం జనవరి 06 ( జనం సాక్షి):** జిల్లాలో ముఖ్య పర్యాటక ప్రాంతాలైన కోటగుళ్ళు గణప సముద్రం సరస్సు అభివృద్ధికి ప్రణాళికను సిద్ధం చేయాలని రాష్ట్ర పర్యాటక, యువజన సర్వీసుల శాఖ, కార్యదర్శి పురావస్తు శాఖ డైరెక్టర్ స్మిత సబర్వాల్ అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా పక్షాన ఆమెకు ఘన స్వాగతం పలికి మొక్కను అందజేశారు.సోమవారం ఆమె పర్యటకశాఖ ఎండి ప్రకాష్ రెడ్డి భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యటకశాఖ, పురావస్తు శాఖ అధికారులతో కలిసి కోటగుళ్లను మొదట సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఆలయ విశిష్టత ఆలయానికి సంబంధించిన భూముల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సాస్కి పథకంలో కోట గుళ్లు గణప సముద్రం సరస్సు చేర్చడం జరిగిందని అందుకు కేటాయించిన నిధులతో త్వరితగతిన పనులు చేపట్టి పర్యాటకులకు అందుబాటులోకి తేవాలన్నారు. మంజూరైన నిధులతో చేపట్టే పనులకు ప్రణాళికలు సిద్ధం చేసి తమకు తెలపాలన్నారు. కొటగుళ్ళు గణపసముద్రం అభివృద్ధి కోసం తయారుచేసిన నమూనాలను అధికారులు ఆమెకు చూపించి వివరించారు. ఈ సందర్భంగా కోటగుళ్ల ఆలయం పక్షాన ఆలయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఆమెను ఘనంగా సన్మానించి ఆలయ చిత్రపటాన్ని కలెక్టర్ చేతుల మీదుగా బహుకరించారు. అనంతరం అధికారులతో కలిసి గణప సముద్రం సరస్సు కట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా కట్టపై నిర్మించే రోడ్డు, కాటేజీలు బోటింగ్ తోపాటు సాస్కీ పథకంలో చేపట్టే పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం హెరిటేజ్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ లక్ష్మీ పర్యాటక అభివృద్ధి సంస్థ ఇంజనీర్స్ జనరల్ మేనేజర్, ప్రాజెక్టు కన్సల్టెంట్స్ సత్యనారాయణమూర్తి క్షేత్ర కన్సల్టెన్సీ, కేంద్ర పురావస్తు శాఖ అధికారులు డాక్టర్ హెచ్ ఆర్ దేశాయ్, డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్, డాక్టర్ రోహిణి పాండే, అసిస్టెంట్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్, ఎం నవీన్ కుమార్ వరంగల్ సబ్ సర్కిల్ ఇంచార్జి, డైరెక్టర్ హెరిటేజ్ తెలంగాణ, రాములు నాయక్, డిప్యూటీ డైరెక్టర్ మల్లు నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ వరంగల్ నర్సింగ్, అసిస్టెంట్ డైరెక్టర్ (ఇంజనీరింగ్), ఆర్డీఓ వెంకటేష్ , పర్యాటక అభివృద్ధి సంస్థ ఇంజనీర్స్ డి ఈ ధనరాజ్, పర్యాటక శాఖ తరపున డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ భూపాలపల్లి ఇరిగేషన్ ఈఈ బసవ ప్రసాద్ గౌడ్, గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో ఎల్ భాస్కర్ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్, రెవిన్యూ, పంచాయితి రాజ్, ఇరిగేషన్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని కించపరిచేలా మాట్లాడటం సిగ్గుచేటు

- ఉద్యోగ సంఘాల జేఏసీ మాజీ చైర్మెన్ దేవీప్రసాద్

**హైదరాబాద్, జనవరి 6 (జనంసాక్షి) :** వీరోచిత పోరాటాలతో, విద్యార్థుల, యువకుల అసమాన త్యాగాలతో, సబ్బండ వర్గాల పోరాట పటిమతో, కెసిఆర్ నాయకత్వంలో దేశ రాజకీయాలను శాసించి, ఒప్పించి, తెచ్చుకున్న తెలంగాణను కించపరిచేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటని ఉద్యోగ సంఘాల జేఏసీ మాజీ చైర్మెన్ దేవీప్రసాద్ అన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే ఉద్యోగుల పరిస్థితి బాగుండేదని అనడం తీవ్రంగా ఖండిస్తున్నాం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత పదేళ్ల కాలంలో రెండు సార్లు పిఆర్సి 73 శాతం (43 ప్లస్ 30) ఇచ్చి దేశం లోనే అగ్రభాగాన నిలబెట్టిన చరిత్ర తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ ప్రభుత్వం అని రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలని, ఎన్నికల మేనిఫెస్టో లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే పెండింగ్లో ఉన్న డిఏలను విడుదల చేస్తామని, ఆరునెలలలో పి ఆర్ సి అమలు చేస్తామని చెప్పి మోసం చేసింది కాంగ్రెస్ కాదా? 317 జీవోను సవరించి న్యాయం చేస్తామని చెప్పి ఇప్పటివరకు చేయకుండా మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా? సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్య ఛాయ తాగే సమయం చాలు పరిష్కారానికి అని చెప్పి, ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రయత్నం చేయాలని అన్నారు. గత నెల రోజులుగా సమ్మె చేస్తున్న ఉద్యోగులను మోసం చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా? ఆశా వర్కర్లకు, అంగన్వాడీ టీచర్లకు, ఐకేపీ ఉద్యోగులకు, పంచాయతీ పారిశుధ్య కార్మికులకు వేతనాలు పెంచుతామని, రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో ఉద్యోగుల పరిస్థితి దారుణంగా ఉందని అనడం విడ్డూరమని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఉద్యోగుల పరిస్థితి గతం కంటే మెరుగ్గా ఉందనే విషయం ఏ ఉద్యోగిని అడిగినా తెలుస్తోంది. ఉద్యోగుల పరిస్థితి కాంగ్రెస్ పాలనలో దిగజారింది ఉమ్మడి రాష్ట్రం అయినా తెలంగాణ రాష్ట్రంలో అయినా అనే మాట వాస్తవం, ఉద్యోగుల వేతనాలకు పెన్షన్లకు నెలకు 6500 కోట్లు ఖర్చు అవుతుందని, అబద్ధాలు చెప్పి ఇవ్వలిసిన డి ఏ, పీఆర్సీ ఎగ్గొట్టడానికే, ఉద్యోగులపై పెడుతున్న నెల ఖర్చు 4300 కోట్లు మాత్రమే, రిటైర్ మెంట్ అయిన ఉద్యోగులకు ఇవ్వలిసినా ప్రయోజనాలు ఇవ్వకుండా వేధిస్తున్నది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కాదా, ఇప్పటికైనా ఉద్యోగుల సమస్యల పరిష్కారం గురించి ఆలోచించాలని, ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

# విద్యుద్ఘాతంతో జయముకి కాలేజీ విద్యార్థి మృతి



**నర్సంపేట, జనవరి 6 (జనంసాక్షి) :** జయముకి కళాశాలలో బీఫార్మసీ మొదటి సంవత్సరం చదువుతున్న అవినాష్ అనే విద్యార్థి సోమవారం విద్యుత్ షాక్ తో మృతి చెందారు. హాస్టల్లో బోర్ మోటర్ పైప్ సరిచేస్తుండగా విద్యుత్ షాక్ గురై అవినాష్ మృతి చెందినట్లు తోటి విద్యార్థులు పేర్కొన్నారు. తోటి హాస్టల్ విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం అవినాష్ స్వస్థలం నిర్మల్ జిల్లా కాగా విద్య విద్యాభ్యాసం నిమిత్తం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జయముకి కాలేజీలో బి ఫార్మసీ మొదటి సంవత్సరం విదభ్యాసం చేస్తున్నారు. కాలేజీ హాస్టల్ లోనే నేను నీకు ఉంటూ తరగతి గదులకు హాజరవుతుండగా సోమవారం సాయంత్రం సుమారు 5 గంటలకు సమయంలో హాస్టల్లోనే విద్యుత్ షాక్ గురయ్యారు. హాస్టల్ యజమాన్యం అవినాష్ మృతి పట్ల మాకు సంబంధం లేదంటూ చెప్పడంతో విద్యార్థి సంఘాలు ఆందోళనకు సిద్ధమవుతున్నారు. ప్రైవేట్ హాస్టల్ నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లనే అవినాష్ మృతి చెందాడంటున్న తోటి విద్యార్థులు యాజమాన్యంపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. అవినాష్ మృతి పట్ల నిర్లక్ష్యంగా వహించిన యాజమాన్యంపై చర్యలు చేపట్టి బాధితై అవినాష్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

# ఎంజిబిఎస్ నుంచి చంద్రాయణగుట్టకు మెట్రో

- పాతబస్తీ నిర్వాసితులకు పరిహారం అందచేత
- ఎండి ఎన్వీఎస్ రెడ్డితో కలసి అందించిన ఓవైసీ

**హైదరాబాద్, జనవరి 6 (జనంసాక్షి) :** హైదరాబాద్ పాతబస్తీ మెట్రో రైలు భూ నిర్వాసితులకు హైదరాబాద్ కలెక్టరేట్లో ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చెక్కుల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ.. రూ.741 కోట్ల వ్యయంతో ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల మేర మెట్రో లైను నిర్మిస్తున్నట్లు చెప్పారు. నాలుగేళ్లలో మెట్రో నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. మెట్రో నిర్మాణంలో జర్మన్ సాంకేతికత వినియోగిస్తామని చెప్పారు. భూ నిర్వాసితులకు గజానికి రూ. 81వేల పరిహారం చెల్లిస్తున్నట్లు తెలిపారు. తొలుత సోమవారం 40 మందికి చెక్కుల పంపిణీ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మొదటి దశలోనే పూర్తి చేయాల్సి ఉండగా.. ఆస్తుల సేకరణ, అలైన్మెంట్ వివాదాలతో పదేళ్లుగా నిలిచిపోయింది. దీంతో రెండో దశలో చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అవసరమైన రైట్ ఆఫ్ వే కోసం ముందుగా రహదారులు విస్తరించాలి. సర్వే చేపట్టగా 1100 ఆస్తులను సేకరించాల్సి ఉంటుందని అధికారులు తేల్చారు. ఇందుకు సంబంధించి

# నిర్మల్ చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేస్తాం

- జిల్లా ఇన్ఛార్జి మంత్రి సీతక్క



**నిర్మల్ బ్యూరో, జనవరి06 (జనంసాక్షి) :** నిర్మల్ ఉత్సవాల 2వ రోజు సోమవారం సాయంత్రం జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉత్సవాలలో పాల్గొన్న మంత్రి సీతక్కకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పూల మొక్కతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి మంత్రి సందర్శించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి సంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్బంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ నిర్మల్ చరిత్రపై పరిశోధనలు జరిపి భవిష్యత్ తరాలకు తెలియజేసేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మాహిళా, శిశు, సంక్షేమ శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. వినూత్నంగా జిల్లాలో నిర్మల్ ఉత్సవాల పేరిట ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ను మంత్రి అభినందించారు. నిర్మల్ జిల్లా సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి తెలియచెప్పేందుకు ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయం అని తెలిపారు. నిర్మల్ పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

## చెమట చుక్కలకు తర్ఫీదు






సింగరేణి కాలరీస్ యాజమాన్యం సీఎండీ, ఐఆర్ఎస్ అధికారి ఎన్. బలరాం నాయకత్వం లో నిరుద్యోగుల కు ఉపాధి అవకాశాలు మెరుగు కోసం పలు కార్యక్రమం లను చేపడుతున్నారు. సంస్థ విస్తరణ తో పాటు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమం లను తీసుకొని ముందుకు వెళుతున్నారు. పథకాన్ని ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి యువతకు దేశ, విదేశాల్లో విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహనే లక్ష్యంగా వినూత్న కార్యక్రమం సింగరేణి విస్తరించి ఉన్న కోల్ బెల్ట్ ప్రాంతంలోని సింగరేణి ఉద్యోగుల పిల్లలు, స్థానిక యువతకు దేశ, విదేశాల్లో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించి వారిని మంచి స్థానాల్లో నిలిపేలా ప్రోత్సహించేందుకు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు "చెమట చుక్కలకు తర్ఫీదు" పేరిట సింగరేణి యాజమాన్యం ఈ పథకానికి రూపకల్పన చేసింది. సోమవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం ఎదుట ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, మహ్మద్ అలీ షబ్బీర్లు ఈ పథకం లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశాన్ని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ వివరించారు. సింగరేణి కార్మికుల పిల్లలు కేవలం కార్మికులుగానో లేదా ఇతర చిన్న ఉద్యోగాలకే పరిమితం కాకుండా అంతర్జాతీయ స్థాయిలో ఎదిగేందుకు ఉన్న అవకాశాలపై వర్కుషాప్లు, సెమినార్లు, కెరీర్ గైడెన్సను ప్రముఖ నిపుణులతో సింగరేణి ప్రాంతంలో ఏర్పాటు చేయిస్తామన్నారు. దీనివల్ల జాతీయంగా, అంతర్జాతీయంగా ఉన్న అవకాశాలను వారు అందిపుచ్చుకొని వివిధ రంగాల్లో ఉజ్వల కెరీర్లను మలచుకుంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇంధన శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, జెన్ కో ఉన్నతాధి కారులు పాల్గొన్నారు. సింగరేణి కి మంచి లాభాలు రావడం తో పాటు, మంచి పేరు వస్తున్నది. విస్తరణ కోసం ఇప్పుడు కొత్త బొగ్గ బ్లాకులు అవసరం అనేది ప్రతి ఒక్కరు గుర్తించాలి! అందుకు కృషి చిత్తశుద్ధి తో జరగాలి.




**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

## నూతన విద్యావిధానం ముసుగులో...
# విద్యా హక్కుకు విఘాతం

నూతన విద్యావిధానం అమలులో భాగంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 5,8వ తరగతులకు పరీక్షలు ఉండాల్సిందేనని ప్రకటించింది. ప్రాథమిక విద్యలో నాన్ డిటెన్షన్ విధానాన్ని ఎత్తివేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం ప్రస్తుతం కేంద్ర పరిధిలోని 3 వేల నవోదయ, సైనిక్, కేంద్రీయ విద్యాసంస్థలకు వర్తించిన దేశం మొత్తం అమలు చేయాలని ఎన్.ఈ.పి.సిఫార్సు చేసింది. ఇందుకోసం విద్యా హక్కు చట్టాన్ని సవరించింది. రాజ్యాంగంలో ఆర్టికల్ 21 ఏ ద్వారా ఎనిమిదవ తరగతి వరకు విద్యను ప్రాథమిక హక్కుగా ప్రకటించిన విషయం తెలిసిందే. 6-14 సంవత్సరాల వయస్సులో బాలల అందరూ నిర్బంధంగా బడుల్లో ఉండాలి. విద్యాహక్కు చట్టం సెక్షన్-16 ప్రకారం బడిలో చేరిన విద్యార్థులను ఎనిమిదవ తరగతి పూర్తయ్యే వరకు మధ్యలో ఏ తరగతిలోనూ ఆపకూడదు. లేదా బహిష్కరించకూడదు. ఈ నిబంధనను సవరించి ఐదవ తరగతికి మరియు ఎనిమిదవ తరగతి పరీక్షలు నిర్వహించి ఫలితాలు వెలువడిన తర్వాత రెండో సారి పరీక్షలు నిర్వహించి అందులో ఫెయిల్ అయిన వారిని అదే తరగతిలో ఆపేయాలి (డిటెయిన్) అని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రథమ్ సంస్థ సర్వేలు, విద్యాశాఖల నివేదికల ప్రకారం ప్రతి తరగతిలోనూ నిర్దేశిత కనీస అభ్యసన సామర్థ్యాలను సగంమంది విద్యార్థులు మాత్రమే సాధించ గలుగుతున్నారు. జాతీయ విద్యా ప్రణాళిక మరియు పరిపాలన విశ్వవిద్యాలయం (ఎన్ఐఇపిఏ) ప్రచురించిన 2022-23 యు-డైస్ గణాంకాల ప్రకారం దేశంలో మొత్తం పాఠశాల విద్యార్థులు 26.06 కోట్లమంది ఉన్నారు. వారిలో 5వ తరగతిలో 2.50 కోట్లు మరియు 8వ తరగతిలో 2.20 కోట్లు వెరసి 4.70 కోట్లమంది ఉన్నట్లు నివేదికలో పేర్కొనబడింది. ఇప్పుడు కూడా దాదాపు అదే సంఖ్యలో ఉండవచ్చు. వారిలో 98% మంది 'నో డిటెన్షన్' పాలసీతో ప్రమోట్ అవుతుంటారు. డిటెన్షన్ పాలసీ వస్తే దాదాపు సగంమంది ఫెయిలవుతారు. వీరిలో అత్యధికులు ప్రభుత్వరంగ పాఠశాలల్లోని దళిత, గిరిజన, బహుజనుల విద్యార్థులే. బడిలో దక్కే అరకొర చదువు దిక్కయిన వారికి పాసయ్యే అవకాశం చాలా తక్కువ. పాఠశాల విద్యలో పాస్, ఫెయిల్ పరీక్షా విధానం సరైంది కాదని, అది బట్టి చదువులకే పరిమితంచేసి విద్యార్థుల సృజనాత్మక శక్తిని చిదిమేస్తుందని చాలాకాలం చర్చ జరిగింది. ఏడాది చివరిలో ఒకేసారి జ్ఞాపకశక్తిని పరీక్షించడంకంటే విద్యార్థి సమగ్ర అభివృద్ధికి తోడ్పడే నిరంతర మదింపు విధానం కావాలని అందరూ ఆశించారు. పరీక్షల సంస్కరణల్లో భాగంగానే నిరంతర సమగ్ర మూల్యాంకనం (సిసిఈ) విధానం వచ్చింది. విద్యార్థుల అభ్యసన సామర్థ్యా లను పాస్ ఫెయిల్గా కాకుండా గ్రేడ్లుగా ప్రకటిస్తారు. డి.సి, గ్రేడ్ల విద్యార్థుల అభ్యసనకు అదనపు అవకాశాలను కల్పించి బి, ఏ గ్రేడులకు ఎదగటానికి సహాయం చేయాలి. విద్యాహక్కు చట్టం ప్రకారం 1-8 తరగతులకు నిరాటంకంగా విద్యను కొనసాగించేందుకు సిసిఈ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించబడింది. ఈ విధానం సరిగా అమలు చేయకపోవడమే అసలు సమస్య. దానిని పట్టించు కోకుండా నో డిటెన్షన్ విధానం వలనే అభ్యసనా ప్రమాణాలు పడిపోతున్నాయని, అందుకే డిటెన్షన్ విధానం తేవాల్సి వస్తోందని ప్రభుత్వం చెబుతోంది. డిటెన్షన్ విధానం తో అభ్యసన సామర్థ్యాలు, విద్యా ప్రమాణాలు పెరుగుతాయని ఏ విద్యా కమీషన్ నివేదికలోనూ చెప్పలేదు. పరీక్షల వలన విద్యార్థులు ఆందోళనకు, మానసిక ఒత్తిడి కి గురవుతారని, ఫెయిలైన వారు న్యూనతా భావంతో, అవమానాలతో కుంగిపోయి ఆత్మహత్యల పాలవుతారనే విషయం తెలియని దేమీకాదు.



బడి పిల్లలు నిర్దేశిత అభ్యసన సామర్థ్యాలను సాధించలేక పోవడానికి ప్రధానంగా ఐదు కారణాలు ఉన్నాయి. విద్యాహక్కు చట్టంలో పేర్కొన్న వసతుల ప్రమాణాలతో పాఠశాలలు లేకపోవడం, ప్రభుత్వ పాఠశాలల్లో తగినంతమంది ఉపాధ్యాయులు లేకపోవడం, విద్యా సంవత్సరంలో 220 పని దినాలతో వేయిగంటల ఇన్స్ట్రక్షన్ అమలు జరగకపోవడం, ఇంట్లో తల్లిదండ్రులు బిడ్డల చదువు గురించి తెలుసుకుంటూ అవసరమైన మద్దతు అందించే పరిస్థితి పేద కుటుంబాల్లో లేకపోవడం. ఈ కారణాలకు బాధ్యుడు కాని విద్యార్థిని డిటెన్షన్తో శిక్షించడం న్యాయంకాదు. కారణాలుగా పేర్కొన్న లోపాలు అన్నింటికీ సర్కారు బడులు నిలయాలు. అందువలన వాటిలో చదువుకునే బడుగు, బలహీన వర్గాల విద్యార్థులే డిటెన్షన్ ప్రయోగానికి బలవుతారు. కేంద్రంలోని బిజెపి వరిపాలనలో ప్రభుత్వ విద్యను నియంత్రించి, ప్రైవేటు విద్యను ఎగదోయడం ఎక్కువైంది. అందులో భాగంగానే డిటెన్షన్ విధానాన్ని తీసుకొస్తోంది. ఏ చట్టాన్ని లెక్కచేయని ప్రైవేటు స్కూళ్ళ యాజమాన్యాలు డిటెన్షన్ కోసం తెచ్చే సవరణ చట్టాన్ని అమలు చేయవు. విద్యార్థులు ఫెయిలైతే విద్యావ్యాపారానికి నష్టం. అందువల్ల ప్రైవేట్ స్కూళ్లు విద్యార్థులను ఫెయిల్ కానివ్వవు. 'సర్కార్ బడుల్లో ఫెయిలవుతారు', 'ప్రైవేట్ స్కూల్లో అయితే పాసవుతారు' అనే పబ్లిసిటీతో ప్రైవేట్ విద్యావ్యాపారం మరింత పెరిగిపోతుంది.

> 'చట్టాన్ని సవరిస్తాం, దానిని అమలు చేయాలా లేదా అనేది రాష్ట్రాల ఇష్టం' అని చెప్పడం మరీ విడ్డూరం. అయితే అసలు విద్యాహక్కు చట్టమే అమల్లో లేదని కాగ్ నివేదిక కడిగేసింది. ఆ విషయాన్ని పరిశీలించకుండా సవరణ చేయడం ఎందుకు? విద్యాహక్కును దెబ్బతీసే విధానాన్ని తెచ్చె నో డిటెన్షన్ పాలసీ సరికాదు. పేదలను ప్రధానంగా బలహీన వర్గాలకు ఉన్నత విద్య అందకుండా పాఠశాల స్థాయిలో చదువులకు దూరం చేసే కుట్రగా చూడాలి. దీనికి వ్యతిరేకంగా కదిలి పోరాడాలి.

ప్రభుత్వ పాఠశాలలు పతనమవుతుంటాయి. వెరసి పాఠశాల విద్యను ప్రైవేట్ రంగానికి కట్టబెట్టాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతోంది. అందరికీ కనీసం పాఠశాల విద్యను నిర్బంధంగా అందించాలనే రాజ్యాంగ ఆదేశాల అమలుకు నాన్ డిటెన్షన్ విధానాన్నే కొనసాగించాలి. పాస్, ఫెయిల్ కు నిమిత్తంలేకుండా ప్రతి విద్యార్థి కనీస అభ్యసన సామర్థ్యాలను సాధించగలిగే ఏర్పాట్లు ప్రభుత్వమే చేయాలి. ప్రతి పాఠశాలకూ తరగతికి ఒక ఉపాధ్యాయుడు చొప్పున ఉండాలి. దీర్ఘకాలిక సెలవుల్లో ఉండే ఉపాధ్యాయుల బాధ్యతల నిర్వహణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి. ఉపాధ్యాయులకు శిక్షణ, సమావేశాలను పనిదినాల్లో నిర్వహించకూడదు. బడి పనిదినాలు, టైమ్ టేబుల్, సిలబస్ కవరేజీ, మూల్యాంకన కర్తవ్యాలను సకాలంలో సమర్ధ వంతంగా అమలు చేయించే పర్యవేక్షణ, మోనిటరింగ్ వ్యవస్థను పటిష్టంగా పనిచేయించాలి. పాఠ్య పుస్తకాలు, నోట్బుక్స్, లెర్నింగ్ మెటీరియల్ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులు అందరికీ ఉచి తంగా అందించాలి. అభ్యసనలో వెనకబడే విద్యార్థులకు అదనపు బోధన ఏర్పాట్లు చేయాలి. నిరంతర సమగ్ర మూల్యాంకన విధానాన్ని సరళతరం చేసి సమర్ధవంతంగా అమలు చేయడానికి అవసరమైన సాధనాలను సమకూర్చి ఉపాధ్యాయులకు శిక్షణా ఇవ్వాలి. ఈ చర్యలతో విద్యార్థులను ఎనిమిదవ తరగతి వరకు ఏ తరగతిలోనూ డిటెయిన్ కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.

డిటెన్షన్ విధానాన్ని తేవటానికి కేంద్రం చెబుతున్న కారణాలు సమంజసంగా లేవు. అభ్యసన సామర్థ్యాలు, విద్యా ప్రమాణాలను పరిశీలించిన ప్రథమ్, న్యూపా నివేదికల్లోనే కారణాలు, పరిష్కార మార్గాలు కూడా సూచించబడినవి. వాటి అమలుకు ప్రయత్నం చేయకపోగా గత మూడు సంవత్సరాల సుంచి కేంద్ర బడ్జెట్లో విద్యా హక్కు చట్టాన్ని అమలు చేసే సర్వశిక్షా అభియాన్ కు 15% నిధులు తగ్గించడం జరిగింది. కేంద్రం నిర్బంధం చేసిన టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) వలన చాలా రాష్ట్రాల్లో ఉపాధ్యాయ నియామకాలు స్థంభించి పోయాయి. కంటిన్యూస్ కాంప్రి హెన్సివ్ ఎవాల్యూవేషన్ (సిసిఈ) విధానాన్ని చాలామంది ఉపాధ్యాయులే అర్థం చేసు కోలేదని నివేదికల్లో తేలింది. వారు అర్థం చేసుకునే ఏర్పాట్లను చేయకపోవడం వల్లనే ఆచరణలో అసంతృప్తి పాలయింది. 25 రాష్ట్రాలు కోరినందున డిటెన్షన్ విధానాన్ని తేవాల్సి వస్తోందని చెప్పడం కేంద్ర ప్రభుత్వ బాధ్యతా రాహిత్యానికి నిదర్శనం. రాష్ట్రాలు ఎత్తిచూపే సమస్యలను పరిష్కరించాలే తప్ప చట్టాన్నే సవరించడం సరైందికాదు. 'చట్టాన్ని సవరిస్తాం, దానిని అమలు చేయాలా లేదా అనేది రాష్ట్రాల ఇష్టం' అని చెప్పడం మరీ విడ్డూరం. అయితే అసలు విద్యాహక్కు చట్టమే అమల్లో లేదని కాగ్ నివేదిక కడిగేసింది. ఆ విషయాన్ని పరిశీలించకుండా సవరణ చేయడం ఎందుకు? విద్యాహక్కును దెబ్బతీసే విధానాన్ని తెచ్చె నో డిటెన్షన్ పాలసీ సరికాదు. పేదలను ప్రధానంగా బలహీన వర్గాలకు ఉన్నత విద్య అందకుండా పాఠశాల స్థాయిలో చదువులకు దూరం చేసే కుట్రగా చూడాలి. దీనికి వ్యతిరేకంగా కదిలి పోరాడాలి.



**టి.నాగరాజు**
ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి
ఫోన్: 9490098292

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో.. ప్రయివేట్ రంగంలో పనిచేసే వారికి కూడా ఇవ్వాలి

మేధావి వర్గం, ప్రత్యేక్షంగా రాజకీయాల్లో పాల్గొనే ఆసక్తి లేని, ప్రత్యేక వర్గాల ప్రయోజ నాలకు ఉద్దేశించబడ్డ రాష్ట్రా లలోని ఎగువ సభలోని ప్రతి నిత్యం కల్పించడం ఆయా వర్గాల ఆసక్తులను పరిర క్షిండం, కల్పించడం, అయితే ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రవేట్ ఉన్నతపాఠశాలలు, ఇంటర్ ,డిగ్రీ, వృత్తి విద్యా కోర్సుల్లో పనిచేసే వారి సంఖ్య చాలా ఎక్కువ, వారికి ఏ రకమైన హక్కులు ఉండవు, రక్షణలు ఉండవు. అన్ని అర్హతలు ఉండి చాలి చాలని జీతంతో పనిచేస్తారు. వివిధ టీచర్ సంఘాలు ఎవరి కోసం పని చేస్తా యి, ఆ వర్గాల ప్రయోజనాలకె పనిచేస్తాయి. వారి హక్కుల కోసం శాసన మండలిలో గొంతు ఎవరు వినిపించాలి. తెలంగాణలో ఇంటర్ వ్యవస్థ, ప్రభు త్వ పాలిటెక్నిక్ వ్యవస్థలో, డిగ్రీ కాలేజీల్లో 2000సంత్సరంనుం డి కొనసాగి 2023 మే 4 వ తేదీనక్రమబద్దీకరించబడినారువారికి కూడా3సంత్సరాలసర్వీ స్ నిబంధన పేట్టివారినిఅనర్హు లను చేయడం, వారి పాత స ర్వీస్ గుర్తించకపోవడం భావ్య మా, ఆర్థిక ప్రయోజనాలు కాదు కేవలం ఓటు తద్వారా వారి సమస్యల పరిష్కారానికి ఆ ప్రతినిధుల ద్వారా శాసన మండలిలో గొంతుక వినబ డుతుంది .పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీలు గా నమోదు అయన వారు సైతం మళ్ళీ కొత్తగా దరఖాస్తు చేసుకో వాలని కోరడం ఇబ్బందులకు గురిచెయ్యడమే. టీచర్ సమాచారం ఆయా శాఖల ద్వారా తీసుకొని ఓటు హక్కు కల్పిం చడంచాలాసులభం. ఎన్నికల సంఘం సమ గ్రంగా దీనిపై పరిశాలన చెయ్యాలి.

వైద్య. ఉమాశేషారావు
లెక్చరర్ ఇన్ సీవీక్స్
కామారెడ్డి, 9440408080

## సంబరాల పేరిట ప్రమాదం తెచ్చుకోవద్దు

సంక్రాంతి వారం రోజుల ముందు నుంచి గాలిపటాల హడావుడి చిన్నల నుంచి పెద్దల వరకు ఒక ప్రవాసంలా హడావుడిగా జరుగుతూనే ఉంటుంది పతంగులు ఎగరవేయడానికి ఉపయోగించే చైనా మాంజా మరియు ఎగరవేసే ప్రదేశాల వద్ద అత్యుత్సవంతో మరిచిపోయి ప్రమోదం స్థానంలో ప్రమాదంతెచ్చిపెట్టుకుంటున్నారుతేద కొన్ని జాగ్రత్తలు తప్పకుండా పాటించాలి విద్యుత్ లైన్ల కు దూరంగా ఖాళీ ప్రదేశాల్లో మాత్రమే పతంగులు ఎగరవేయాలి. సంక్రాతి పండుగ సందర్భాంగా పిల్లలు , పెద్దలు సంతోషంగా పతంగులు ఎగురవేయడం ఒక సాంప్రదాయకంగా వస్తున్నదని , సురక్షిత ప్రాంతాల్లో పతంగులు ఎగురవేయడం శ్రేయస్కరమన్నారు. ఒక వేళ విద్యుత్ లైన్ల వద్ద, ట్రాన్స్ ఫార్మర్ల వద్ద పతంగులు ఎగురవేసి నట్లయితే ఆ పతంగుల మాంజాలు విద్యుత్ లైన్లపై, ట్రాన్సఫార్మర్లపై పడి ప్రమాదాలు, విద్యుత్ జరిగే అవకాశం ఉన్నదని , అందువల్ల విద్యుత్ లైన్లు లేని బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే ఎగరవేసి పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారువిద్యుత్ లైన్ల వద్ద, ట్రాన్సఫార్మర్లు, సబ్ స్టేషన్ల వద్ద ఎగురవేయడం అత్యంత ప్రమాదకరం. ఒక వేళ పతంగులు కానీ, మాంజాలు కానీ విద్యుత్ లైన్ల పై, ఇతర విద్యుత్ పరికరాలపై పడితే విద్యుత్ సరఫరాలో అంతరాయం తో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం వున్నది. దారాలతో ఉన్న పతంగులే తప్ప చైనా మాంజాలతో కూడిన వాటిని అస్సలే వాడొద్దు. మాంజాదారం తో ప్రమాదం పొంచి ఉన్నదని కరెంటు తీగలకు తాకితే అస్సలేతెగవు పైగా లైన్లు బ్రేక్ డౌన్ అయ్యే అవకాశముంది మరియు మాంజా దారాలతో పక్షులతో పాటు మనుషులకు కూడా గాయాలు అయ్యే ప్రమాదం ఉంది. గాలిపటం ఎగురవేస్తూ కరెంటు తీగలకు చుట్టుకుంటే దాన్ని లాగుతూ లేదా కర్ర సహాయంతో లేదా ఇనుప పైపులాంటి వాటితో తొలగించే ప్రయ త్నం ఎట్టి పరిస్థితిల్లో చేయరాదు . .పతంగులు కానీ, మాంజాలు కానీ విద్యుత్ లైన్లపై, ఇతర విద్యుత్ పరికరాలపై పడ్డప్పుడు వాటిని వదిలేయండి. ఒక వేళ వాటిని పట్టుకు లాగినప్పుడు విద్యుత్ తీగలు ఒక దానికొకటి రాసుకుని విద్యుత్ ప్రమాదం జరిగే అవకాశం వున్నది. బాల్కనీ, గోడలు, ప్రహరీ గోడలేని మేడపై ఉన్న వాటి మీద నుండి పతంగులు ఎగురవేయరాదు. ఇది ప్రమాదకరం. ప్రమాదా లు జరిగే అవకాశం వుంది. తల్లిదండ్రులు తమ పిల్లలు పతంగులు ఎగురవేసేటప్పుడు తప్ప కుండ గమనించగలరు. పిల్లలు తెగిన, కింద పడ్డ విద్యుత్ వైర్లను తాకనివ్వొద్దు. ఒక వేళ విద్యుత్ వైర్లపై, విద్యుత్ పరికరాలపై పతం గులమాంజాలు తెగి పడ్డట్లు ఉంటే, విద్యుత్ వైర్లు తెగి రోడ్డుపై పడ్డట్టు వున్నా, వాటిని తాకకుండా వెంటనే విద్యుత్ శాఖ వారి 1912 టోల్ ఫ్రీ నంబర్ కు గాని లేదా సమీప విద్యుత్ కార్యాలయానికి తెలుపరచగలరని వివరించారు . జాగ్రత్తగా పతంగులు ఎగరవేయండి . సంక్రాంతి బ్రాంతులు మిగల్చవద్దు కాంతులు నింపాలి

ఉమాశేషారావు వైద్య
లింగాపూర్, కామారెడ్డి
9440408080

# విద్యుత్ పొదుపుతో భవిష్యత్ కాంతిమయం

విజ్ఞానశాస్త్రంలో శక్తి నిత్యత్వ నియమం ఈ ప్రకృతిలో "శక్తిని సృష్టించలేము మరియు శక్తిని నశింపజేయలేము." అని చెబుతుంది. ప్రకృతిలో ఉన్న శక్తినే పొదుపుగా వాడాలని దీనర్థం. మనం నివసించే ఈ నేల మీద శక్తిని కేవలం రెండే రెండు మార్గాల ద్వారా పొందగలం. అందులో ఒకటి పరిమితంగా లభించే శిలాజ ఇంధనాలయిన బొగ్గు, పెట్రోలు లాంటి పునరుత్పాదకత చేయలేనివి, రెండోది అపరిమితంగా లభించే నీరు, వేడి గాలి లాంటి పునరుత్పాదకత వనరులు. ఇటువంటి పరిస్థితులలో పునరుత్పాదక చేయలేని వనరుల వినియోగం తగ్గించి పునరుత్పాదక వనరుల నుండి శక్తికి మరలడమే మన ముందున్న మార్గం.

**జాతీయ శక్తి పరిరక్షణ దినోత్సవం:**

జాతీయ శక్తి పరిరక్షణ దినోత్సవాన్ని (నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ డే ) ప్రతి సంవత్సరం డిసెంబర్ 14న దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. ఈ దినోత్సవ ప్రాథమిక ఉద్దేశ్యం శక్తి వినియోగాన్ని తగ్గించి దానిని మరింత సమర్థవంతంగా ఉపయోగించడం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం. ఇంధనపొదుపు, సమర్థవంతమైన ఇంధనవినియోగం, శక్తి వృథాను తగ్గించడానికి స్థిరమైన పద్ధతులను అవలంబించే ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం దీని లక్ష్యం. ఈ ఏడాది థీమ్ " ప్రతీ వాట్ ని లెక్కించి శక్తిలో స్థిరత్వం సాధించాలి." శక్తిని పొదుపు చేయడానికి చేసే ప్రతి చిన్న ప్రయత్నానికి దాని స్వంత ప్రాముఖ్యత ఉందని ఈ థీమ్ మనకు గుర్తు చేస్తుంది.

**మూడవ అతిపెద్ద ఇంధన వినియోగదారు:**

భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఇంధన వినియోగదారని స్టాటిస్టికల్ రివ్యూ ఆఫ్ వరల్డ్ ఎనర్జీ 2024 నివేదిక తెలియజేసింది. దీనికి కారణం పారిశ్రామికీకరణ, పట్టణీకరణ, రవాణా అవసరాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పెరుగుతున్న ఆదాయంతో మెరుగైన జీవన ప్రమాణాలు మొదలైనవి. ఆధునిక శక్తికి పెరిగిన ప్రాప్యతతో పాటు ప్రైవేట్ వినియోగం పెరగడం, స్థూల స్థిర మూలధన నిర్మాణం ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా స్థిరమైన ఆర్థిక వృద్ధి కారణంగా దేశ ఇంధన వినియోగం నిరంతరం పెరుగుతోంది.

**పునరుత్పాదక శక్తిలో మనదేశం:**

పునరుత్పాదక శక్తి 2024లో మొత్తం 120 దేశాలలో మనదేశం 63వ స్థానంలో ఉంది. గత ఏడాది 67వ స్థానంలో ఉండేది. ఇది మునుపటి స్థానం నుండి మెరుగుదలను సూచిస్తుంది. దేశంలో మొత్తం స్థాపిత ఉత్పత్తి సామర్థ్యంలో పునరుత్పాదక వాటా 43.12%గా ఉంది. పునరుత్పాదక ఇంధన సామర్థ్యంలో మనదేశం ప్రపంచవ్యాప్తంగా నాల్గవ స్థానంలో ఉంది.

**పునరుత్పాదక ఇంధన ప్రయాణం:**

సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ప్రకారం మన దేశంలో మొత్తం



పునరుత్పాదక శక్తి స్థాపిత సామర్థ్యం కేవలం ఈ ఒక్క ఏడాదిలోనే 24.2 గిగావాట్లు (13.5%) పెరిగింది. ఇది 2023 అక్టోబర్లో 178.98 గిగావాట్ల నుండి 2024 అక్టోబర్లో 203.18 గిగావాట్లకు చేరుకుంది. అదనంగా అణుశక్తిని కలుపుకుంటే మొత్తం శిలాజేతర ఇంధన సామర్థ్యం 2023 లో 186.46 గిగావాట్ల నుండి 2024 లో 211.36 గిగావాట్లకు పెరిగింది. ఇది దేశం యొక్క మొత్తం స్థాపిత సామర్థ్యంలో 46.3 శాతానికి పైగా ఉంది. పునరుత్పాదక ఇంధన వనరులలో 92.12 గిగావాట్ల సామర్థ్యంతో సౌరశక్తి అగ్రగామిగా ఉంది. 47.72 గిగావాట్ల సామర్థ్యంతో పవనశక్తి మరొక ప్రధాన సహకారి. జలవిద్యుత్ కూడా కీలకమైన మూలం. పెద్ద హైడ్రో ప్రాజెక్టులు 46.93 గిగావాట్లు, చిన్న జలవిద్యుత్ 5.07 గిగావాట్లని ఉత్పత్తి చేశాయి. బయోమాస్, బయోగ్యాస్ ఎనర్జీతో సహా బయోపవర్ పునరుత్పాదక ఇంధన మిశ్రమానికి మరో 11.32 గిగావాట్లను జోడిస్తుంది. ఈ ఏడాది నవంబర్ 13 వ తేదీ నాటికి 29.98 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యంతో రాజస్థాన్ అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాతి స్థానంలో 29.52 గిగావాట్ల సామర్థ్యం కలిగిన గుజరాత్ సోలార్, పవన విద్యుత్ ప్రాజెక్టులపై దృష్టి సారించింది. తమిళనాడు 23.70 గిగావాట్లతో మూడవ స్థానంలో ఉంది. 22.37 గిగావాట్ల సామర్థ్యంతో సౌర, పవన విద్యుత్ మిశ్రమ సహకారంతో కర్ణాటక నాలుగో స్థానంలో నిలిచింది. భారతదేశపు అతిపెద్ద సోలార్ పవర్ ప్లాంట్ భడ్లా సోలార్ పార్క్ జోధ్పూర్ (రాజస్థాన్)లో 56.6 చ.కి.మీ విస్తీర్ణంలో ఉంది. వ్యవసాయ వ్యర్థాలు, ఇతర సేంద్రీయ పదార్థాల నుండి విద్యుదుత్పత్తి చేయడానికి ఈ బయోఎనర్జీ ప్రాజెక్టులు చాలా ముఖ్యమైనవి. ఈ పునరుత్పాదక వనరులు సంప్రదాయ శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి దేశానికి సహాయ పడుతున్నాయి. ఈ అద్భుతమైన వృద్ధి 2030 నాటికి శిలాజేతర వనరుల నుండి 500 గిగావాట్ సాధించాలనే దేశం యొక్క ప్రతిష్టాత్మకమైన పునరుత్పాదక ఇంధన లక్ష్యానికి అనుగుణంగా ఉంది.

**తెలుగు రాష్ట్రాల పరిస్థితి:**

తెలంగాణలో 100 మెగావాట్ల సామర్థ్యంతో 500 ఎకరాలకు పైగా విస్తరించి ఉన్న ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ ఉంది. రాష్ట్ర ప్రభుత్వం చిన్న, స్థూల పరిశ్రమలు, వ్యవసాయ నివాస భూముల కోసం సోలార్ను కూడా ప్రారంభిస్తోంది. రాబోయే ఐదేళ్లలో ప్రస్తుత ఉత్పత్తికి 3 గిగావాట్ క్లీన్ ఎనర్జీని జోడించాలని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. ఆంధ్రప్రదేశ్ క్రమంగా పునరుత్పాదక ఇంధన ఉత్పత్తికి ప్రధాన కేంద్రంగా మారుతోంది. వచ్చే ఐదేళ్లలో కనీసం 5000 మెగావాట్ల సోలార్ ఉత్పత్తిని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పర్యావరణపరంగా స్థిరమైన పద్ధతిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ను తీర్చడానికి యుటిలిటీ ఇన్ఫ్రాస్ట్రక్చర్తో సోలార్ పార్కులను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం యోచిస్తోంది.

**భారత దేశ నిబద్ధత:**

గ్లాస్గోలో జరిగిన కాప్ 26 సదస్సులో పేర్కొన్న ఐదు అంశాలను చేర్చి పారిస్ ఒప్పందం కింద దాని మెరుగైన జాతీయంగా నిర్ణయించిన విరాళాలు (ఎన్డిసి) లో వాతావరణ మార్పులను పరిష్కరించడంలో భారతదేశం యొక్క నిబద్ధత ప్రతిబింబిస్తుంది. ఆగస్టు 2022 లో యుఎన్ఎఫ్సిసి (యునైటెడ్ నేషన్స్ ఫ్రేమ్వర్క్ కన్వెన్షన్ ఆన్ క్లైమేట్ చేంజ్) కు సమర్పించిన నవీకరించబడిన ఎన్డిసిలో భాగంగా భారతదేశం తన ఉద్గారాల తీవ్రతను 2030 నాటికి (2005 స్థాయిలతో పోలిస్తే) 45% తగ్గించడానికి, 2030 నాటికి శిలాజేతర ఇంధన వనరుల నుండి సంచిత విద్యుత్ శక్తి సామర్థ్యాన్ని 50% సాధించడానికి 'లైఫ్' (పర్యావరణం కోసం జీవనశైలి) ద్వారా స్థిరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడానికి కట్టుబడి ఉంది. 2022 నవంబరులో యుఎన్ఎఫ్సిసికి సమర్పించిన 'దీర్ఘకాలిక తక్కువ కార్బన్ డెవలప్మెంట్ స్ట్రాటజీ' మద్దతుతో 2070 నాటికి నికర సున్నా ఉద్గారాలను చేరుకోవాలనే భారతదేశ దీర్ఘకాలిక లక్ష్యానికి కూడా ఈ లక్ష్యాలు దోహదం చేస్తాయి.

**వాడకం తగ్గించుకోవాలి:** విద్యుత్ వాడకాన్ని తగ్గించుకుంటే మనం పొదుపు చేసినట్లే. దీనికి గాను గృహాలలో విద్యుత్ వినియోగాన్ని తగ్గించుకోవాలి. ఎల్ఇడి బల్బులను వాడాలి. ఫ్యాన్లను అవసరం లేనప్పుడు ఆపివేయాలి. ఎయిర్ కండిషన్ వాడకాన్ని తగ్గించాలి. వేడి నీరు కోసం సోలార్ హీటర్లను అమర్చుకోవాలి. ఇండ్లు, ఆఫీసులలో ఆధునిక వైరింగ్ చేయించుకోవాలి. వ్యవసాయంలో సోలార్ పంపులను వినియోగించాలి. ప్రతీ ఒక్కరూ విద్యుచ్ఛక్తిని ఆదా చేసినప్పుడు మాత్రమే భవిష్యత్ తరానికి వెలుగునిచ్చే వారవుతాం.



జనక మోహన రావు దుంగ
యం.యస్సీ (ఫిజిక్స్)
8247045230

## కాకర విత్తులు

పేదకు అందనంత
పసుపు కొమ్ము

ధూమ మద్య పానాలు
వాడితే వాతే

కృత్రిమ మేధ
చిప్పుల చిద్విలాసం
రోగ విచ్ఛేదం

కల్తీ మందులు
రొక్కం తినే పందులు
చట్టం చుట్టాలు

కోతల కవి
రాతలు చాలగొప్ప
చేతలుశూన్యం

పసిడి వేగం

బండి చక్రాలు

రేడియమ్, 9291527757

## హృదయం

ఆవేశం అనర్థాయకం
అదొక అమావాస్య తిమిరం

వివేకం ముదావహం
ఇదొక పౌర్ణమి వెన్నెలకిరణం

సహనం కోల్పోతే
మొద్దుబారుతుంది
మస్తిష్కం

ఓరిమి వహిస్తే
వికసిస్తుంది మనోజ్ఞానం

అందుకే కోపం వదలిపెట్టు
చిరునవ్వును ఒడిసిపట్టు.
ఇది అక్షరసత్యం.

రచన : నాగముని. యం
9490856185
గుత్తి. ఆర్.యస్,
అనంతపురం జిల్లా

# రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

**● స్పష్టత లేని రైతు భరోసా సాయం**



**వనపర్తి, జనవరి 6 (జనంసాక్షి) :** 6 గ్యారెంటీలు, 420 వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని నట్టేట ముంచిందని పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఏడాదికి ఎకరానికి రూ.15,000 ల చొప్పున పంట పెట్టుబడి ఇవ్వాలని కోరుతూ సోమవారం పెద్దగూడెం గ్రామానికి చెందిన మహిళా కూలీలు చేస్తున్న ఆందోళనలకు మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులు సంఘీభావం ప్రకటించారు. వరంగల్ డిక్లరేషన్ హామీల పత్రాలను భోగిమంటల్లో కాల్చి కూలీలు నిరసన తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా ఎకరానికి 15000 చెల్లించాలని డిమాండ్ చేశారు. నాట్లు వేస్తున్న మహిళా కూలీలు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మాటలు నమ్మి మోసపోయామని, మహిళకు రూ. 2500 పింఛన్లు ఇస్తామంటే గంప గుట్టగా ఓట్లు వేశామని, కెసిఆర్ హయాములో వచ్చే రైతు భరోసా బొందపెట్టి మానోట్లో మట్టి కొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాజీ మున్సిపల్ చైర్మెన్ పలుస రమేశ్ గౌడ్ మాట్లాడుతూ సమగ్ర రుణ మాఫీ,రైతు భరోసా ఇచ్చేవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.ముఖ్యంగా రైతులకు సమగ్ర రుణ మాఫీ చేస్తామని చెప్పి రుణ మాఫీకి రూ. 40 వేలకోట్లు అవసరమని ప్రకటించి, క్యాబినెట్ నందు రూ. 27వేల కోట్లకు ఆమోదం తెలిపిన ప్రభుత్వం కేవలం రూ. 17వేల కోట్లతో అరకొర రుణ మాఫీ చేసి చేతులు దులుపుకున్నారని దుయ్యబట్టారు.అంతే కాకుండా అధికారం వచ్చిన 100 రోజులలో రైతు భరోసా ప్రతి ఏకరానీకి రూ.15,000 ఇస్తామని, ఇప్పుడు నానా కొర్రీలు,ఆంక్షలు పెట్టీ ఎకరానికి రూ.12,000 ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడాన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. గత ప్రభుత్వములో కేటాయించిన రూ.7600 కోట్లు మాత్రమే ఇచ్చిన ఈ ప్రభుత్వం ఒక్క పైసా కూడా రైతు భరోసా ఇవ్వకుండా వానాకాలం రైతు భరోసా ఎగ్గొట్టిందన్నారు. ఇప్పుడేమో వ్యవసాయ యోగ్యమైన భూములకు రూ.12000 ఇస్తామని,అవి కూడా జనవరి 26తర్వాత ఇస్తామని చెబుతూ స్పష్టత లేకుండా ప్రకటనలు చేయడం వల్ల రైతులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. కౌలు రైతులకు రైతు భరోసా ఊసే ఎత్తడం లేదన్నారు. రైతులకు ఈ ప్రభుత్వం బకాయిపడ్డ రూ.26వేల కోట్ల రైతు భరోసా చెల్లించేవరకు రైతులతో కలసి పోరాడుతామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరెల కాపరుల సహకార సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు పెండెం కురుమూర్తి యాదవ్,మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,వివిధ శ్రేణుల నాయకులు నందిమల్ల అశోక్,గంధం పరంజ్యోతి, రఘువర్ధన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి,మాధవ్ రెడ్డి,దేవర్ల నరసింహ,సుదర్శన్ రెడ్డి, నరేష్, చిట్యాల రాము, బండారు కృష్ణ, నాగన్న యాదవ్ ఉంగ్లమ్ తిరుమల్, స్టార్ రహీమ్,ప్రేమ్ నాథ్ రెడ్డి,బొబ్బిలి ప్రేమ్ కుమార్, జోహేబ్ హుస్సేన్, ఆరీఫ్,శ్రీను, ఇమ్రాన్,ధర్మా నాయక్, బాలకృష్ణ,నారాయణ నాయక్, టీక్యా నాయక్,మాజీ సర్పంచ్ కొండన్న,అశోక్ కుమార్,తెలుగు వెంకటయ్య,చోటు, సుధాకర్ చారి, బాబు నాయక్, నందిమల్ల సుబ్బు, రామస్వామి,శివ, లక్ష్మణ్ గౌడ్,ముని,అఖిలందర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాడ్మింటన్ క్రీడకు మరింత ప్రోత్సాహం



**● పుల్లెల గోపీచంద్**

**మల్కాజిగిరి, జనవరి 6 (జనంసాక్షి) :** బ్యాడ్మింటన్ క్రీడలు మరింత ముందుకు తీసుకెళ్లాలని, క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం అందించాలని జాతీయ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు పుల్లెల గోపీచంద్ అన్నారు. సోమవారం గచ్చిబౌలిలోని పుల్లెల గోపీచంద్ అకాడమీలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ వికారాబాద్ జిల్లా నూతన కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం జాతీయ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ మాజీ ఇంటర్నేషనల్ క్రీడాకారుడు, నూతన అధ్యక్షుడు కే లక్ష్మణ్ మాట్లాడుతూ బ్యాడ్మింటన్‌లో మరిన్ని పథకాలు సాధించే దిశగా సహకారం అందిస్తామని, వికారాబాద్ జిల్లాలో బ్యాడ్మింటన్ అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడాకారులు సత్తా చాటాలన్నదే మా లక్ష్యమని అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. కలిసిన వారిలో వికారాబాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ జి రమేష్, జనరల్ సెక్రటరీ యువిఎన్. బాబు, జాయింట్ సెక్రెటరీ ఆర్ సుభాష్ రెడ్డి, కోశాధికారి పివిఎల్. కుమార్,విజయ్ కుమార్ రెడ్డి, ఆనేకాళ్ళ వెంకట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండగ సెలవుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**నిడమనూరు, జనవరి 6 (జనంసాక్షి) :** సంక్రాంతి పండుగ సెలవులలో బయట ప్రదేశాలకి ,ఊర్లకు వెళ్తున్న ప్రజాలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిడమనూరు ఎస్సై గోపాలరావు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు బయటికి వెళ్ళేటపుడు మీ విలువైన వస్తువులని జాగ్రత్తపరచుకోవాలన్నారు . డబ్బు, బంగారం, మీ వెంట తీసుకెళ్లాల్సిందిగా లేదా బ్యాంకులో భద్రపరచుకోవాల్సిందిగా సూచించారు. ఇంటి బయట గేటుకు కనిపించకుండా లోపలి వైపు తాళం వేసుకొనే విధంగా చూసుకోవాని కోరారు. బయటికి వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా చుట్టూ ప్రక్కల వారికి, పోలీస్ లకు సమాచారం ఇవ్వవలన్నారు. ఇంటి చుట్టూ వెలుతురు వుండేలా చూసుకోవాలని వీలైతే ఇంటి ఆవరణలో లో సీ సీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకొని పోలీస్ లకు సహకరించాలని ఆయన కోరారు.

## వృద్ధాశ్రమానికి చేయూతనిచ్చిన స్నేహితులు



**వనపర్తి క్రైమ్, జనవరి 6 (జనంసాక్షి) :** వనపర్తి జిల్లా కేంద్రంలోని వలబ్ నగర్ కాలనీ లో ఉన్న శ్రీ నందవరం చౌడేశ్వరి మాత వృద్ధాశ్రమానికి 32000 వేల రూపాయలు చేయూతనిచ్చిన స్నేహితులు దాడి చంద్రశేఖర్ రెడ్డి ఓమేష్ రెడ్డి వనపర్తి పట్టణానికి చెందిన స్నేహితులు వృద్ధ ఆశ్రమనిర్వాకుడికి రాము కు విరాళం అందజేశారు ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా విరాళం అందజేశామని అన్నారు మానవ సేవే మాధవ సేవ అని పేర్కొన్నారు.నిస్వార్థ సేవలతోనే ఎనలేని కీర్తి ప్రతిష్టలు లభిస్తాయన్నారు. మానవతా దృక్పథంతో సేవలు.చేసినప్పుడే పుణ్యప్రాప్తి కలుగుతుందన్నారు.అనాథ వృద్ధులకు పట్టణంలో ఉన్న ప్రముఖులు విరాళాలు అందజేయడం హర్షణీయమన్నారు. నిస్వార్థంగా అనాథ వృద్ధులను అకున చేర్చుకొని సేవలందిస్తున్న రాము కుటుంబసభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.

## స్టేట్ హైవేపై మురుగు కంపు

**● రోడ్డు పై పారుతున్న ఇళ్లల్లో వాడిన నీరు**



**పెనుబల్లి, జనవరి 6 (జనంసాక్షి) :** పెనుబల్లి మండలం విఎం బంజర్ జడ్‌పి హైస్కూల్ ఎదురుగా ఖమ్మం, సత్తుపల్లి స్టేట్ హైవేపై పారుతున్న మురుగు నీరు మురుగు కంపు కొడుతోంది. ఈమురుగు కంపు పాఠశాల విద్యార్థుల, పాదచారుల ముక్కు పుటాలను పగలకొడుతోంది, హైవే ప్రక్కన నివాస గృహాల నుండి వాడకం నీరు హైవేపై పారి మురుగు కంపు కొడుతుంది. సంబంధిత అధికారులు ఎవరు పట్టించు కోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాల విద్యార్థులు రోజు ఈ మురుగు కంపు పీలుస్తూ మురుగు నీటిని తొక్కు కుంటూ పాఠశాలకు వెళ్లి వస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు రోడ్డు పైకి ఇళ్లల్లో వాడిన నీరు రాకుండా చర్యలు తీసుకొని మురుగు కంపును నివారించాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## జాతరలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తాయి





**● నీలం మధు**

**పటాన్‌చెరు, జనవరి 6 (జనంసాక్షి) :** జాతరల ఉత్సవాలు తెలంగాణ సాంస్కృతిని ప్రతిబింబిస్తాయని, మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండి తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం నాడు పటాన్చెరు మండల పరిధిలోని పోచారం గ్రామంలోని మల్లన్న జాతరకు ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతరలు ఉత్సవాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తాయని, గ్రామాల్లో జరిగే ఉత్సవాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు ప్రజలంతా ఐక్యమత్యంగా కలిసి ఉంటారన్నారు. ఆ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భిక్షపతి, కిష్టయ్య, నాగభూషణం, మల్లేష్, సత్తయ్య, దేవరాజ్, రవి భద్రయ్య, నవీన్,మధు, ప్రవీణ్, జాతర నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి మొత్తం 52 దరఖాస్తులు

**● రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జనవరి 6 (జనంసాక్షి) :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్,జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలసి స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావానికి మొత్తం 52 దరఖస్తులు అందాయి అని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి పి.సౌమ్య,వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో తేలిన ఓటర్ల లెక్క



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జనవరి 6 (జనంసాక్షి) :** ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సోమవారం ఫైనల్ ఎలక్టోరోల్ ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. కామారెడ్డి జిల్లాలో మొత్తం 6,90,317 ఓటర్లు కాగా, ఇందులో 3,33,070 మంది పురుషులు, 3,57,215 మంది స్త్రీలు, 32 మంది ఇతరులు ఉన్నారని వివరించారు. నియోజక వర్గాల వారీగా వివరిస్తే జుక్కల్ (ఎస్సీ) నియోజకవర్గంలో మొత్తం 2,06402 ఓటర్లు ఉండగా వారిలో 101076 పురుషులు, 105316 స్త్రీలు ఉన్నారని తెలిపారు, ఎల్లారెడ్డి నియోజక వర్గంలో మొత్తం 2,25,858 ఓటర్లు ఉండగా వారిలో 108075 పురుషులు, 117781 స్త్రీలు ఉన్నారన్నారు, కామారెడ్డి నియోజక వర్గంలో 2,58,057 ఓటర్లు ఉండగా వారిలో 123919 పురుషులు, 1,34,118 స్త్రీలు ఉన్నారని తెలిపారు. అదేవిధంగా 600 మంది సర్వీస్ ఎలక్టర్స్ ఉన్నారని వివరించారు.

## కృత్రిమ గర్భాధారణతో మేలు జాతి సంతతి


**● డాక్టర్ ఈశ్వర్ రెడ్డి**



**కృష్ణ, జనవరి 6 (జనంసాక్షి) :** కృత్రిమ గర్భధారణతో మేలు జాతి పాడి సంతతి లభిస్తుందని డి వి ఎచ్ ఓ డాక్టర్ ఈశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామ శివారులో ఉన్న వాసవి నగర్ గ్రామంలో పశువైద్య శిబిరం, దూడల ప్రదర్శన నిర్వహించారి. శిబిరానికి ముఖ్యఅతిథిగా జిల్లా డివిహెచ్ఓ ఈశ్వర్ రెడ్డి పశు వైద్యాధికారి రమణ సిద్ధార్థ, వివిధ మండల డాక్టర్లు నరేందర్ ,శరత్, సురేష్ , డాక్టర్ రోహిత వెటర్నరీ అసిస్టెంట్ శశి కుమార్ గోపాలమిత్ర సూపర్వైజర్ ఉత్తేజ్ కుమార్ హిందూపూర్ వైఎస్ లింగప్ప, గోపాలమిత్ర హనుమంతరావు, రామకృష్ణ, నాగప్ప, గ్రామ రైతులు, పాల్గొన్నారు, జిల్లా జిల్లా పశు వైద్యాధికారి ఈశ్వర్ రెడ్డి, ఈసందర్భంగా మాట్లాడుతూ జిల్లా పశుగణ అభి వృద్ధి సంఘం ఆధ్వర్యంలో గర్భకోశ చూడు పరీక్షల శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది కృత్రిమ గర్భధారణ ద్వారా మేలు జాతి పశుసంతతి పొందవచ్చునని అన్నారు అలాగే కృత్రిమగర్భాధారణ ద్వారా పుట్టిన గేదె దూడలను ప్రదర్శించారు ఈ సందర్భంగా పాడి రైతులకు క్యాల్షియంటాని అందజేశారు.

## పారదర్శకతతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

**● ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్‌చెరు, జనవరి 6 (జనంసాక్షి) :** నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయాలన్న సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రవేశపెట్టారని, పూర్తి పారదర్శకతతో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో.. హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించనున్న ఇందిరమ్మ నమూనా గృహ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత స్థలం కలిగి ఉన్న నిరుపేదలకు ఇల్లు నిర్మించుకునేందుకు ఐదు లక్షల రూపాయల సహాయం అందించనున్నట్లు తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటింటి సర్వే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. మూడు విడతల్లో లబ్ధిదారుడికి నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ హౌసింగ్ పీడీ చలపతిరావు, ఎంపీడీవో యాదగిరి, డి ఈ రవీందర్, ఏఈ సత్యనారాయణ, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, విజిలెన్స్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పథకంపై ఆంక్షలు ఎత్తివేయండి



**ఖమ్మం, జనవరి 6 (జనంసాక్షి) :** అడ్డుగోడలు ఆంక్షలను పెట్టి అర్హులను ఇందిరమ్మ పథకం ద్వారా ఎంపిక చేయకపోతే ఆందోళన తప్పదని సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ హెచ్చరించారు. పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ షఫీ ఉల్లాల్‌కు మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ పథకం కింద ఐదు లక్షల లబ్ధిదారులు ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో నివాసం వుంటే వారి ప్రభుత్వం స్థలం రఘునాథ పాలెం మండల పరిధిలో వుందని పేరుతో అధికారులు వారిని ఎంపిక చేయడం లేదు అని ఆరోపించారు. ఖమ్మం అసెంబ్లీ పరిధిలో ఇందిరమ్మ ఐదు లక్షల లబ్దిదారులు ఎక్కడ నివాసం వున్నా వారికి అసెంబ్లీ పరిధిలో ఎక్కడ ప్రభుత్వ స్థలం వున్న అర్హులకు ఈ పథకం వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ పథకం లబ్ధిదారుల ఎంపిక వుండాలని, కానీ అక్కడ అక్కడ ఇందిరమ్మ కమిటీ సభ్యుల పేరుతో కొద్ది మంది రాజకీయాలకు అవకాశం ఇస్తున్నారు అని ఆరోపించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం వర్తింపు చేసి ఒకేసారి ఇల్లు కట్టుకోవడానికి ఐదు లక్షలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జబ్బర్, నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, మీరా సాహిబ్, భుక్యా శ్రీనివాసరావు, వజేనేపల్లి శ్రీనువాసురావు, ఉపేంద్ర, నాగులు మీరా తదితరులు పాల్గొన్నారు.

# సైనిక్ స్కూల్లో చేరితే ఉజ్వల భవిష్యత్తు

**● సైనిక స్కూల్ విద్యార్థి శ్రీపాల్ రెడ్డి**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి 6 (జనంసాక్షి) :** సైనిక్ స్కూల్లో చేరితే ఉజ్వల భవిష్యత్తు,దేశ సేవ చేసే భాగ్యం కలుగుతుందని సైనిక్ స్కూల్ విద్యార్థి జట్రం శ్రీపాల్ రెడ్డి తన అనుభవాలను విలేకరులతో పంచుకు న్నారు.తెలంగాణ రాష్ట్రం ఉమ్మడి పాలమూరు జిల్లా లోని మద్దూరు మండ లం లోని చెన్వెర్ గ్రామానికి చెందిన జట్రం సొంభూపల్ రెడ్డి శ్రీదేవి ల మొదటి కుమా రుడు ఒకటవ తరగతి నుండి 5 వ తరగతి వరకు పాల మూరు కేంద్రంలో విద్య అభ్యసించాడు.నేడు తమిళనాడులో రాష్ట్రంలో అమరావతినగర్ సైనిక పాఠశాలలో 7 వతరగతి చదువుతున్నట్లు విద్యార్థి జెట్రెం శ్రీ పాల్ రెడ్డి తెలిపారు సైనిక పాఠశాలలో చదివి దేశంలో కోసం సేవ చేస్తూ నా తల్లిదండ్రుల ఆశయం నేరా వేర్చుతాన్నారు తెలంగాణా లో చాలామంది. విద్యార్థులు సైనిక స్కూల్ లో అర్హత సాధించి దేశం కోసం సేవ చేయాలన్నారు సైనిక స్కూల్ దరఖాస్తు చివరి తేదీ జనవరి13వ తేదీ లోపు 2025 -26 సంవత్సరానికి గాను 6 వ తరగతి నుండి 9 వరకు విద్యార్థులు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని సూచించారు.సైనిక్ స్కూల్లో చేరి దేశానికి సేవ చేయాలని పిలుపనిచ్చారు.

# డ్యూటీ డాక్టర్ నిర్లక్ష్యంతో పసికందు మృతి

- వికారాబాద్ ఏరియా ఆసుపత్రిలో దారుణం
- బతికించాలని తండ్రి వేడుకున్నా కనికరించని డాక్టర్ అశోక్



**వికారాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 6 (జనంసాక్షి) :** మగ బిడ్డ పుట్టిన సంతోషం ఆ తల్లిదండ్రులకు ఎంతో సేపు నిలువలేదు. పురిట్లోనే కన్న బిడ్డ ఆ తల్లిదండ్రులు కళ్ళు ఎదుట కన్నుమూశాడు. తమ బిడ్డకు చికిత్స అందించి ప్రాణ బిక్ష పెట్టండని వేడుకున్నా ఆ డాక్టర్ కనికరించలేదు. గదిలో గొల్లం పెట్టుకొని గాఢ నిద్రలోకి జారిపోయాడు. పసి బాలుడికి ప్రాణం నిలపడానికి కిందిస్థాయి వైద్య సిబ్బంది చేసిన ప్రయత్నం ఫలించలేదు. డ్యూటీ డాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే పసి బాలుడి ప్రాణం గాలిలో కలిసిపోయింది. ఈ విషాదకర సంఘటన వికారాబాద్ జిల్లా ఏరియా ఆసుపత్రిలో సోమవారం జరిగింది. వికారాబాద్ జిల్లా నవాబ్ పేట మండలం మాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన స్వప్న ఈ నెల 4 తేదీన వికారాబాద్ ఏరియా ఆసుపత్రిలో పురుడు పోసుకోవడానికి చేరింది. సకాలంలో కాన్పు కాకపోవడంతో ఆమెకు డాక్టర్లు సిజరిన్ చేశారు. ఆమె పండంటి మగ బిడ్డ జన్మనిచ్చింది. తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉన్నట్లు వికారాబాద్ ఏరియా ఆసుపత్రి డాక్టర్లు ధ్రువీకరించారు. సోమవారం తెల్లవారుజామున స్వప్న బిడ్డకు ఎక్కిళ్ళు ప్రారంభమయ్యాయి. నర్సులకు విషయం తెలియగానే వారు స్పందించి ప్రాథమిక చికిత్స అందించారు. అయినా ఎక్కిళ్ళు అదుపులోకి రాలేదు. బాలుడు పరిస్థితి విషమిస్తున్న క్రమంలో వికారాబాద్ ఏరియా ఆసుపత్రిలో డ్యూటీలో ఉన్న డాక్టర్ అశోక్ కుమార్ ను సంప్రదించడానికి వైద్య ఆరోగ్య సిబ్బంది, బాలుడు తల్లిదండ్రులు తీవ్రంగా ప్రయత్నించారు. డ్యూటీ డాక్టర్ అశోక్ కుమార్ కు అనేకసార్లు ఫోన్ చేసిన స్పందించలేదు.గది తలుపులు తెరవలేదు. దీంతో సకాలంలో వైద్యం అందక ఆసుపత్రిలోనే సోమవారం తెల్లవారుజామున బాలుడు మృతి చెందాడు. డ్యూటీ డాక్టర్ వచ్చి చికిత్స అందించి ఉంటే తమ కొడుకు బతికేవాడని వారు ఆరోపించారు. రాత్రంతా డాక్టర్ల కోసం పిచ్చోడిలా వికారాబాద్ అంతా తిరిగినట్లు తెలియజేశారు. మహావీర్ ఆస్పత్రికి తరలించడానికి ప్రయత్నించానని, డ్యూటీ డాక్టర్ కు చెప్పకుండా పిల్లాడిని తల్లిదండ్రులకు అప్పగించడం కుదరదని డ్యూటీ నర్సులు తెలియజేశారని అన్నారు. తెల్లవారుజామున డ్యూటీ డాక్టర్ అశోక్ కుమార్ వచ్చి తమ కొడుకును పరీక్షించి పరిస్థితి సీరియస్‌గా ఉందని పిల్లోడిని తన గదికి ఎందుకు తీసుకు రాలేదని తమపై మండిపడ్డారని వారు ఆరోపించారు. కాగా తన కొడుకు మృతికి కారణమైన డాక్టర్ అశోక్ కుమార్ పై చర్య తీసుకోవాలని వారు వికారాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వికారాబాద్ సిఐ భీమ్ కుమార్ విచారణ జరిపి డాక్టర్ అశోక్ కుమార్ పై కేసు నమోదు చేశారు. డాక్టర్ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# భూమి కొనుగోలు విషయంలో మంత్రి పీఏకు సంబంధం లేదు

- భూమి పట్టాదారు సాయిని వెంకటేశ్వరరావు



**తుంగతుర్తి, జనవరి 6 (జనంసాక్షి) :** సూర్యాపేట్ జిల్లా తుంగతుర్తి మండలం, సింగారం తండాలోని భూమి లావాదేవీలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు డీ. సైదులు అక్రమాలకు పాల్పడ్డారంటూ చేసిన కొందరు సామాజిక మాధ్యమాల్లో చేసిన ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని భూమి యజమాని సాయిని వెంకటేశ్వర్‌రావు అన్నారు సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. ఈ వ్యవహారంలో సైదులు గానీ, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఎలాంటి సంబంధం లేదన్నారు. స్థానికులు కొందరు ఉద్దేశపూర్వకంగా తన భూమిని కబ్జా చేసే ప్రయత్నంలో భాగంగా, తన 16ఎకరాల భూమికి దగ్గరగా రాత్రికి రాత్రి అక్రమంగా కచ్చ రోడ్డు నిర్మించారని తెలిపారు. తాను కొత్తగూడెం జిల్లాకు చెందిన వాడినని ఈ భూమిని 2008లో కొనుగోలు చేశానని, అప్పటినుంచి తన స్వాధీనంలోనే ఉందన్నారు. కరోనా సమయంలో కొంతమంది కబ్జా చేసే ప్రయత్నం చేస్తే కేసులు కూడా పెట్టినట్లుగా గుర్తు చేశారు. 16 ఎకరాల భూమిలో గ్రామస్తులకు సంబంధించిన ఎలాంటి రోడ్డు గానీ, బాట గానీ లేదన్నారు. అవసరాలరీత్యా ఇటీవలే హైదరాబాద్‌కు చెందిన అశోక్, హరిప్రసాద్‌కు విక్రయించినట్లుగా తెలిపారు. దీనికి కొంతమొత్తం అడ్వాన్స్ రూపంలో కూడా తీసుకున్నానని తెలిపారు. కానీ ఉద్దేశపూర్వకంగా కొంత మంది ఈ భూమి లావాదేవీ విషయంలో వివాదం చేస్తున్నారు. ఆ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఎలాంటి సమాచారం లేకుండా బాటను నిర్మించుకున్నట్లుగా తెలిపారు. కమిషన్ల కోసం కొంతమంది వ్యక్తులు ఇలాంటి వివాదాలకు తెరలేపారు. రాత్రికి రాత్రే పెద్ద రోడ్డును అక్రమ నిర్మాణం మాజీ సర్పంచ్ కేతావత్ శంకర్ నాయక్ సమక్షంలోనే జరిగిందని వాపోయారు. కొనుగోలుదారులను భయాందోళనలకు గురి చేసేలా, భూమిని చదును చేసుకునే క్రమంలో గొడవకు దిగారని తెలిసింది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆయన వ్యక్తిగత సహాయకులు సైదులు పేర్లను ఉద్దేశపూర్వంగా తీసుకుని వివాదం చేస్తున్నారని ఆయన అన్నారు. వారితో నాకు. ఎలాంటి సంబంధం లేదని, సామరస్యంగానే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసేలా స్థానిక పోలీసులను ఆశ్రయించాం అని అన్నారు.

## చిన్నారులతో సరదాగా ఎమ్మెల్యే..



**తుంగతుర్తి, జనవరి 6 (జనంసాక్షి) :** తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులతో కలిసి ఎమ్మెల్యే మందుల సామేలు నేలపై కూర్చొని సోమవారం సరదాగా గడిపారు. ఈ మేరకు 12 లక్షల నిధుల వ్యయంతో అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి చిన్నారులతో ముచ్చడించి సందడి చేశారు. ఎమ్మెల్యే చిన్నారుల పౌష్టికాహారంతో పాటు చదువు ఏ విధంగా అందుతుందో వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులను తన పేరు ఏంటని అడగ్గా వారు మందుల సామేలు అని చెప్పడంతో ఎమ్మెల్యే చిరునవ్వులు చిందించారు. కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి. డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు. కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ. సిడిపిఓ శ్రీజ. ఎంపీడీవో సురేష్ కుమార్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న తో పాటు అంగన్వాడీ టీచర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడాకారులను అభినందించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ టౌన్, జనవరి 6 (జనంసాక్షి) :** ఇటీవల వివిధ రాష్ట్రాల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ , రగ్బీ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులను సోమవారం జిల్లా కార్యాలయంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించి మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరంలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో చాలామంది క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించడం మన జిల్లాకే ఎంతో గర్వకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నల్గొండ జిల్లా కార్యదర్శి దగ్గుపాటి విమల,బీసీ వెల్ఫేర్ ఆర్ సి ఓ స్వప్న, ప్రిన్సిపల్ సాగర్, సాఫ్ట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ములక నాగిరెడ్డి,ఒలంపిక్ అసోసియేషన్ ట్రెజరర్ బొమ్మపాల గిరిబాబు,రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పృధ్వీరాజ్,కోచ్ దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో విడుదల చేసేదాకా పోరాటం ఆగదు



**నల్లగొండ టౌన్, జనవరి 6 (జనంసాక్షి) :** సివిల్ సప్లై హమాలి కార్మికుల పెరిగిన హమాలి రేట్ల జీఓ విడుదల చేసేదాకా పోరాటం ఆపేదిలేదని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి, సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సివిల్ సప్లై కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే హమాలి రేట్ల పెరుగుదల విషయంలో సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారులు నిర్లక్ష్య వైఖరి ఆలంబిస్తున్నారని ఆరోపించారు. అక్టోబర్లో అగ్రిమెంట్ జరిగినప్పటికీ జీఓ విడుదల చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని అన్నారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలి రేట్లు పెరగడం లేదని అయినప్పటికీ సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారులు ఇస్తానన్న రేట్ల ప్రకారమే చేస్తామని అంగీకరించామని అన్నారు. ఒప్పుకున్న రేట్ల జీవో కూడా విడుదల చేయకుండా ఎందుకు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని ప్రశ్నించారు. అగ్రిమెంట్ కాలపరిమితి ముగిసి సంవత్సరం దాటిన ఇంకా రేపు మాపు అంటూ కాలం గడుపుతున్నారని ఆరోపించారు. కార్మికులు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ధర్నా చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఈలా త్రిపాఠికి మెమోరాండం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హామాలిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దోనకొండ వెంకటేశ్వర్లు , జిల్లా నాయకులు శ్రీనివాస్, భద్రయ్య, ఆంజనేయులు,నాగరాజు, వెంకటయ్య, లింగయ్య, లింగస్వామి, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో పోటీలలో గాంధీజీ విద్యార్థుల ప్రభంజనం



**చండూరు, జనవరి 6 (జనంసాక్షి) :** చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లా టైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొని, ఉత్తమ ప్రతిభ కనబర్చి ఏం డి రేయాన్ 8 వ తరగతి బంగారు పతకం, ఎన్.మధుశ్రీ 7వ తరగతి రజిత పతకం మరియు బి.అనన్య కాంస్య పతకాలను సాధించి తమ సత్తా చాటారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా లోని వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు సుమారుగా 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు చండూర్ ఎస్సై నార్సింగ్ వెంకన్న గౌడ్ శాలువాలు కప్పి, మెడల్స్ ను అందచేసి అభినందించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్యార్థులు రాష్ట్ర స్థాయి, జాతీయ, అంతర్జాతీయ వేదికలపై ఇదే స్ఫూర్తితో విజయాలు సాధించి పాఠశాలకు,అధ్యాపకులకు,తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆత్మరక్షణ కోసం,శారీరక దృఢత్వం కోసం టైక్వాండో విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుందని, మా పాఠశాలలో విద్యార్థులకు అన్ని రంగాల్లో నైపుణ్యం పెంచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని,వారిలో ఆత్మస్థైర్యం పెంచడానికి వివిధ వేదికలపై జరిగే కార్యక్రమాల్లో వారిని పంపడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న,ప్రిన్సిపల్స్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక,కందుల కృష్ణయ్య, గణేష్, కోచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంబలి రాములుపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి



**మక్తల్, జనవరి 6 (జనంసాక్షి) :** దళితుడు కంబలి రాములుపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఉపాధ్యాయ సంఘాలుగా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్, యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, పోలీసు వైఖరిని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్, యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మక్తల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యచంద్ర, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు హైమావతి, వేణుగోపాల తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణ



**టేకులపల్లి, జనవరి 6 (జనంసాక్షి) :** సింగరేణి ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో జి.యం కృష్ణయ్య మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో ఉపరితల గనుల పరిసర ప్రాంతల యువకులకు,భూనిర్వసితులకు, వారి పిల్లలకు వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ గా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ దరఖాస్తుకై కనీస అర్హతలు: 1)10 వ తరగతి ఉత్తీర్ణులై 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలి. 2)హెవీ గూడ్స్ వెహికల్ లైసెన్స్ నందు 3సం.లు అనుభవం కలిగి ఉండాలి.ఆసక్తి గల నిరుద్యోగ యువకులు ఇల్లందు ఏరియాలోని యం.వి.టి. కార్యాలయంలో సంబంధించిన పత్రాల జిరాక్స్ లు (విద్యఅర్హత, కుల ధృవీకరణ పత్రం, వయసు నిర్ధారణ, చిరునామా, హెవీ మోటార్ లైసెన్సు)జోడించి 15.01.2025 లోపు ధరఖాస్తులు అందజేయాలని తెలిపారు.

## పోడు భూముల్లో బోర్లు వేయుటకు అనుమతి ఇవ్వండి


**చంద్రుగొండ, జనవరి 6 (జనంసాక్షి) :** చంద్రుగొండ మండలంలో పోడు భూముల్లో బోర్లు వేయుటకు అనుమతి ఇచ్చే విధంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఫారెస్ట్ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్లో చంద్రుగొండ మండల పోడు భూముల రైతులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఐటీడీఏ పీవో మాకు బోర్లు మంజూరు చేశారు కానీ చంద్రుగొండ మండల ఫారెస్ట్ అధికారులు బోర్లు వేయడానికి అనుమతి ఇవ్వటం లేదని ఈ విషయంలో కలెక్టర్ దృష్టి సారిస్తే తాము ఆ భూముల్లో మునగ సాగు చేయటానికి సుముఖంగా ఉన్నట్లు తెలిపారు. సాంక్షన్ లెటర్ లో మిగతా మండలాలు ఉన్న చంద్రుగొండ మండలం లేకపోవడంతో అధికారులు తమకు బోర్లు మంజూరైనా బోర్లు వేసుకునే విషయంలో అనుమతి ఇవ్వడం లేదని తమ గోడు వెళ్ళబోసుకున్నారు. బోర్లు వేసుకోవడానికి అనుమతిస్తే తమ సొంత ఖర్చులతో బోర్లు వేసుకుంటామని ఆ పోడు భూముల్లో మునగ సాగు చేసుకుంటామని తెలిపారు. వినతి పత్రాన్ని అందజేసిన వారిలో భూక్య హర్జ, ఇస్లావత్ వెంకన్న, భూక్య రమేష్ తదితరులు ఉన్నారు.

## పీసా చట్టానికి విరుద్ధంగా ఉన్న ఇందిరమ్మ కమిటీలు రద్దు చేయాలి



**ఇల్లందు, జనవరి 6 (జనంసాక్షి) :** ఏజెన్సీలో పీసా చట్టం నిబంధనలకు విరుద్ధంగా పాలకులు ఏర్పరిచిన ఇందిరమ్మ కమిటీలు రద్దు చెయ్యాలని కోరుతూ ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర కన్వీనర్‌లు, ఖమ్మం జిల్లా కన్వీనర్‌ల ఆధ్వర్యంలో తేది 6, జనవరి, 2025న ఖమ్మం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్‌లో పాల్గొని జిల్లా జాయింట్ కలెక్టర్ గారికి కలిసి విషయం తెలుపుతూ అట్టి దరఖాస్తును వారికి అందించడం జరిగింది. దానికి వారు సానుకూలంగా స్పందించి అట్టి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి చెరవేస్తామన్నారు. ఈ సందర్భంలో ముక్తి రాజు, కొడెం వెంకటేశ్వర్లు , తుడుందెబ్బ రాష్ట్ర కన్వీనర్లు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో డా. అంబేద్కర్ షెడ్యూల్ ప్రాంతాల్లోని గిరిజనుల కోసం ప్రత్యేక చట్టాలు రూపొందించారన్నారు. పాలక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనాదిగా అట్టి చట్టాలు అమలులో పూర్తిగా విఫలం అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ పోదెం రాంమూర్తి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ మోకాళ్ళ సతీష్ ,ఖమ్మం జిల్లా కన్వీనర్ తాటి పాపారావు, ఖమ్మం జిల్లా కన్వీనర్ ఈసాల వెంకటేశ్వర్లు, సింగరేణి మండల కన్వీనర్ పల్సం భద్రం, సింగరేణి మండల కన్వీనర్ మూతి కోటేశ్వరరావు, తుడుందెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి తాటి మధు (లా స్టూడెంట్), తుడుందెబ్బ ఇల్లందు మండల అధ్యక్షులు గుమ్మడి రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల ఇండోర్ స్టేడియాన్ని కాలుష్యపు కోరల నుండి రక్షణ కల్పించండి



**గద్వాల నడిగడ్డ, జనవరి 6 (జనంసాక్షి) :** గద్వాల ఇండోర్ స్టేడియంను కాలుష్య కోరల నుండి కాపాడాలని సీనియర్ సిటిజన్స్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు సోమవారము జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. గద్వాల పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల సమీపము నందు క్రీడాకారుల కోసమై ఇండోర్ స్టేడియము అను ఒకే ఒక్క స్టేడియము కలదనీ, ఇది ఆటలకు, నడకకు, ఆరోగ్యానికి కేంద్రంగా ఉన్నదనీ, గద్వాల సంస్థానాదీషులు దానంగా ఇచ్చిన ఈ స్టేడియం చాలా సంవత్సరాల వరకు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆధీనంలో ఉండేదనీ, నూతన జిల్లా ఏర్పడిన తర్వాత దానిని ఆ పాఠశాల నుండి వేరుచేసి ఇండోర్ స్టేడియంగా మార్చి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధీనంలోకి తీసుకరావడం జరిగిందనీ, ఈ స్టేడియం నందు రోజు ఎంతోమంది క్రీడాకారులు ముఖ్యంగా క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, టెన్నిస్, త్వాయ్ క్వాండో, కుంగ్ ఫు ఇలా ఎన్నో రకాల ఈవెంట్స్‌కు కేంద్రంగా మారిందన్నారు. నేడు గద్వాల పట్టణం దుమ్ము, ధూళి, చెడు కంపుకు నిలయంగా మారిన పరిస్థితిలో పరిశుభ్రమైన గాలిని పీల్చుకొనుటకు ఈ ఒక్క స్టేడియం మాత్రమే గద్వాలలో మిగిలి ఉందనీ,గద్వాల సంస్థానాధిపతులు దానంగా ఇచ్చిన నేటి ఇండోర్ స్టేడియంను ప్రారంభంలో ప్రస్తుత గద్వాల శాసన సభ్యులు కొంత చొరవ తీసుకొని మట్టితో చదును చేయించడం జరిగిందనీ, కాని ప్రస్తుతం ఈ స్టేడియంలోని క్రీడాకారులు పరిశుభ్రమైన గాలి పీల్చుకోవడానికి నోచుకోవడం లేదనీ, దీనికి కారణం ఈ స్టేడియం ప్రక్కనే అనంత ఫంక్షన్ హాల్ నుంచి వచ్చే ఒక వ్యర్థ పదార్థాల వాసన ఇండోర్ స్టేడియంలో కలుషితం చేస్తున్నాయని, అదేగాక అనంత ఫంక్షన్ హాల్ పక్కల ఉన్న కొత్త బావిని కూడా అక్రమాలకు గురైందని రాజులనాటి బావిని స్వాధీన పరుచుకుని క్రీడలకు ఉపయోగకరంగా అబ్బాయిలకు, అమ్మాయిలకు ప్రత్యేక వాష్ రూములను ఏర్పాటు చేసి పురాతనమైన బావి కబ్జాకు గురి కాకుండా చూడాలని క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ సిటిజన్ నాయకులు కలెక్టర్ ఫిర్యాదు చేసినట్లు రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు శంకర ప్రభాకర్ సీనియర్ సిటిజన్ ఫోరం జిల్లా అధ్యక్షులు కె. మోహన్ రావు లు తెలిపారు.

# డిండి ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం

- జిల్లా మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన సిపిఐ ప్రతినిధి బృందం



**దేవరకొండ, జనవరి 6 (జనంసాక్షి) :** ఫ్లోరైడ్‌తో జీవచ్ఛవాలుగా కరువు ఎడారితో ఉన్న మునుగోడు దేవరకొండ నియోజకవర్గం సాగు,తాగునీరు అందించే దిండి ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ 1800 కోట్లు కేటాయించి ఏదుల నుండి నీరు తీసుకొనుటకు ఆమోదం తెలిపినందుకు సిపిఐ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి లను సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, మాజీ శాసనసభ్యులు వి యాదగిరిరావులు నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీరారెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలునాయకుతో కలిసి ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరువు ఫ్లోరైడ్ తో సతమతమవుతున్న దేవరకొండ మునుగోడు నియోజకవర్గాలకు సాగు తాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం కోసం దశాబ్దాలుగా సిపిఐ పార్టీ అనేక ప్రజా ఉద్యమాలు, పోరాటాలు, పాదయాత్రలు నిర్వహించడం జరిగిందన్నారు. ఫ్లోరైడ్ శాశ్వత పరిష్కారానికి సాగునీరు ఏకైక మార్గమని తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత కెసిఆర్ 10 సంవత్సరాల కాలంలో దిండి ఎత్తిపోతల పథకానికి ఎక్కడి నుండి నీరు తీసుకోవాలని స్పష్టత లేకపోవడంతో ప్రాజెక్టు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టు ఎస్ఎల్బీసీ డిండి ఎత్తిపోతల పథకం మీద ప్రత్యేక. శ్రద్ధ పెట్టినందుకు సిపిఐ పార్టీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# కాంగ్రెస్ పాలనలోనే రోడ్లకు మహర్దశ

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**25 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణనికి శంకుస్థాపన**

**భీమదేవరపల్లి, జనవరి06 (జనంసాక్షి)**



భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో కొత్తకొండ నుంచి అంతక్కపేట వరకు 25 కోట్లతో సింగిల్ లైన్ డబుల్ లైన్ గా రోడ్డు మార్చడానికి సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. డబుల్ రోడ్డు తరువాత రోడ్డు కి ఇరువైపులా ప్లాంటేషన్ చేయాలి.ఇబ్బందులున్నా ఏడాది గడిచింది.ఏడాది మరింత కష్టపడి అన్ని సమస్యలు పరిష్కారం చేస్తానన్నారు. పది నెలల్లో ఈ రోడ్డును పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట గ్రంథాలయం చైర్మన్ లింగమూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్, కొత్తకొండ దేవస్థానం మాజీ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు, మాజీ ఎంపీపీ అశోక్,ముఖర్జీ పిడిశెట్టి కనకయ్య, డాక్టర్ ఎదులపురం తిరుపతి,

మాజీ ఎంపిటిసి యాటపోలు రాజమణి, శ్రీనివాస్, కొత్తకొండ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముఖ్య నేతలు అధికారులు పాల్గొన్నారు.

# టీజీఆర్ఎస్ఏ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**హైదరాబాద్, జనవరి 6 (జనంసాక్షి)**



తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్(టీజీఆర్ఎస్ఏ) రెవెన్యూ శాఖ ప్రధాన కార్యాలయమైన సీసీఎల్ఏలో పాగ వేసింది. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతంలో భాగంగా టీజీఆర్ఎస్ఏ నిర్మాణం జరుగుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా సోమవారం సీసీఎల్ఏ యూనిట్ టీజీఆర్ఎస్ఏ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీజీఆర్ఎస్ఏ గౌరవ అధ్యక్షులు, తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం సమక్షంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా ఆర్.రాంబాబు, అసోసియేట్ అధ్యక్షులుగా కె.శ్రీనివాసులు, కె.రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులుగా ఏ.వెంకటేశ్వర్లు, గులాం ఫరూఖ్ అలీ, ఎం.వెంకటేశం, ఎం.స్వాతి, ప్రధాన కార్యదర్శిగా డీవీఎస్ఎస్ కృష్ణ చైతన్య, కోశాధికారిగా ఎం.పల్లవి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎస్వీ సుమిత్ర, డి.సందీప్, స్పోర్ట్స్ సెక్రటరీగా యశ్వంత్, కల్చరల్ సెక్రటరీగా విద్యా దీప్తి, జాయింట్ సెక్రటరీలుగా ఆర్.సురేశ్, కె.వినయ్‌కుమార్, వినీత, ఎండీ నబి, ఎస్.రమేష్, ఎగ్జిక్యూటీవ్ మెంబర్లుగా బి.ఉమామహేశ్వర్, సీహెచ్.ఉషారాణి, ఎండీ ఇక్రముద్దీన్, డి.సాయినాథ్, అక్బర్ తాబ్రెజ్, దివ్య, ఎండీ అహ్మద్ షరీఫ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**రాష్ట్ర కమిటీలో సీసీఎల్ఏ ప్రతినిధులు**

టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర కమిటీలోనూ సీసీఎల్ఏకు సముచిత స్థానాన్ని కల్పించడం జరిగింది. అసోసియేట్ ప్రెసిడెంట్‌గా డి.శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా కె.మంజుల, కార్యదర్శులుగా ఎం.సంతోష్‌లాల్, ఎం.సాయికృష్ణ, జాయింట్ సెక్రటరీగా పి.సురేష్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మీర్ ముర్తూజ అలీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

# రోబోటిక్ నీ-రీప్లేస్మెంట్ సర్జరీతో అధిక ప్రయోజనాలు

**సాధారణ శస్త్రచికిత్స కంటే ఎంతో సురక్షితం**

**త్వరగా కోలుకునేందుకు అవకాశం**

**ఫిజియోథెరపీ చేయడం చాలా సులువు : డాక్టర్ సునీల్ దాచేపల్లి**

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి)**



:రోబోటిక్ నీ-రీప్లేస్మెంట్ సర్జరీతో అధిక ప్రయోజనాలు ఉంటాయని హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ సీనియర్ ఆర్థోపెడిక్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ అండ్ కీ హోల్ సర్జన్ డాక్టర్ సునీల్ దాచేపల్లి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జాజు హోటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రోబోటిక్ నీ-రీప్లేస్మెంట్ సర్జరీ వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు.తాను గాంధీ మెడికల్ కాలేజీలో విద్యను అభ్యసించిన అనంతరం పదేళ్ల పాటు లండన్ లో అత్యాధునిక పద్ధతులు ద్వారా ట్రైనింగ్ పొందినట్లు తెలిపారు.ఇప్పటి వరకు తాను అన్ని రకాల ఆపరేషన్స్ కలిపి 18 వేలకు పైగా చేయడం జరిగిందని, వీటిలో 500కు పైగా రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జరీలు చేయటం జరిగిందన్నారు.నేడు మోకాళ్ళ అరుగుదలకు పలు రకాల చికిత్సలు అందుబాటులోకి వచ్చాయన్నారు.మోకాళ్ళ అరుగుదలలో మొదటి రెండు స్టేజీలలో ఇంజక్షన్లు తీసుకోవచ్చు కానీ ఆఖరి 2 స్టేజీలలో శస్త్ర చికిత్స మాత్రమే పనిచేస్తుందన్నారు.ఆ స్టేజీలలో అప్పటికే గుజ్జు మొత్తం పోయి ఇంకా కొత్త గుజ్జు రావటం జరగదన్నారు.రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ అనేది కొత్త శస్త్ర చికిత్స అని, దానిలో వేసే పరికరాలలో చాలా రకాలు ఉంటాయన్నారు. చేతులతో చేసే సర్జరీలలో కొన్ని సార్లు యాంగిల్స్ లో తేడా రావచ్చని,అదే రోబోతో చేస్తే కచ్చితమైన కట్టింగ్ విధానం బాగుంటుందన్నారు.రోబోటిక్ సహాయంతో మోకాళ్ల మార్పిడి చేస్తే ఎక్కువ రోజుల మన్నిక వస్తుందని, తాము చేసే పరికరం ఆక్సినియం అని తెలిపారు.ఇది ప్రపంచంలోనే బెస్ట్ ఇంప్లాంట్ మెటీరియల్ అని తెలిపారు.దీనితో ఎక్కువ రోజుల మన్నికతో పాటు జీవితకాలంలో మరొక శస్త్ర చికిత్స చేయకుండా ఉపయోగపడుతుందన్నారు. లేటెస్ట్ పరికరం, ఆధునిక టెక్నాలజీతో సర్జరీలు చేస్తున్నామని, పేషెంట్స్ కూడా చాలా హ్యాపీగా ఉన్నట్లు తెలిపారు.నొప్పి తక్కువగా ఉండటంతో పాటు కటింగ్ చాలా

చిన్నదిగా ఉంటుందని తెలిపారు.దీనివలన పేషెంట్లు త్వరగా కోలుకుంటారని పేర్కొన్నారు.సర్జరీ అనంతరం మోకాలు మూమెంట్ మొదటగా ఇస్తామని, దీంతో ఫిజియోథెరపీ చేయడం చాలా సులువు అవుతుందన్నారు.ఈ పద్ధతిలో చికిత్స పొందిన జిల్లా కేంద్రానికి చెందిన శంకరమూర్తి, సంజీవరావు తమకు అందించిన వైద్య సేవలను తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్లు పరమేష్, లింగా, అసిస్టెంట్ మేనేజర్లు రవితేజ, రామ్ ప్రకాష్ పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**కొండమల్లేపల్లి, జనవరి 6 (జనంసాక్షి) :**



క్రీడలు మానసిక ఉల్లాసం పెంపొందించడమే కాక యువకుల మధ్య స్నేహానురాగాలు, గౌరవాన్ని పెంచుతాయని ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి అన్నారు.సోమవారం మండల కేంద్రంలో దోనియాల గ్రామంలో సంక్రాంతి సందర్భంగా దోనియాల యూత్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచి స్నేహపూర్వకంగా ఆడుకోవాలని గెలిచినవారు ఓడిన వారిని హేళన చేయకుండా స్నేహ పూర్వకంగా క్రీడా స్ఫూర్తితో మెలగాలన్నారు.క్రీడా నిర్వాహకులు క్రీడాకారులకు సహకరించాలని సూచించారు. టోర్నమెంట్ లో గెలుపొందిన క్రీడాకారులకు ప్రథమ బహుమతి దాత విప్పులపల్లి జితేందర్ యాదవ్ 50 వేలు, ద్వితీయ బహుమతి దాత మేరెడ్డి సందీప్ రెడ్డి 30 వేలు, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ దాత ఇస్లావత్ అభిషేక్ నాయక్ 15 వేలు ఇవ్వడం సంతోషకరమని దాతలకు అభినందించారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో అమృతా రెడ్డి, రమేష్ యాదవ్, లింగయ్య, గణేష్, మురళి, యాదగిరి యాదవ్, యాదయ్య యాదవ్ శ్రీను యాదవ్, రవి, నవీన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఎస్టీ కార్పొరేషన్ రుణాలు విడుదల చేయాలి

**కలెక్టర్ కార్యాలయం ముందు గిరిజనుల ధర్నా**

**వనపర్తి,జనవరి06 (జనంసాక్షి)**



పెండింగ్ లో ఉన్న ఎస్టీ కార్పొరేషన్ రుణాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ గిరిజన సంఘము ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం. బాల్య నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన కార్పొరేషన్ ద్వారా 2020- 24 వరకు 161 మంది గిరిజన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం నాలుగు సంవత్సరాల నుండి గిరిజన కార్పొరేషన్ రుణాలు ఇవ్వకుండా కాలయాపన చేయడం జరిగిందని విమర్శించారు. మిగతా కార్పొరేషన్ ల రుణాలు విడుదల చేశారని, కానీ ఎస్టీ కార్పొరేషన్ మాత్రం సంవత్సరాల నుండి ఎంపికైన లబ్ధిదారులకు నేటి వరకు కూడా ఎస్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వలేదని, ఎన్నోసార్లు జిల్లా కలెక్టర్ కు సంఘం తరఫున వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ స్పందించకపోవడంతో ఎంపికైన లబ్ధిదారులు వనపర్తి జిల్లా కేంద్రానికి తరలివచ్చి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగిందన్నారు .ఇప్పటికైనా ప్రభుత్వం గిరిజన కార్పొరేషన్ కింద ఎంపికైన లబ్ధిదారులకు రుణాలు విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు .ఎంపికైన లబ్ధిదారులతో సంబంధిత జిల్లా అధికారికి సమస్యలపై నిలదీస్తూ వనపర్తి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్ గిరిజన లబ్ధిదారులు కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాబు నాయక్, భాష నాయక్, గిరిజన సంఘం జిల్లా నాయకులు శంకర్ నాయక్, గిరిజన నాయకురాలు నీలమ్మ, శాంతమ్మ, హేమనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

**శేరిలింగంపల్లి, జనవరి 06 (జనంసాక్షి)**



: శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నిలబెట్టడం ద్వారా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర ప్రజాపద్దల కమిటీ చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ధీమాను వ్యక్తం చేశారు. ఈ మేరకు కొండాపూర్ డివిజన్ పరిధి గఫూర్ నగర్ కాలనీ జంక్షన్ నుండి దుర్గం చెరువు వరకు, సైబర్ హిల్స్ నుండి యూరో కిడ్స్ స్కూల్(వయా జనార్ధన్ హిల్స్) వరకు 25.41 కోట్ల రూపాయల ప్రభుత్వ నిధుల అంచనా వ్యయంతో చేపట్టబోయే నాలాల విస్తరణ పనులను సోమవారం ఎస్ఎన్డిపి విభాగం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైబర్ హిల్స్ నుండి వయా జనార్దన్ హిల్స్ యూరో కిడ్స్ స్కూల్ వరకు 13.86 కోట్ల రూపాయల నిధులతో నాలా విస్తరణ పనులను, గఫూర్ నగర్ జంక్షన్ నుండి దుర్గం చెరువు వరకు 11.55 కోట్ల రూపాయల నిధులను వినియోగించి నాలాల విస్తరణ పనులు చేపట్టడంలో భాగంగా ఆర్ సి సి బాక్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. మొత్తానికి 25.41 లక్షల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నాలాల విస్తరణ పనులను చేపట్టి పూర్తి చేయడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్డిపి విభాగం ఈఈ సత్యనారాయణ, డిఇ శశిధర్, ఏఇ వెంకటేష్, జిహెచ్ఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ లయన్ జోన్ చైర్మెన్ గా లయన్ కొండా విజయ్ కుమార్

**శేరిలింగంపల్లి, జనవరి 06 (జనంసాక్షి)**




: లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ జోన్ ఉత్త చైర్మన్ గా చందానగర్ ప్రాంతానికి చెందిన కొండా విజయ్ కుమార్ సోమవారం ఎంపికయ్యారు. లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ గా గత ఆరు నెలల క్రితం బాధ్యతలను స్వీకరించిన కొండా విజయ్ తన జోన్ పరిధిలోని ప్రతి లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ను సేవారంగం వైపు ఉధృతంగా మలించడంతోపాటు లయన్స్ క్లబ్ ప్రతినిధులను ఎన్నో సేవా కార్యక్రమాలలో భాగస్వాములను చేస్తూ లయన్స్ క్లబ్ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేయడం జరిగిందని లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ కర్ణాకర్ గౌడ్ తెలిపారు. లయన్స్ క్లబ్ అభివృద్ధి విషయంలో జోనల్ చైర్మన్ కొండ విజయకుమార్ కృషిని గుర్తిస్తూ ఆయనకు ఈ అవార్డును అందజేయడం జరిగిందని వివరించారు. ఈ క్రమంలో లయన్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు చేతుల మీదుగా కొండా విజయ్ కుమార్ ఉత్తమ లయన్ జోన్ చైర్మన్ అవార్డులు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో ప్రజలకు వీలైనంత మేర హితోదికంగా సేవలందిస్తూ సమాజ ఎదుగుదలకు తన వంతు కృషిని నిర్వహించడమే తన ప్రధాన ఆశయమన్నారు. ఉత్తమ లయన్ జోన్ చైర్మన్ అవార్డు వచ్చినందుకు సంతోషంగా ఉందని, అయితే అవార్డులు తన బాధ్యతను మరింతగా పెంచడానికి దోహదపడతాయని తెలియజేశారు.

# రైతులను 'భరోసా' పేరుతో దగా చేసిన రేవంత్ సర్కార్

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మంథని, (జనంసాక్షి)**



ఏడాది పాలనలో ఇచ్చిన ఏ ఒక్క మాటను నిలబెట్టుకోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనాడు రైతుభరోసా పేరుతో మరోసారి రైతులను దగా చేశాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రైతుభరోసాపై స్పష్టత ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపులో బాగంగా సోమవారం మంథని మండలం ఎగ్లాస్‌పూర్ గ్రామ శివారులోని ఓ రైతు పంట పొలంలో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ పత్రాలను స్థానిక నాయకులు, రైతులతో కలిసి ఆయన బురదలో పాతర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో రైతుభరోసా పేరుతో ప్రతి రైతుకు ఎకరాకు రూ.15 వేలు ఇస్తామంటూ హామీ ఇచ్చి ఏడాది తర్వాత రైతుభరోసా కింద రూ.12 వేలు మాత్రమే ఇస్తామంటూ ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. జనవరి 26 వరకు ఇచ్చిన హామీ వరకు రైతుభరోసా కింద రూ.1 5వేలతో వస్తేనే ప్రజలు ఆహ్వానిస్తారని, రూ.12 వేలతో వస్తే ప్రజల తగిన గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు.

# కరీంనగర్ జిల్లా తుది ఓటర్ జాబితా విడుదల

**కరీంనగర్ బ్యూరో, జనవరి 06 (జనం సాక్షి) :**



కరీంనగర్ జిల్లాలో 10 లక్షల 82 వేల 751 మంది ఓటర్ల వివరాలతో తుది ఓటర్ జాబితా విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ జిల్లా పరిధిలో గల 26 కరీంనగర్, 27 చొప్పదండి (ఎస్ సి), 30 - మానకొండూర్ (ఎస్ సి) 31హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 2025 జనవరి 1, నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రజల వివరాలతో తుది ఓటర్ జాబితా విడుదల చేశామని,
26 కరీంనగర్ నియోజకవర్గం లో మొత్తం 3,68,166 మంది ఓటర్లు, 27చొప్పదండి (ఎస్ సి) నియోజకవర్గం లో మొత్తం 2,35,849 మంది ఓటర్లు, 30మానకొండూర్ (ఎస్ సి) నియోజకవర్గం లో మొత్తం 2,26,385 మంది ఓటర్లు, 31హుజురాబాద్ నియోజకవర్గం లో మొత్తం 2,52,351 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. మన జిల్లాలో మొత్తం 5,30,337 మంది పురుషులు, 5,52,353 మంది స్త్రీలు, 61 మంది ఇతరులు ఓటర్లుగా ఉన్నారని, మరో 584 పురుషులు, 30 మహిళలు సర్వీస్ ఓటర్లుగా ఉన్నారని తెలిపారు.

# ప్రజా పాలన డిక్లరేషన్, రైతు భరోసా, కాపీలతో శవయాత్ర



**నర్సాపూర్,డిసెంబర్6(జనం సాక్షి)**

ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని రైతు భరోసా పథకం అమలు చేయడంలో విఫలం అయిందని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు,సోమవారం నర్సాపూర్ పట్టణంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను మోసం చేయడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ఎమ్మెల్యే సునీత రెడ్డి తోపాటు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నర్సాపూర్ అంబేద్కర్ చౌరస్తా వరకు సాగి చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకులు మానవహారంగా ఏర్పడి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఆరు గ్యారెంటీల డిక్లరేషన్ కాపీని గ్యారంటీ కార్డులను శవయాత్ర నిర్వహించి గొయ్యి తీసి బొంద పెట్టారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులూ సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నహిముద్దీన్, రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి, చంద్ర గౌడ్, సత్యం గౌడ్, మన్సూర్ , మాజీ జెడ్పిటిసి బాబ్యా నాయక్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి



**రాయికోడు, జనవరి 6, (జనం సాక్షి)**

మండల కేంద్రమైన రాయికోడులోని ఆదర్శ పాఠశాలలో 2025, 26 విద్యా సంవత్సరం కొరకు అర్హత గల విద్యార్ధిని, విద్యార్థులు దరకాస్తూ చేసుకోవాలని ప్రిన్సిపల్ రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరవ తరగతిలో 100 సీట్లు ఉన్నట్లు చెప్పారు. ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని ఆయన తెలిపారు. జనవరి 6 నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఓసి విద్యార్థులకు 200 రూపాయలు రుసుము, బిసి, ఎస్ సి, ఎస్ టి, పి హెచ్ సి, మరియు ఇ డబ్ల్యూ ఎస్ విద్యార్థులకు 125 రూపాయల ఫీజును చెల్లించాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఏప్రిల్ 13వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆరో తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7 నుండి పదో తరగతి వరకు విద్యార్థులకు మధ్యాహ్నం రెండు గంటల నుండి 4 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఊరచెరువు అభివృద్ధికి ప్రభుత్వపరంగా అనుమతులు ఇవ్వండి



- తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన రోటరీ బృందం

**బూర్గంపహాడ్, జనవరి 6 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధి నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో ఊరచెరువును రూ.30లక్షలతో అభివృద్ధి చేయాలని, మినీట్యాంక్ గా రూపొందించాలని సంకల్పించినట్లు రోటరీ క్లబ్ తాజా మాజీ గవర్నర్ బూసిరెడ్డి శంకర్రెడ్డి అన్నారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ముజాహిద్ ను కలిసి ప్రభుత్వపరంగా అన్ని అనుమతులు కల్పించాలని వినతిపత్రం అందించారు. రోటరీక్లబ్ ఆఫ్ గ్లోబల్ విజార్డ్స్ హైదరాబాద్, ఐటీసీ ఇన్ భద్ర సారపాక రోటరీక్లబ్లకు గవర్నర్గా అనుమతులు మంజూరు చేశారని, అందులో భాగంగానే కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందించి క్లబ్ కు అవసరమైన అనుమతులు పంచాయతీ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ మంజూరు తదితర ప్రభుత్వ అనుమతులు పూర్తిచేసి ఇవ్వాలని ఆ వినతిలో తహశీల్దార్ ను కోరారు. ప్రభుత్వ అనుమతులు రాగానే ఊరచెరువు అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని, మార్చిలోగా పనులు పూర్తిచేస్తామని తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో రోటరీక్లబ్ ఆఫ్ గ్లోబల్ విసార్డ్స్ అధ్యక్షులు రొటేరియన్ నంబూరి వెంకటరాజు, ప్రాజెక్టు కాంట్రాక్టు రొటేరియన్ సురేన్ పోరూరి లు ఉన్నారు.

# తుంగతుర్తి వెనుకబడలేదు..వెనుకకు నెట్టేశారు..

- 1300కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి
- శాసనసభ్యులు మందుల సామేలు

**తుంగతుర్తి, జనవరి 6 (జనంసాక్షి) :** తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడలేదని గత టీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గాన్ని వెనుకకు నెట్టేశారని స్థానిక శాసన సభ్యులు మందుల సామేలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో 12 లక్షల నిధులతో నిర్మించనున్న అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. తాను ఈ ప్రాంత బిడ్డనని ఈ ప్రాంతంపై పూర్తి అవగాహన ఉందన్నారు. అందుకే తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన సంవత్సర కాలంలో 1300 కోట్ల రూపాయలు నియోజకవర్గ అభివృద్ధికి ఖర్చు చేశానని అన్నారు. తాను అన్నారం గ్రామ అభివృద్ధికి 40 లక్షలు నిధులు కేటాయించానని రాబోయే సంవత్సర కాలంలో మరొక అరవై లక్షల నిధులు కేటాయించి కోటి రూపాయల నిధులతో గ్రామం అభివృద్ధి చెందడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తిమ్మాపురం నుండి నూతనకల్ వరకు డబల్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. నూతనకల్ మండలం లోని గుడ్ల సింగారం బ్రిడ్జి నిర్మాణం కోసం 15 కోట్లు కేటాయించామని అదేవిధంగా తాటిపాముల బ్రిడ్జికి 22 కోట్లు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 100 పడకల ఆసుపత్రి మంజూరైన నిధులు విడుదల కాలేదని అందుకోసమే నిర్మాణ పనులు ఆగిపోయాయని తెలిపారు. తాను త్వరలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి నిధులు కేటాయించి భవన నిర్మాణ పనులు సత్వరమే పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తుంగతుర్తి మండల కేంద్రంలో ఐటిఐ కళాశాల ఏర్పాటుకు ఇప్పటికే స్థల సేకరణ చేశామని త్వరలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఐటిఐ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. తిరుమలగిరిలో 300 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేతిరెడ్డి ఆనకట్ట పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని అన్నారు ఈ కేతిరెడ్డి ఆనకట్ట నిర్మాణ పనులకు త్వరలో జిల్లా మంత్రులను కలిసి వివరించనున్నట్లు తెలిపారు దీనివల్ల 150 ఎకరాల కు సాగునీరు అందుతుందన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో రైతులకు 400 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగిందన్నారు. అర్హత గల ప్రతి రైతుకు సంవత్సరానికి ఎకరానికి 12,000 రూపాయలు రైతు భరోసా కింద మరియు భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం సంగెం గ్రామంలో 12 కోట్ల నిధులతో సంఘం నుండి నూతన కళ్ళు వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న . కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ నాయకులు. సామ అభిషేక్ రెడ్డి. సుంకరి జనార్ధన్. రేగటి రవి. రేగటి వెంకన్న. ఝాన్సీ రెడ్డి ఎంపీడీవో శేషు కుమార్ పంచాయతి రాజ్ డి ఈ లింగ నాయక్ సిడిపిఓ స్రవంతి పంచాయతీ కార్యదర్శి రమేష్. గ్రామ శాఖ అధ్యక్షుడు కుంచాల ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



# రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం పూటకో మాట...

- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

**హుస్నాబాద్, జనవరి 6 (జనంసాక్షి) :** తెలంగాణ అభివృద్ధి ప్రదాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాడు ఇచ్చిన మాట ప్రకారం రైతుల పట్ల బంధువుగా మారి రైతుబంధు సకాలంలో అందిస్తే రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం పూటకో మాట మారుస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ నిప్పులు చెరిగారు. సోమవారం హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ప్రజలకు కష్టం వస్తే వెంటనే వస్తనని వరంగల్ సభలో రాహుల్‌గాంధీ చెప్పారని.. మరిప్పుడు తెలంగాణ ప్రజలు కష్టాల్లో ఉంటే రాహుల్‌గాంధీ ఎక్కడున్నరని, రాహుల్‌గాంధీకి రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వరంగల్ కు రావాలని సవాల్ విసిరారు. తెలంగాణలో పెద్ద ఎత్తున రైతు సంక్షేమ పథకాలు అమలుచేసి కేసీఆర్ రైతుబంధుగా నిలిస్తే.. హామీలకు రేవంత్‌రెడ్డి కోతలు పెడుతూవున్నాడని ఆరోపించారు. రైతుభరోసా ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించి, 12 వేలకు కుదించడమంటే తెలంగాణ రైతులను నిలువునా వంచించడమే అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల గండాన్ని దాటేందుకే రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటన చేసిందని, రైతులు ఎప్పటికీ క్షమించరని విమర్శించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శాంతి భద్రతలు కాపాడాలి

- పోలీస్ స్టేషను తనిఖీ చేసిన డీఎస్పీ రవి

**తుంగతుర్తి, జనవరి 6 (జనంసాక్షి) :** శాంతిభద్రతలు కాపాడడంలో పోలీసులు కృషి చేస్తూ నేర రహిత సమాజం కోసం కృషి చేయాలని సూర్యాపేట డిఎస్పి జి రవి అన్నారు సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ చేశారు. ఈ మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్, ఎస్సై క్రాంతి కుమార్ డీఎస్పీకి పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం స్టేషన్ ఆవరణలో డీఎస్పీ చేతుల మీదుగా ఒక మొక్కని నాటారు. స్టేషన్ సిబ్బంది ఏర్పటు చేసిన డ్రిల్ ను స్వయంగా పరిశీలించారు. అనంతరం స్టేషన్ ఆవరణను, పరిసరాలను పరిశీలించి స్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాలపై ఆరా తీశారు.రిసెప్షన్, సాంకేతిక నిపుణుల పనితీరు, ఉమెన్ హెల్ప్ డెస్క్, సిబ్బంది వేచి ఉండు గది, స్టోర్ రూమ్, రికార్డు రూమ్ లను పరిశీలించారు. తదుపరి స్టేషన్ లో నమోదైన కేసుల వివరాలను తెలుసుకొని వాటి ప్రస్తుత స్థితిగతులపై ఆరా తీశారు. స్టేషన్ లో ఇప్పటివరకు నమోదైన సైబర్ క్రైమ్ బాధితుల వివరాలు, సిఈఐఆర్ ద్వారా తిరిగి అందించడం మొబైల్ ఫోన్ల వివరాలు,డ్రంక్ అండ్ డ్రైవ్, రికార్డుల నిర్వహణ, డయల్ హండ్రెడ్, తదితరాలపై సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. ప్రమాదాల నియంత్రణకు ఆకస్మిక తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా ఖచ్చితమైన నిఘా వ్యవస్థను అభివృద్ధి చేసుకొని ఉండాలని సూచించారు.




## అందరికీ అందుబాటులో రెప్కో హోమ్ ఫైనాన్స్ సేవలు



**సూర్యాపేట ప్రతినిధి, జనవరి 6 (జనంసాక్షి) :** అందరికీ అందుబాటులో ఉన్న రెప్కో హోమ్ ఫైనాన్స్ సేవలను వినియోగించుకోవాలని రెప్కో హోమ్ ఫైనాన్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్లు చింతా శ్రీధర్, ఆర్.సెల్వం అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రేప్కో హోమ్ ఫైనాన్స్ కార్యాలయాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు.గృహ అవసరాలకు, వ్యాపారులకు, చిరు వ్యాపారులకు, ప్రభుత్వ, ప్రైవేటు, ఉద్యోగులకు, పెన్షనర్లకు అతి తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.2000 సంవత్సరంలో ప్రారంభమైన రెప్కో హోమ్ ఫైనాన్స్ కంపెనీ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే పలు బ్రాంచ్ ల ద్వారా సేవలందిస్తున్నట్లు తెలిపారు.సూర్యాపేట జిల్లా కేంద్రం వ్యాపార పరంగా దినదినాభివృద్ధి చెందుతుండడంతో ఇక్కడ నూతనంగా బ్రాంచ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మండల స్థాయిలో సైతం తమ బ్రాంచ్ లను ఏర్పాటు చేసి సులభతరమైన పద్ధతుల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా రుణాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట బ్రాంచ్ మేనేజర్ లింగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- రుద్రంగిలో రైతులతో కలిసి రైతు సంబరాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్



**రుద్రంగి, జనవరి 6 (జనంసాక్షి) :** రుద్రంగి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వ తేదీ నుంచి అమలు చేయబోతున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ రైతులతో కలసి టపాసులు పేలుస్తూ, మిఠాయిలు పంపిణీ చేసి,సంబరాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి కాలువల ద్వారా రైతులకు సాగునీరు అందించారు.మిడ్ మానేరు, శ్రీరాంసాగర్,వరద కాలువ వంటి వాటిని నిర్మించారు. గతంలోనే మన ప్రాంతంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోని, రుద్రంగి నాగారం, చందుర్తి, ఫాజిల్ నగర్ ప్రాజెక్టులను పూర్తి చేసుకుందన్నారు. కూలీలకు ఇబ్బంది తలెత్తకుండా జాతీయ ఉపాధి హామీ పథకం అమలు చేసిందన్నారు. భూమి లేని పేదలను ఆదుకోవాలని ప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రక నిర్ణయం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి తోపాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా ఓబి కంపెనీలో జరిగిన ప్రమాద సంఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి

- ప్రమాద బాధితులకు న్యాయం చేయాలి
- కర్నే బాబురావు



**మణుగూరు, జనవరి 6 (జనంసాక్షి) :** ఫిట్నెస్ లేని వాహనాలు నడపడం వల్ల కార్మికులు అంగవైకల్యానికి గురవుతున్నారని సామాజిక కార్యకర్త కర్నె బాబురావు ఆరోపించారు. గత నాలుగు రోజుల క్రితం దుర్గా ఓబీ కంపెనీ లో జరిగిన ప్రమాదంలో ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రైవేటు ఓబి కంపెనీలో ఏదైనా ప్రమాదం జరుగుతే ముందస్తుగా సింగరేణి ఆసుపత్రిలో వైద్యం అందించాల్సి ఉండగా గుట్టు చప్పుడు కాకుండా ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించి వదిలేస్తున్నారు. ఈ విషయంపై ప్రైవేట్ కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి ప్రమాద బాధితులకు న్యాయం చేయాలనీ కొత్తగూడెం సింగరేణి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

### ఉన్నతాధికారులకు ఫిర్యాదు

మణుగూరు దుర్గా ఓబి ప్రవేట్ కంపెనీలో ఇప్పటివరకు జరిగిన ప్రమాద సంఘటనలపై సమగ్ర విచారణ జరిపించాలనీ దుర్గా ఓ బి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి. బాధితులకు న్యాయం చేసి కార్మికుల కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ కొత్తగూడెం సింగరేణి ఉన్నత అధికారులకు, చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం మెయిల్ ద్వారా, డైరెక్టర్ పా , జిఎం సేఫ్టీకి, డిప్యూటీ డైరెక్టర్ మైండ్ సేఫ్టీ హైదరాబాద్, డీజీఎం సేఫ్టీ బి సీతారాం కి సోమవారం లిఖితపూర్వక ఫిర్యాదు చేసినట్లు మణుగూరు ఏరియా సామాజిక సేవకులు కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు.

## భూములు కోల్పోయినవారందరికి ఉద్యోగ ఉపాధి కలిపించాలని ధర్నా

**నల్లగొండ టౌన్, జనవరి 6 (జనంసాక్షి) :** జిల్లాలోని దామరచర్ల మండలం వీర్లపాలెం రెవెన్యూ శివారులోని దుబ్బతండా,సాథ్ తండా గ్రామాలకు చెందిన నిరుపేద గిరిజన రైతుల భూములు యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ క్రింద భూములు కోల్పోవడంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సంధర్బంగా రైతులు మాట్లాడుతూ ఇట్టి భూములకు ప్రభుత్వం 2006-07 లో ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఇచ్చారని,ఇట్టి భూములని మా తాత తండ్రుల కాలం నుండి సేద్యం చేసుకుంటూ ఇట్టి భూములపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నామని అన్నారు.ఇప్పుడు యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ క్రింద భూములు కోల్పోవడంతో జీవనాధారం కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేసారు.ప్రభుతం మాకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి మమ్ములను ఆదుకోవాలని కోరారు.ఈ ధర్నా కార్యక్రమంలో అంగోతు శ్రీను నాయక్, ముదావత్ సైదా నాయక్, రాముడు,బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# వాటర్ వర్క్స్ అధికారుల నిర్లక్ష్యం

- నిలిచిపోయిన ట్రంకు లైన్ పనులు
- మా ఓట్లతో గెలిచారు - మా సమస్యలు పట్టవా..?

**హయత్‌నగర్, జనవరి 6 (జనంసాక్షి) :** భారత కమ్యూనిస్టు పార్టీ హయత్ నగర్ మండల సమితి ఆధ్వర్యంలో మనసురాబాద్ డివిజన్ లోని మదర్ డైరీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి పుల్లారెడ్డి స్వీట్ హౌస్ బ్యాక్ సైడ్ ఉన్నటువంటి బాలాజీ నగర్ వరకు మంజూరైన భూగర్భ డ్రైనేజీ పనులు ఆగిపోయ్యాయి. పనులను సిపిఐ మండల కార్యదర్శి శేషరాజపల్లి శ్రీదేవి ఆధ్వర్యంలో సి.పి.ఐ.పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవింద్రాచారి, ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డిలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిహెచ్ఎంసి వాటర్ వర్క్స్ అధికారుల నిర్లక్ష్యం వలన దాదాపు మూడు నెలల నుంచి పనులు నత్తనడకగా సాగుతున్నాయి. ఈ ట్రంక్‌లైన్ పూర్తయితే సుమారు18 కాలనీల ప్రజలకు డ్రైనేజ్ సమస్యలు తీరుతాయి. ఈ నియోజకవర్గం లోని ఎంపి, ఎమ్మెల్యే, కార్పొరేటర్ లకు ఓట్లు వేసి గెలిపించుకున్నా.. ప్రజల సమస్యలు తీర్చడంలో ప్రజా ప్రతినిదులుగా విఫలమవుతున్నారు. దాదాపు 100 కాలనీలకు సంబంధించినటువంటి ఈ ట్రంక్ లైన్ ఆ రోజులలో ఎస్టిమేషన్ చేసినప్పుడు అది కొన్ని కాలనీలకే పరిమితం అయినాయి. అది అయిపోయిన తర్వాత సిరి హిల్స్ కాలనీలో దాదాపు 30 లక్షల ఎస్టిమేషన్ తో లక్ష్మీ భవాని కాలనీ, పవనగిరి కాలనీ ల మీదుగా పుల్లారెడ్డి స్వీట్స్ హౌస్ బ్యాక్ సైడ్ ఉన్న బాలాజీ నగర్ వరకు మంజూరైన పనులను ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. జిహెచ్ఎంసి, హెచ్ ఎం డబ్ల్యు అధికారులకు ఈ వర్క్ మీద ఇంత నిర్లక్ష్య ధోరణి ఎందుకు..? కాంట్రాక్టర్ ను అడిగితే మాకు బిల్లులు రాలేదు కాబట్టి పనులను అపాం అంటున్నారు. వేంటనే కాంట్రాక్టర్ల బిల్లుల ను మంజూరు చేసి పనులను జరిగే విదంగా చూడాలని వాటర్ వర్క్స్, జిహెచ్ఎంసి అదికారులతో పాటు ప్రభుత్వం కూడా చొరవ చూపాలని వారు అన్నారు. లేని యెడల జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ ఆఫీసును ముట్టడి చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు శోభన్, అరుణ్, ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సామిడి వంశి వర్దన్ రెడ్డి, మన్సురాబాద్ డివిజన్ అధ్యక్షులు కందుల సుధాకర్, డివిజన్ అధ్యక్షులు రమావత్ సక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## పార్కు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కలెక్టర్‌కు వినతి




**నల్లగొండ టౌన్, జనవరి 6 (జనంసాక్షి) :** పట్టణంలోని 35వ వార్డు ఎన్.జి.బి కాలనీ లో ఉన్న పార్కు అభివృద్ధి గురించి మునిసిపల్ కౌన్సిల్ సమావేశం లో చాలా సార్లు చర్చించడం జరిగిందని ఇంతవరకు ఎలాంటి అభివృద్ధి జరుగలేదని 35వ వార్డు కౌన్సిలర్ గుర్రం ధనలక్ష్మి అన్నారు.పార్కు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ పార్కు అభివృద్ధి కి 10 లక్షలు కేటాయించాలని కోరారు.కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చినవారిలో బిజెపి నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు ఉన్నారు.

## ఏజెన్సీ గౌడు హక్కుల సాధనకై పార్టీలకతీతంగా ఏకమవ్వాలి

**గుండాల, జనవరి 6 (జనంసాక్షి) :** తరతరాల కాలం నుంచి ఏజెన్సీలో కుల వృత్తిని నమ్ముకుని కల్లుగీస్తూ జీవనం కొనసాగిస్తున్న గౌడుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని ఏజెన్సీ గౌడు కులస్థుల పరిరక్షణ కమిటి రాష్ట్ర కన్వీనర్ నరాటి వెంకన్న పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం గౌడు కులస్తుల ఆత్మీయ సమ్మేళనం బత్తిని సాయన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత రాజ్యాంగ ఏజెన్సీ ప్రాంతాల గౌడు కులస్తులకు కల్పించిన ఆర్టికల్ 342, 5వ షెడ్యూల్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలకులు మారుతున్నప్పటికీ గౌడుల హక్కులు అమలు కావడం లేదని, దీంతో కల్లుగీత కార్మికులు వృత్తి నమ్ముకుని నేడు రోడ్డున పడాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీలో ఉన్న అన్నీ బీసీ కులాలకు ఏదోరకంగా రుణాలు, ఉపాధి అవకాశాలు కల్పించిన ప్రభుత్వాలు గౌడులను గాలికి వదిలేశారని తెలిపారు. ఈ సందర్భంగా గౌడు కులస్తుల పరిరక్షణ నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా యాసారపు సురేష్, కార్యదర్శి మాచర్ల రంజీత్, మరో తొమ్మిది మంద్తోతో కమిటీ వేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు కొత్త వెంకటేశ్వర్లు, మండా రాజన్న, ఉమ్మగాని సత్యం. బత్తిని రాంమూర్తి, మాచర్ల సత్యం. శ్రీరాం కోటయ్య, బస్వ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# మిగులు.. ఎలా చేస్తే లాభం?




శశాంక్ ఓ ప్రైవేట్ ఉద్యోగి. హైదరాబాద్‌లో పదేండ్ల క్రితం రూ.50 లక్షలతో ఓ ఇల్లు కొన్నాడు. నెలనెలా ఈఎంఐలు చెల్లిస్తూపోతున్నాడు. ప్రస్తుతం ఇంకా చెల్లించాల్సిన ఇంటి అప్పు రూ.30 లక్షలుగా ఉన్నది. కానీ నెలనెలా ఈఎంఐలు భారంగా కనిపిస్తున్నాయి.

శశాంక్ ఓ ప్రైవేట్ ఉద్యోగి. హైదరాబాద్‌లో పదేండ్ల క్రితం రూ.50 లక్షలతో ఓ ఇల్లు కొన్నాడు. నెలనెలా ఈఎంఐలు చెల్లిస్తూపోతున్నాడు. ప్రస్తుతం ఇంకా చెల్లించాల్సిన ఇంటి అప్పు రూ.30 లక్షలుగా ఉన్నది. కానీ నెలనెలా ఈఎంఐలు భారంగా కనిపిస్తున్నాయి. దీంతో రుణంలో కొంతకొంత చెల్లిస్తూపోతే లాభామేమో? అన్న ఆలోచనలోపడ్డాడు. మరోవైపు ఆ మిగతా సొమ్మును మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడిగా పెడితే ప్రయోజనమేమో? అన్న సందేహాలూ మదిని తొలిచేస్తున్నాయి. అయితే ఒక్క శశాంక్‌దే ఈ పరిస్థితి కాదు. మనలో చాలామందిదీ ఇదే పరిస్థితి. మిగులు నిల్వలతో గృహ రుణాన్ని తీర్చాలా? లేక ఆ నిధులను ఇతర ప్రత్యామ్నాయ పెట్టుబడి మార్గాల్లోకి మళ్లించాలా? అన్న డైలామా కొట్టుమిట్టాడుతుంటారు. మరి నిపుణులు ఏమంటున్నారు?

**ఇదీ సంగతి..**

పెట్టుబడి అనేది ఎప్పుడూ ఒకే దగ్గర పోగై ఉండిపోకూడదు. ఒకటికి మించిన సాధనాల్లో పెట్టుబడులు పెడితేనే సురక్షితం. రిస్కులనూ తగ్గిస్తుంది. అయితే ఇల్లు అనేది ఓ దీర్ఘకాల మదుపు. నిజానికి సొంతిల్లు కల సాకారమనేది మంచిదే అయినా.. దీర్ఘకాలంపాటు మన కష్టార్జితం దానికే అంకితం చేసుకునేలా ఉంటే మాత్రం కొంత ఆలోచించాల్సిన అంశమని చెప్పవచ్చు. కాబట్టి అనుకోకుండా మన చేతికి పెద్ద మొత్తంలో నగదు వస్తే.. దాంతో ఇంటి రుణాన్ని వీలైనంత మేరకు తీర్చేయడమే తెలివైన పనిగా భావించవచ్చు. దీనివల్ల ముఖ్యంగా వడ్డీ భారం చాలావరకు తగ్గుతుంది. ఎందుకంటే హోం లోన్ వంటి దీర్ఘకాలిక రుణాల్లో అసలు కంటే దానిపై చెల్లించే వడ్డీ మొత్తమే ఎక్కువ. అసలు, వడ్డీ కలిపి అప్పు కొండను తలపిస్తుంటుంది. ఎంతకీ దిగిరాని పరిస్థితిలో పడిపోతాం. కాబట్టి అనూహ్యంగా వచ్చిన మొత్తాలతో ఇంటి అప్పు భారాన్ని తగ్గించుకోవడం ఉత్తమం. పైగా ఫ్లోటింగ్ వడ్డీరేట్లతో గృహ రుణం తీసుకున్నప్పుడు, మధ్యమధ్య లో కొంత మొత్తాలు చెల్లిస్తే జరిమానాలేవీ పడవు.

**నెలనెలా మిగుళ్లతో..**

నెలనెలా కొంత మొత్తాలు మిగులుతూపోతే గృహ రుణం తీర్చేకన్నా.. మ్యూచువల్ ఫండ్స్ వంటి వాటిని పరిశీలించడం లాభదాయకమని చెప్పవచ్చు. స్టాక్స్ లేదా మ్యూచువల్ ఫండ్స్‌ల్లో మిగులు నిల్వలను దీర్ఘకాలిక పెట్టుబడులుగా పెడితే 10-12 శాతం రాబడులను ఆశించవచ్చు. 8-9 శాతం వడ్డీరేట్లతో ఉన్న గృహ రుణం తీర్చడం కంటే ఇదే నయం మరి. అయితే స్టాక్ మార్కెట్లు, దాని ఆధారిత మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడులు ఒడిదొడుకులకు లోబడి ఉంటాయి. కాబట్టి రిస్క్‌కు సిద్ధపడితేనే మరింత లాభాలను అందుకోవచ్చన్నది మరువద్దు. రిస్క్‌లతో కూడిన పెట్టుబడులకు ఇష్టపడనివారు దూరంగా ఉంటేనే మంచిది. అయితే ఆర్థిక నిపుణుల సలహాతో సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ల (సిప్)ను ప్రయత్నించవచ్చు. ఇవికూడా రిస్క్‌తో కూడుకున్నవే అయినా.. మన అవసరాలకు తగ్గట్టుగా ఎక్స్‌పర్ట్స్ సూచనలతో ప్లానింగ్ చేసుకోవచ్చు. నిజానికి దీర్ఘకాలంలో స్టాక్ పెట్టుబడులు మెజారిటీ ఇన్వెస్టర్లకు లాభాల్నే పంచాయని గణాంకాలు చెప్తున్నాయి.

**చివరగా..**

మదుపరులు ఎప్పటికైనా తమ పెట్టుబడులు బహుళ సాధనాల్లోకి మళ్లిస్తేనే మరింత లాభదాయకం. అలాగే చిన్న వయసు నుంచి చేసే పొదుపు.. పెద్ద లాభాల్ని పంచిపెడుతుంది. స్వల్ప, దీర్ఘకాల లక్ష్యాలకు తగ్గట్టుగా పెట్టుబడి సాధనాలను ఎంచుకోవడం తెలివైన నిర్ణయం. నగదు నిల్వలు సరిపడా ఉంటే వాటితోనే ఇల్లు కొనుక్కోవడం లాభమనే చెప్పవచ్చు. అయితే మోయలేనంత భారాన్ని మాత్రం ఎత్తుకోవద్దు.

# సీనియర్లకు ఇవి సరి



సీనియర్లకు ఇవి సరి

**పెట్టుబడులకు అనువైన మార్గాలేంటో చూద్దామా?**

సాధారణ సిటిజన్స్‌తో పోల్చితే సీనియర్ సిటిజన్ల పెట్టుబడులకున్న అత్యుత్తమ మార్గాలను ఒక్కసారి పరిశీలిస్తే వాటిలో..

**1. సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీం**

ఇదో కేంద్ర ప్రభుత్వ పథకం. పూర్తిగా రిస్క్ లేని రుణ సాధనం. 60 ఏండ్లు, ఆపై వయసువారి కోసమే తెచ్చారు. ప్రస్తుత వడ్డీరేటు 8.20 శాతం. కనీస పెట్టుబడి రూ.1,000, గరిష్ఠం రూ.30 లక్షలు. గరిష్ఠ కాలవ్యవధి 5 ఏండ్లు.

**2. పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీం**

తపాలా శాఖ అందించే ఈ స్కీంలో వార్షిక వడ్డీరేటు 7.40 శాతంగా ఉన్నది. కనీస పెట్టుబడి రూ.1,500. గరిష్ఠ పెట్టుబడి రూ.4.5 లక్షలు. జాయింట్ అకౌంట్‌లో రూ.9 లక్షలదాకా పెట్టుబడులు పెట్టవచ్చు. కాలపరిమితి 5 ఏండ్లు. మరో 5 ఏండ్లు పొడిగించుకోవచ్చు.

**3. సీనియర్ సిటిజన్ ఎఫ్‌డీ స్కీం**

60 ఏండ్లు, ఆపై వయసున్నవారికి రెగ్యులర్ ఇన్‌కమ్‌ను అందించడానికి బ్యాంకుల్లో వచ్చినదే ఈ స్కీం. కాలపరిమితి 7 రోజుల నుంచి 10 ఏండ్లు. వార్షిక వడ్డీరేట్లు 9.75 శాతం వరకున్నాయి. అత్యవసర పరిస్థితిలో ఎఫ్‌డీని వెనక్కి తీసుకోవచ్చు. అయితే జరిమానా ఉంటుంది.

> ఇదో కేంద్ర ప్రభుత్వ పథకం. పూర్తిగా రిస్క్ లేని రుణ సాధనం. 60 ఏండ్లు, ఆపై వయసువారి కోసమే తెచ్చారు. ప్రస్తుత వడ్డీరేటు 8.20 శాతం. కనీస పెట్టుబడి రూ.1,000, గరిష్ఠం రూ.30 లక్షలు.

**4. ఫిక్స్‌డ్ డిపాజిట్లు**

బ్యాంకుల్లో సాధారణ పౌరులతో పోల్చితే సీనియర్ సిటిజన్లకు ఎఫ్‌డీలపై వడ్డీరేట్లు ఎక్కువగా లభిస్తాయి. ఆదాయ పన్ను (ఐటీ) చట్టంలోని సెక్షన్ 80సీ కింద ఎఫ్‌డీలలో పెట్టుబడులకు పన్ను మినహాయింపున్నది. ఏటా రూ.1.5 లక్షలదాకా పన్ను ఆదా చేసుకోవచ్చు.

**5. సిస్టమ్యాటిక్ డిపాజిట్ ప్లాన్**

సిస్టమ్యాటిక్ డిపాజిట్ ప్లాన్‌లో సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్), ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ) ఫీచర్లుంటాయి. ఒకేసారి పెద్ద మొత్తాల్లో డిపాజిట్లకు బదులు చిన్నచిన్న మొత్తాల్లోనూ డిపాజిట్లకు ఇందులో వీలుంటుంది. రూ.5వేలతో ఈ మంత్లీ డిపాజిట్లను ప్రారంభించవచ్చు. ఇక ఇందులో రెండు వేరియంట్లుంటాయి. ఒకటి సింగిల్ మెచ్యూరిటీ స్కీం, మరొకటి మంత్లీ మెచ్యూరిటీ పథకం. వీటిపై వార్షిక వడ్డీరేట్లు 8.50 శాతందాకా ఉన్నాయి. మదుపరులు ఏడాది నుంచి ఐదేండ్ల కాలపరిమితితో పెట్టుబడులు పెట్టవచ్చు.

**6. మ్యూచువల్ ఫండ్స్**

మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడులు మార్కెట్ రిస్క్‌లకు లోబడి ఉంటాయి. పెట్టుబడులు పెట్టే ముందే సంబంధిత డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం మంచిది.

**7. నేషనల్ పెన్షన్ సిస్టమ్**

నేషనల్ పెన్షన్ సిస్టమ్ అనేది కేంద్ర ప్రభుత్వం అందించే రిటైర్మెంట్ సేవింగ్స్ స్కీం.

**8. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్**

పీపీఎఫ్‌లో పెట్టుబడి ఇన్వెస్టర్లకు ఏటా రూ.1.5 లక్షలదాకా పన్ను ఆదాకు అవకాశాన్నిస్తుంది. పీపీఎఫ్ ఖాతా పరిమితి 15 ఏండ్లు ఉంటుంది.

**9. ట్యాక్స్ ఫ్రీ బాండ్లు**

ప్రభుత్వ రంగ కార్యక్రమాలు, ప్రభుత్వ సంస్థలు, మున్సిపల్ కార్పొరేషన్లు, ఇతర మౌలిక సదుపాయాల సంస్థలు ఈ బాండ్లను ప్రభుత్వం తరఫున జారీ చేస్తాయి. కాబట్టి ఇదో భద్రత కలిగిన పెట్టుబడి సాధనం.

**10. ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీం**

ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీం అనేది ఓ ట్యాక్స్-సేవింగ్ మ్యూచువల్ ఫండ్ స్కీం. స్టాక్ మార్కెట్లు తదితర సాధనాల్లో పెట్టుబడులను పెట్టడం జరుగుతుంది. తక్కువ రిస్కుతో ఎక్కువ రాబడులను అందుకోవచ్చు. ఐటీ చట్టంలోని సెక్షన్ 80సీ కింద పన్ను ఆదా చేసుకోవచ్చు.

# క్రయవిక్రయాల మధ్య ఊగిసలాట!




దేశీయ స్టాక్ మార్కెట్లలో ఒడిదొడుకులు కొనసాగుతున్నాయి. గత ఏడాది తరహాలోనే మదుపరులు అమ్మకాలు, కొనుగోళ్ల మధ్య ఊగిసలాటకు లోనవుతుండటంతో కొత్త ఏడాదీ ఆటుపోట్లు తప్పడం లేదు. దేశీయ స్టాక్ మార్కెట్లలో ఒడిదొడుకులు కొనసాగుతున్నాయి. గత ఏడాది తరహాలోనే మదుపరులు అమ్మకాలు, కొనుగోళ్ల మధ్య ఊగిసలాటకు లోనవుతుండటంతో కొత్త ఏడాదీ ఆటుపోట్లు తప్పడం లేదు. గత వారం ట్రేడింగ్ ఇందుకు నిదర్శనం. ఆఖర్లో చోటుచేసుకున్న నష్టాలు.. ముందటి లాభాలను మింగేయకపోతే సూచీలు మరింత పై స్థాయిల్లోనే ఉండేవి. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్‌ఎస్‌ఈ) సూచీ నిఫ్టీ 191.35 పాయింట్లు లేదా 0.80 శాతం పుంజుకుని 24,004.75 దగ్గర నిలిచింది.

ఈ వారం కూడా ట్రేడింగ్‌లో ఎత్తుపల్లాలకు ఆస్కారముందని మెజారిటీ నిపుణులు చెప్తున్నారు. అయితే బ్యాంకింగ్, ఆటో, ఐటీ రంగాల షేర్లలో ర్యాలీకి వీలుందనీ అభిప్రాయప డుతున్నారు. కానీ డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ పతనం.. మార్కెట్ జోష్‌ను బాగా దెబ్బతీస్తున్నది. భారీగా పడిపోతున్న రూపీ ఎక్స్ఛేంజ్ రేట్లు.. ఇప్పటికే ఆల్‌టైమ్ కనిష్ఠానికి దేశీయ కరెన్సీని పరిమితం చేశాయి మరి. ఫలితంగా మరింత రూపాయి క్షీణత.. స్టాక్ మార్కెట్లను ఇంకా ప్రభావితం చేయవచ్చు. అలాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, ముడి చమురు ధరలు, అంతర్జాతీయ పరిణామాలూ ముఖ్యమే. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,600 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 23,400 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట.

# ఇటలీ ప్రధాని మెలోనితో కలిసి సినిమా చూసిన డొనాల్డ్ ట్రంప్..!

ఇటలీ ప్రధాన మంత్రి జార్జియా మెలొని పై అమెరికా కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసలు కురిపించారు.

ఇటలీ ప్రధాన మంత్రి జార్జియా మెలొని పై అమెరికా కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసలు కురిపించారు. ఆమె ఓ 'అద్భుతమైన మహిళ అని కొనియాడారు. ఆమెను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

ట్రంప్‌ను జార్జియా మెలొని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ట్రంప్ ఎస్టేట్ మార్ ఎ లాగోలో ట్రంప్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మెలొనికి ట్రంప్ అద్భుతమైన విందు ఇచ్చారు. ఈ భేటీ సందర్భంగా ఇరువురు నేతలూ మూవీని వీక్షించినట్లు అమెరికా మీడియా తెలిపింది. వారిద్దరూ 'ది ఈస్ట్‌మన్ డైలమా' అనే సినిమా చూసినట్లు పేర్కొంది. ఈ మూవీ 2020లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికలకు సంబంధించిన డాక్యుమెంటరీ. ఎన్నికల ఫలితాలను ట్రంప్‌కు అనుకూలంగా మార్చేందుకు ప్రయత్నించా రంటూ ఓ లాయర్ పై అభియోగాలు మోపడమే ఈ సినిమా సారాంశం. ఇక భేటీ సందర్భంగా మార్ ఎ లాగోలోని రిసెప్షన్ ఏరియాలో ట్రంప్, మెలొని మాట్లాడుకుంటున్న ఫొటోలు అమెరికా మీడియా ప్రచురించింది.



ప్రస్తుతం ఈ పిక్స్ వైరల్ అవుతున్నాయి.

# 2 నెలల తర్వాత బాలిస్టిక్ మిస్సైల్ పరీక్షించిన ఉత్తర కొరియా



బాలిస్టిక్ క్షిపణి పరీక్షించింది ఉత్తం కొరియా. 2 నెలల తర్వాత మళ్లీ ఇవాళ ఆ పరీక్ష జరిగింది. దక్షిణ కొరియా మిలిటరీ దీనిపై ఆందోళన వ్యక్తం చేసింది. ఆ క్షిపణి 1100 కిలోమీటర్లు ప్రయాణించింది.

సియోల్: ఉత్తర కొరియా మళ్లీ బాలిస్టిక్ క్షిపణి పరీక్షించింది. తూర్పు తీరం దిశగా ఆ ప్రయోగం సాగినట్లు దక్షిణ కొరియా మిలిటరీ వెల్లడించింది. సుమారు రెండు నెలల విరామం తర్వాత మళ్లీ ఉత్తర కొరియా తన తొలి మిస్సైల్ పరీక్ష చేపట్టింది. సముద్రంలో కూలిపోవడానికి ముందు ఆ క్షిపణి దాదాపు 1100 కిలోమీటర్లు ప్రయాణించింది. అయితే ఉత్తర కొరియా కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నట్లు దక్షిణ కొరియా ఆరోపించింది. దక్షిణ కొరియా నేతలతో సియోల్‌లో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ చర్చలు నిర్వహిస్తున్న సమయంలో ఈ పరీక్ష చేపట్టడం గమనార్హం. ఉత్తర కొరియా నిర్వహిస్తున్న మిస్సైల్ పరీక్షలకు చెందిన సమాచారాన్ని అమెరికాకు చేరవేస్తున్నట్లు దక్షిణ కొరియా తెలిపింది. మరో వైపు దక్షిణ కొరియాలో రాజకీయ సంక్షోభం నెలకొన్న విషయం తెలిసిందే. అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను అరెస్టు చేయాలని పోలీసులు భావిస్తున్నారు. విపక్షాలు ఆయన్ను అభిశంసించాయి.

# భీకర మంచు తుఫాన్.. 7 రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ ..



వణికిపోతున్న అమెరికా బ్లెయిర్ తుఫాన్ బెంబేలెత్తిస్తున్నది. ఆ మంచు తుఫాన్ ధాటికి అమెరికా గజగజలాడుతోంది. పోలార్ వర్టిక్స్‌తో వీస్తున్న అతిశీతల గాలుల వల్ల.. సెంట్రల్ అమెరికాలోని ఏడు రాష్ట్రాలు స్నోఫాల్‌తో నిండిపోతున్నాయి. వేల విమానాలు రద్దయ్యాయి. హైవేలపై కార్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. మైనస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

అమెరికాపై మంచు తుఫాన్ అటాక్ చేసింది. వింటర్ స్టార్మ్ సుమారు 6 కోట్ల మంది అమెరికన్లపై తీవ్ర ప్రభావం చూపనున్నది. అనేక ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. మొత్తం ఏడు రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ ప్రకటించారు. కాన్సాస్ సిటీపై పెను ప్రభావం పడింది. మిస్సోరీ, కెంటకీ, వర్జీనియా, వెస్ట్ వర్జీనియా, అర్కాన్సాస్, న్యూజెర్సీ రాష్ట్రాల్లోనూ మంచు తుఫాన్ బీభత్సం సృష్టిస్తున్నది. మంచు తుఫాన్‌కు బ్లెయిర్‌గా నామకరణం చేశారు. సుమారు 30 రాష్ట్రాల్లో ఆ తుఫాన్ ప్రభావం ఉన్నది. బ్లెయిర్ మంచు తుఫాన్ వల్ల.. అధిక స్థాయిలో మంచు, ఐస్, సబ్ జీరో ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి.

పోలార్ వొర్టెక్స్ వల్ల విపరీత వాతావరణ పరిస్థితులు ఏర్పడినట్లు వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వీస్తున్న చల్లటి గాలి.. సెంట్రల్ అమెరికాను ప్రస్తుతం వణికిస్తున్నది. ఇప్పటికే వేల సంఖ్యలో విమానాలు ఆలస్యం అవుతున్నాయి. కొన్నింటిని రద్దు కూడా చేశారు. తుఫాన్ వల్ల అనేక ప్రాంతాల్లో రోడ్లు జామయ్యాయి. స్కూళ్లను మూసివేశారు. సోమవారం తర్వాత పరిస్థితులు మెరుగయ్యే అవకాశాలు ఉన్నట్లు వెదర్ శాఖ తెలిపింది. కాన్సాస్ సిటీలో 32 ఏళ్ల తర్వాత మళ్లీ భారీ స్థాయిలో మంచు కురిసింది. రానున్న కొన్ని రోజుల పాటు ఉష్ణోగ్రతలు మరీ దారుణంగా పడిపోనున్నాయి. మైనస్ 10 నుంచి 15 డిగ్రీలకు పడిపోయే ఛాన్సు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. కాన్సాస్‌కు ప్రత్యేకంగా అలర్ట్ జారీ చేశారు. ఇండ్ల నుంచి ఎవరూ బయటకు రావొద్దు అన్నారు.


ఫిలడెల్ఫియాలో స్కూళ్లు, ప్రభుత్వ ఆఫీసులను మూసివేశారు. మిస్సోరీ, ఇలియనాస్, లూసియానా, కెంటకీ రాష్ట్రాల్లో.. సుమారు రెండు లక్షల ఇండ్లకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. భీకరంగా కురుస్తున్న మంచు, వర్షం వల్ల.. కాన్సాస్ విమానాశ్రయాన్ని మూసివేశారు. మంచు తుఫాన్ ప్రభావం ఉన్న రాష్ట్రాల్లో.. వందల సంఖ్యలో కారు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. మిస్సోరీలో దాదాపు 600 వాహనాలు హైవేపై మంచులో చిక్కుకుపోయాయి. వర్జీనియా రాష్ట్రంలో 135 ప్రమాదాలు జరిగాయి.

# బ్రిటన్ పౌరుల కంటే అధిక ఆస్తులు భారతీయులకే

బ్రిటన్ పౌరుల కంటే అధిక ఆస్తులు భారతీయులకే ఒకప్పటి రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యపు రాజధాని లండన్‌లో భారతీయులు పాగా వేశారు. లండన్‌లో అత్యధిక భాగం మనోళ్ల చేతుల్లోనే ఉన్నది. అవును, ఇది నిజమే. ఇప్పుడు లండన్‌లో ఎక్కువ ఆస్తిపాస్తులు కలిగి ఉన్నది భారతీయులే. ఇతర దేశాలవారినే కాదు, స్థానికులైన బ్రిటిషర్లను మించి మనవాళ్లు అక్కడ ఆస్తులను కలిగి ఉన్నారు.

ఒకప్పటి రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యపు రాజధాని లండన్‌లో భారతీయులు పాగా వేశారు. లండన్‌లో అత్యధిక భాగం మనోళ్ల చేతుల్లోనే ఉన్నది. అవును, ఇది నిజమే. ఇప్పుడు లండన్‌లో ఎక్కువ ఆస్తిపాస్తులు కలిగి ఉన్నది భారతీయులే. ఇతర దేశాలవారినే కాదు, స్థానికులైన బ్రిటిషర్లను మించి మనవాళ్లు అక్కడ ఆస్తులను కలిగి ఉన్నారు. విద్య, ఉద్యోగ, వ్యాపార రీత్యా బ్రిటన్‌కు వెళ్లిన భారతీయులు లండన్‌లో ఎక్కువ ఆస్తులను కలిగి ఉన్నట్టు 'బ్యారెట్ లండన్' విడుదల చేసిన 'ది రైజ్ ఆఫ్ ప్రాపర్టీ పవర్ ఇన్ లండన్' నివేదిక వెల్లడించింది. ఇది తాత్కాలిక ధోరణి మాత్రమే కాదని, లండన్ ప్రాపర్టీ మార్కెట్‌లో కనిపిస్తున్న గణనీయమైన మార్పు అని ఆ నివేదిక స్పష్టం చేసింది. 'బ్రిక్స్ ఇన్వా' అనే యూజర్ ఈ విషయాన్ని ఎక్స్ ఖాతాలో పోస్టు చేయగా వెంటనే వైరల్‌గా మారింది. లక్షల మంది దీన్ని వీక్షించారు. బ్రిటిష్ వలస పాలనలో మన దేశం ఎక్కువ కాలం ఉండటంతో భారతీయులు దీనిపై తమదైన శైలిలో కామెంట్లు చేశారు. బండ్లు ఓడలు అవడం, ఓడలు బండ్లు అవడం అంటే ఇదేనని కొందరు చమత్కరించారు. 'ఒకప్పుడు సగం ప్రపంచం వారి చేతుల్లో ఉండేది.

కానీ, ఇప్పుడు లండన్‌లో సగం కంటే తక్కువ మాత్రమే వారి వద్ద ఉంది' అని ఓ నెటిజన్ కామెంట్ చేశాడు. 'భారత ఉపఖండాన్ని ఆక్రమించిన బ్రిటిషర్ల వలె కాకుండా భారతీయులు చట్టపరంగా చేశారు' అని ఒకరు పేర్కొన్నారు. అంతటితో ఆగకుండా 'ఇంగ్లండ్‌ను వలస రాజ్యం చేయాలి, దానికి న్యూ ఇండియా అనే పేరు పెట్టాలి' అని కొందరు కామెంట్ చేశారు.



# రాజీనామా యోచనలో ట్రూడో..!

కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. లిబరల్ పార్టీ అధ్యక్ష పదవితోపాటు ప్రధాని పదవికి ఆయన రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం.

కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. లిబరల్ పార్టీ అధ్యక్ష పదవి తోపాటు ప్రధాని పదవికి ఆయన రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. రానున్న 48 గంటల్లో ట్రూడో రాజీనామా చేయబోతున్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. ట్రూడోకు దేశవ్యాప్తంగా ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అదే సమయంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో లిబరల్ పార్టీ గెలుపు అవకాశాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. తాజా పరిస్థితుల నేపథ్యంలో పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని ట్రూడో భావిస్తున్నట్లు సదరు కథనాలు పేర్కొంటున్నాయి. రానున్న 48 గంటల్లోనే ఆయన రాజీనామా ప్రకటన ఉంటుందని లిబరల్ పార్టీ నేతలను ఊటంకిస్తూ అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. అయితే, ప్రధాని పదవికి రాజీనామా చేస్తారా..? లేదా..? అనే విషయంపై స్పష్టత లేదు. 2013లో పార్టీ తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న సమయంలో ఆయన ప్రధాని పదవిని చేపట్టారు. ఇక గత పదేళ్లుగా పదవిలో ఉన్న ట్రూడో ప్రాభవం ఇటీవలి కాలంలో మసకబారుతూ వస్తున్నది. ప్రస్తుతం ట్రూడోపై దేశ ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పెరుగుతున్న ధరలు, ఇళ్ల సంక్షోభానికి కారణమైన ట్రూడోపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. దీంతో ఆయన నాయకత్వాన్ని మార్చాలంటూ సొంత పార్టీ నేతల నుంచే ఒత్తిడి తీవ్రంగా ఉంది. 2025 అక్టోబర్‌లో కెనడా సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి.

# ప్రైవేట్ పాఠశాలలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

**కరీంనగర్ ప్రతినిధి, జనవరి 05 (జనంసాక్షి)**



రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహిస్తున్నట్లు చెబుతూ ప్రైవేటు పాఠశాలలను ప్రోత్సహిస్తుందని మాజి కార్పొరేషన్ మేయర్ , పౌరసరఫరాల మాజీ చైర్మన్ రవీందర్ సింగ్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచిగా చదువుతున్న ముగ్గురు నలుగురు పిల్లలని మాత్రమే ప్రైవేటు పాఠశాలలు తీసుకోని చదువు చెబుతున్నాయని తెలిపారు. నరేందర్ రెడ్డి కి నిజంగానే చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వ స్కూల్ ను దత్తత తీసుకొని అదే పాఠశాలలో అందరు విద్యార్థులకు చదువు వచ్చేలా బోధించాలని సూచించారు. ప్రభుత్వ టీచర్లు బోధించి మంచి సామర్థ్యం తో ఉన్న పిల్లలను మాత్రమే తీసుకొని వాళ్లకు నామ మాత్రంగా ట్రైనింగ్ ఇచ్చి మేమే చెప్పామని ప్రైవేట్ పాఠశాలలో ప్రచారం చేసుకుంటున్నాయని మండిపడ్డారు. ఒకరకంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రైవేట్ పాఠశాలల ప్రచారానికి ఉపయోగపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా అన్ని క్వాలిఫికేషన్ ఉండి బోధించే ప్రభుత్వ ఉపాధ్యాయుల కన్నా ప్రైవేటు ఉపాధ్యాయులు ఏ రకంగా మేలో చెప్పాలని ప్రశ్నించారు.

స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీచర్ల బహిరంగ సభలో మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో సరైన క్వాలిఫికేషన్ లేని వాళ్ళు బోధిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే అన్ని క్వాలిఫికేషన్ ఉన్న వాళ్ళు బోధిస్తున్నారని చెప్పారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసేందుకు జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతి, డిఇఓ జనార్దన్ రావు ప్రోత్సహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్లోని ప్రైవేట్ ఆల్ ఫోర్స్ పాఠశాలలో జరిగిన ఓలంప్యాడ్ శిక్షణా తరగ తులకు హాజరై ప్రైవేట్ శిక్షణా తరగతులను ప్రోత్సహించిన జిల్లా కలెక్టర్, డీఈవో పై సి ఎస్ కు ఫిర్యాదు చేస్తామన్నారు

# రైతు సంక్షేమము కోసం రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం**

**గంగాధర (జనంసాక్షి)**



రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు.ఆదివారం మధురానగర్ ఎక్స్ రోడ్డు చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే పాలాభిషేకం చేశారు.అనంతరం మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నడుస్తోంది, దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.రాష్ట్రంలోని రైతులకు వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా ప్రతి ఎకరానికి రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.రాష్ట్రంలో భూమిలేని కూలీలకు కూడా రూ. 12 వేలు ఇవ్వాలని ముఖ్యమంత్రి ప్రకటించారని జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి.సింగిల్ విండో వైస్ ఛైర్మన్ వేముల భాస్కర్.మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్.దుబ్బాసి బుచ్చయ్య.రామిడి రాజిరెడ్డి. నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఒడ్నాల యగ్నేష్. బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట సంధ్య.భూరుగు గంగన్న.రోమాల రమేష్. కొల్లిపాక స్వామి.పడ్నాల రాజన్న.దోర్నాల శ్రీనివాసరెడ్డి. బట్టు లక్ష్మీనారాయణ.కర్ర విద్యా సాగర్ రెడ్డి.అట్ల శేఖర్ రెడ్డి, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు పారమితవరల్డ్ స్కూల్ విద్యార్థులు ఎంపిక



**కరీంనగర్ బ్యూరో, జనవరి 06 (జనం సాక్షి) :**

జాతీయస్థాయి టి 10 క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనవరి 7 నుంచి 10 వరకు లక్నో ఉత్తరప్రదేశ్ లో క్రికెట్ ఛాంపియన్షిప్ జాతీయ స్థాయి పోటీలకు అండర్ 19 బాలుర విభాగంలో స్థానిక అలుగునూర్ పారమిత వరల్డ్ పాఠశాల లో 9వ , 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు కె.నాని కె. అనుదీప్ టి. అభినవ్ చక్రవర్తి పి.వరుణ్ కుమార్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. శ్రీకర్ తెలిపారు. ఇటీవల అండర్ 19 బాలుర విభాగంలో కరీంనగర్ లోని అకాడమిక్ హైట్స్ పాఠశాలలో టి 10 క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలుర క్రికెట్ పోటీలలో కె.నాని టి.అభినవ్ కె.అనుదీప్ పి.వరుణ్ కుమార్ అర్హత సాధించారని తెలిపారు. పాఠశాల యజమాన్యం చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు, డైరెక్టర్ వి .యు.ఎం ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్, వ్యాయామ ఉపాధ్యాయులు జెట్టి. శ్రీనివాస్ తోట శ్రీధర్, మహ్మద్ వహీద్ పాల్గొని అభినందిచారు.

# మహిళా శక్తి సంఘాలు ఆర్థికంగా ఎదగాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 6 (జనం సాక్షి)**

ఇందిరా మహిళా శక్తి ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద మంజూరైన యూనిట్ స్థాపించి ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో సంచార చేపల అమ్మకం వాహనం ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద 10 లక్షల రూపాయలతో సంచార చేపల అమ్మకం వాహనం గాంధారి మండలం స్వయం సహాయక సంఘ సభ్యురాలు తేజావత్ లత కు మంజూరు చేయడం జరిగింది, ఇందులో 4 లక్షలు సభ్యురాలు వాటా కాగా, 6 లక్షలు సబ్సిడీ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సంచార చేపల అమ్మకం వ్యాపారం నిమిత్తం నిత్యం శిక్షణ లో 5 రోజుల పాటు సభ్యురాలికి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ వ్యాపారంలో మంచి రుచి గల కొత్త వంటకాలు తయారు చేసి వ్యాపారం చేయాలని తెలిపారు. చేపల సరఫరాకోసం మత్స్య శాఖాధికారులు సహకారం పొందాలని, చేపల సరఫరా చేసే వారితో టై అప్ చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు తేజావత్ లత మాట్లాడుతూ, ఇంటిలో తయారు చేసే వంటకాల మాదిరిగా రసాయనాలు లేని వంటకాలు తయారు చేసి అమ్మకాలు చేపడతామని తెలిపారు. ఇతర ప్రాంతాల్లో అమ్మకాలు జరిపెవిధంగా సంచార వాహనాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. వ్యాపారంలో రాణించి మరికొందరికి ఆదర్శంగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా మత్స్య శాఖాధికారి శ్రీపతి, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి వృద్ధి అధికారి మురళీ కృష్ణ, గాంధారి మండల సమైఖ్య అధ్యక్షురాలు పుష్పరాణి, మహిళా సభ్యురాల్లు, ఎపిఎం, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయండి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 6 (జనం సాక్షి)**



వచ్చే వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాలికలు సిద్ధం చేయాలని,జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పలు సమస్యలపై జిల్లాలోని ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి వాటిపై చర్యలు చేపట్టాలని తెలిపారు. భూ సమస్యలు, రైతు భరోసా, పెన్షన్లు, ఇతర సమస్యలపై అర్జీలను సమర్పించారు. మొత్తం 96 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతం చేయాలని, ఇప్పటికే సర్వే చేసిన వివరాల్లో రూఫ్ వివరాలు, గోడల వివరాలు పరిశీలించాలని అన్నారు. ఇంతకుముందు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ లు, దివ్యాంగుల లబ్ధిదారులకు పంపిణీ చేసిన రెండు పడక గదుల ఇళ్లు వివరాలు రేపటి లోగా సమర్పించాలని ఎంపీడీఓ లను కలెక్టర్ ఆదేశించారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలో ఇండ్ల సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జీవితానికి భద్రత సురక్ష



## ప్రమాదరహిత కమిషనరేట్‌గా మార్పునకు సహకరించాలి పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

**గోదావరిఖని, జనంసాక్షి:**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో ఆదివారం 5కే రన్ చేపట్టారు.ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన సీపీ.. అనంతరం శాంతికపోతాలను ఎగరవేసి 5కే రన్ జెండా ఊపి ప్రారంభించారు.పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి కమిషనరేట్ కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయం మీదుగా గాంధీ చౌరస్తా వరకు పెద్దఎత్తున 200 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో 5కే రన్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే కుటుంబానికి ఆసరాగా ఉంటారని,వారి జీవితాలకు భరోసా ఉంటుందని సీపీ తెలిపారు. గత ఏడాది కాలంలో రామగుండం కమిషనరేట్ ట్రాఫిక్ పోలీస్ వారు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులకు 13 కోట్ల రూపాయల జరిమానాలు విధించడం జరిగింది అని సిపి తెలిపారు.5కే రన్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందిని సిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, ఏఆర్ ఏసిపిలు ప్రతాప్, సుందర్రావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు అనిల్‌కుమార్,

సత్యనారాయణ, కమీషనర్ పరిధిలోని సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సరీ,సిగ్రీగెషన్ షెడ్లనుపరిశీలించిన డీఆర్ డీఓ

**ముత్తారం జనవరి 06(జనంసాక్షి)**



: ముత్తారం మండలంలోని చ్చుపేట,మైదంబండ గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీ, గ్రామంలో కొనసాగుతున్న పనులను సోమవారం రోజున మండల ప్రత్యేక అధికారి, డి ఆర్డి ఓ కళిందిని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా శీతకాలం ముగిసి ఎండలు సంభావించే తరుణంలో నర్సరీల్లో ఉన్న మొక్కలకు ఉదయం, సాయంత్రం రెండు సమయాల్లో నీటిని అందించాలని నర్సరీల నిర్వహకులకు సూచించారు. ఎండల నుండి మొక్కలను కాపాడేందుకు షెడ్ నెట్ లను ఏర్పాటు చేసుకోవాలని, మొక్కల సంరక్షకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఏవైనా మొక్కలు ఎండిపోతే తక్షణమే వాటి స్థానంలో కొత్త మొక్కలను సిద్ధం చేయాలన్నారు. నర్సరీలో మొక్కల పెంపకంలో అలసత్వం చూపొద్దని, నిర్దేశించిన లక్ష్యం మేరకు నర్సరీల్లో మొక్కలను సిద్ధం చేయాలన్నారు. సిగ్రిగేషన్ షెడ్లలో కృత్రిమంగా తయారుచేస్తున్న ఇరువులను గ్రామంలోని ప్రకృతి వనాలకు ఉపయోగించాలని పంచాయతీ కార్యదర్శిలకు ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు.అనంతరం మైదంబండ గ్రామపంచాయితీ పరిధిలోని సామూహిక మరుగుదొడ్లు పరిశీలించిన డిఆర్డిఓ సామూహిక మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ప్రజలు ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో లావణ్య టెక్నికల్ అసిస్టెంట్స్ బత్తుల అంజయ్య, ఓంకార్, పంచాయతీ కార్యదర్శులు రవీందర్, రాజేందర్, ఫీల్డ్ అసిస్టెంట్లు ధూమల శ్రావణ్ కుమార్, మెడగొని రాజ్ కుమార్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

# సమయపాలన పాటించని పంచాయతీ కార్యదర్శిలు

**నిజాంసాగర్, జనవరి 6 (జనంసాక్షి)**



నిజంసాగర్ మండలంలోని పలు గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించకుండా విధులకు హాజరవ్వకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. నిజంసాగర్ మండలంలోని మల్లూరు తాండ పంచాయతీ కార్యదర్శి విధులకు ఎప్పుడు సమయానికి రావడంలేదని తండావాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం నాడు 11 గంటలైనా పంచాయతీ కార్యాలయానికి తాళం వేసి ఉండడం దీనికి నిదర్శనం. ఈ విషయంపై ఎంపీడీవోను మల్లూరు తాండ పంచాయతీ కార్యదర్శి సెలవులో లో ఉన్నారా అని వివరణ కోరగా తమకు ఎలాంటి సమాచారం లేదని సమాధానం ఇచ్చారు. తండాలోని పలుకాలనీ లో పారిశుద్ధ్య పనులు నిర్వహించడం లేని గ్రామస్తులు తెలిపారు మండలంలోని మారుమూల గ్రామపంచాయతీలో విధులు నిర్వహించే పంచాయతీ కార్యదర్శులు ఇష్ట రీతిగా వ్యవహరిస్తూ విధులకు డుమ్మాలు కొడుతూ ఉన్నారని ప్రజలు అంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి గ్రామపంచాయతీ వ్యవస్థను సరిదిద్దాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షుడు యామాద్రి భాస్కర్**

**ఆర్మూర్, జనవరి 6(జనం సాక్షి):**




స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుచేసి,శాసనసభ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయాలని బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షుడు యామాద్రి భాస్కర్ అన్నారు.ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనంలో సోమవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం బడ్జెట్ లో రూ. 20 వేల కోట్లు కేటాయిస్తామని ప్రకటించి మోసం చేశారన్నారు.ఈ లెక్కన ఐదు సంవత్సరాలకు లక్ష కోట్లు బీసీలకు కేటాయించాల్సి ఉందన్నారు.గత ప్రభుత్వ హయాంలో కవిత, కేటీఆర్, హరీష్ లు 32 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్ ను కాస్త 23 శాతానికి కుదించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేసిన వివరాలను తెలంగాణ ప్రజలకు వివరించాలని,బీసీలకు రాజకీయ అవకాశాలను కల్పించాలని డిమాండ్ చేశారు. బిసి డిక్లరేషన్ జరగకపోతే స్థానిక సంస్థల ఎన్నికలను జరగనివ్వమని హెచ్చరించారు. బీసీల ఐక్యతకు కాపాడడానికి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని చెప్పారు.ఈ సమావేశంలో బిజెపి ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రచ్చ సుదర్శన్, బండారి దేగాం యాదగిరి,కౌన్సిలర్ ఆకుల శ్రీనివాస్,బీజేవైఎం

జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల బాలు,ఓ బి సి నియోజకవర్గ కన్వీనర్

గంగోనే వినోద్,మండల అధ్యక్షుడు విగ్నేష్, పట్టణ అధ్యక్షుడు బాశెట్టి రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు పోహార్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ భూ రికార్డులపై కలెక్టర్ కు ఫిర్యాదు

**కరీంనగర్ ప్రతినిధి, జనవరి 06 (జనంసాక్షి)**



కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ పంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 56లో అక్రమ భూ రికార్డును తొలగించాలని గ్రామస్తుడు తోట కిరణ్ కుమార్ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామంలోని సర్వే నెంబర్ 56 లో 0-20 గుంటల భూమి మాత్రం ఉందని, ఈ భూమి పక్కనే ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 28లో ఉన్న భూమిని ప్రజా ప్రతినిధులు, అధికారులు కుమ్మక్కై భూములను కబ్జా చేశారని ఆరోపించారు. 2023లో తహశీల్దార్ 1-12 గుంటల భూమి రికార్డులను మార్చి వేశారని ఆరోపించారు. మోఖాపై విచారణ జరిపి భూమిని కబ్జా చేసిన వారిపై, కబ్జాకు సహకరించి పట్టా చేసిన అధికారులపై చర్యలు తీసుకొని శిక్షించాలని కోరారు.

# బస్తీల్లో విద్యుత్ సరఫరా నిలిపేసిన సింగరేణి

**బెల్లంపల్లి, జనవరి 6, (జనంసాక్షి)**





బెల్లంపల్లి పట్టణంలోని టేకులబస్తీ, కన్నాల బస్తీల్లో సింగరేణి అధికారులు సోమవారం విద్యుత్ సరఫరా నిలిపేశారు. బస్తీల్లో సింగరేణి కరెంటు స్థంబాలపై కనెక్షన్లను తీసేసి బాక్స్ లను తీసుకొని వెళ్లారు. కరెంటు పోవడంతో బయటికి వచ్చి చూస్తే సింగరేణి అధికారులు కరెంటు సామాగ్రి తరలిస్తు కనపడ్డారు. సింగరేణి అధికారుల తీరుపై బస్తీ ప్రజలు, మాజీ సింగరేణి కార్మికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈబస్తీల్లో పదవీవిరమణ చేసిన అనేక మంది కార్మికులు కేవలం 900/-, 1300/-, 1800/- రూపాయల పింఛన్ తో కాలం వెళ్లదిస్తున్నారని, ఏమాత్రం కనికరం లేకుండా సింగరేణి అధికారులు ఉన్నఫలంగా కరెంటు నిలిపి వేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బస్తీలో వృద్ధులు, చిన్న పిల్లలు అధిక సంఖ్యలో ఉన్నారని, కరెంటు లేకపోవడంతో దోమల బారిన పడి జబ్బు పడే అవకాశాలు ఉన్నాయని బస్తీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీవితాంతం సింగరేణి సంస్థ లాభాల కోసం కష్టపడిన తమకు సంస్థ ఇలా చేయడం తగదని సింగరేణి మాజీ కార్మికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సింగరేణి ఉన్నతాధికారులు స్పందించి కరెంటు సౌకర్యం పునరుద్దరించాలని కోరుతున్నారు.

# ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయండి

**ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి**

**సబ్బని రాజేంద్రప్రసాద్ పిలుపు**

**బెల్లంపల్లి, జనవరి 6, (జనంసాక్షి )**



అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంసిపిఐ యు జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి పోరాటాల్లో భాగంగానే అన్ని జిల్లాలలో నిర్మాణం చేసుకునే దిశగా ఈనెల 22, 23 తేదీలలో కామ్రేడ్ బండారి చిరంజీవి హాల్, హంటర్ రోడ్, హనుమకొండలో రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యారంగంపై సమీక్ష నిర్వహించి విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యారంగ సమస్యల పరిష్కరణకై పెద్ద పీట వేయాలని, తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి,నిరుద్యోగ విధానాలకు వ్యతిరేకంగా గత ప్రభుత్వంలో విఫలమైన కేజీ టు పీజీ విద్యా విధానంతో పాటు, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో, ఎస్సీ, ఎస్టీ, బీసీ,
మైనార్టీ హాస్టల్లో మౌలిక వసతులు కల్పిస్తూ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది కొరతను భర్తీ చేసి ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్, ప్రభుత్వ యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించాలని, సమరశీల పోరాటాలు నిర్మించాలనే సంకల్పంతో ఈ రాష్ట్ర ప్లీనరీ సమావేశాల ను ఈనెల 22 23 తేదీలలో హనుమకొండలో నిర్వహిస్తున్నా మన్నారు. ఈ సమావేశాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.

# ఎన్ని కేసులు పెట్టినా భయపడం యంఎల్ సి కవిత

**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి)**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో సమస్యలు మరింత పెరిగాయే తప్ప పరిష్కారం కావడం లేదని యం ఎల్ సి కవిత అన్నారు. సోమవారం ఆమె ఉట్నూర్ డివిజన్ లోని ఇంద్రవెల్లి మండలం లోని ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం వద్దకు చేరుకుని అమర వీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై కేసులు నమోదు చేస్తూ బయపెడు తున్నారన్నారు. అమర వీరుల స్పూర్తి తో తెలంగాణ సాదించుకున్నమన్నారు. ఇదే స్పూర్తి తో అన్ని వర్గాల ప్రజల పక్షాన ఉద్యమాలు కొనసాగిస్తామ న్నారు.ఆదివాసీలకు అటవీ హక్కుల పత్రాలను కల్పించిన ఘనత కేసీఆర్ కే చెల్లిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టీ ఇబ్బందులు పెట్టిన కేసులకు భయపడేది లేదన్నారు .ఆమె వెంట బోథ్ ఎంఎల్ఏ అనిల్ జాదవ్ లు ఉన్నారు.

# వరంగల్ డిక్లరేషన్ పత్రాలు దగ్ధం

**ఖానాపూర్ జనవరి 06 (జనంసాక్షి)**





కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు రైతు భరోసా రూ.15 వేలు చెల్లిస్తానని అధికారంలోకి వచ్చిందని బి ఆర్ ఎస్ శ్రేణులు ఆరోపించారు. సోమవారం బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు ఆందోళన చేపట్టారు. స్థానిక తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద వరంగల్ డిక్లరేషన్ పత్రాలను పట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ శ్రేణులు మాట్లాడారు. రైతులను హామీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్ పాలకులకు రైతులు బుద్ధి చెబుతారని అన్నారు. రైతు భరోసా రూ.15 వేలు ఇచ్చేవరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం వరంగల్ డిక్లరేషన్ పత్రాలను దగ్ధం చేశారు. పత్రాలను దగ్ధం చేస్తున్నట్లు గమనించిన పోలీసులు నివారించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజ గంగన్న, పట్టణ అధ్యక్షుడు గౌరీకర్ రాజు, మాజీ ఉపసర్పంచ్ కారంగుల సుమన్, నాయకులు సుద్దాల మహిపాల్ తో పాటు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

## మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన మంత్రి సీతక్క

**స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ ఎస్పీలు**

**ఆదిలాబాద్ ప్రతినిధి (జనం సాక్షి)**



ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం అదిలాబాద్ జిల్లా కేంద్రంలో పర్యటనలో బాగంగా పలు శంకు స్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కేంద్రం లోని పెన్ గంగా గెస్ట్ హౌస్ లో మంత్రి మంత్రి సీతక్కకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ గౌస్ ఆలం లు పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం రిమ్స్ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్ ను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చి దిద్దేందుకే మహిళా శక్తీ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. అనంతరం 10.5 కోట్లతో నూతనంగా చేపట్టనున్న బీటి రోడ్డు, మురికి కాలువ నిర్మాణ పనులకోసం మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆమెతో పాటు ఎంపీ నగేష్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ గౌస్ ఆలం, మున్సిపల్ ఛైర్మెన్ జోగు ప్రేమెందర్ లు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతతో పేదరిక నిర్మూలన జిల్లా సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి

**భూపాలపల్లి, జనవరి 6 (జనం సాక్షి).**



సంక్షేమ పథకాల పట్ల అవగాహన కలిగి వున్నప్పుడే పేదరిక నిర్మలన సాధ్యం అవుతుందని అలాగే ఆర్థిక అక్షరాస్యత, ఆర్థిక క్రమశిక్షణ కూడా పేదరికాన్ని పోగొడుతుందని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డి ఆర్ డి ఏ) సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం పేదరిక నిర్మూలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక శుభాష్ కాలనీలోని మండల సమాఖ్య సమావేశ మందిరంలో జరిగిన సమావేశానికి జడ్జి అతిథిగా హాజరయ్యారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డి ఆర్ డి ఏ) ఆధ్వర్యంలో వివిధ రకాల అభివృద్ధి పథకాలు అమలు చేయబడుతున్నాయని, మహిళల ఆర్థిక స్వేచ్ఛ కోసం కూడా పథకాలు ఉన్నాయని జడ్జి అన్నారు. వాటిని సద్వినియోగం చేసుకొని ఎదిగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక , డి ఆర్ డి ఏ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గోవిందరావు , డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్లు నారాయణ , సోమయ్య , ఎపిఎం రతన్ సింగ్ , సి సి లు విజయలక్ష్మి , సంతోష్ , అమరేందర్ , మండల్ సమాఖ్య గ్రామా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# ప్రసాద్, సాస్కి ప్రాజెక్టుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్**

**ములుగు/వెంకటాపూర్,జనవరి6(జనం సాక్షి):**






రామప్ప పర్యటక ప్రాంత అభివృద్ధి ప్రసాద్, సాస్కి ప్రాజెక్టుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్ అన్నారు.
సోమవారం ములుగు జిల్లా పర్యటన లో భాగంగా వెంకటాపూర్ మండలం పాలంపేటలోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్ప దేవాలయాన్ని పర్యాటక సాంస్కృతిక యువజనుల ఆర్కియాలజీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ స్మితా సబర్వాల్ చేరుకోగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పూల మొక్కను అందచేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రామప్ప దేవాలయం పరిధిలో జరగుతున్న ప్రసాద్, సాస్కి ప్రాజెక్టుల పనుల గురించి కలెక్టర్ వివరించారు. రామప్ప దేవాలయానికి విచ్చేసిన పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్ కు దేవాలయ వేద పండితులు సంప్రదాయాల వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం హెరిటేజ్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ లక్ష్మీ, పర్యాటక అభివృద్ధి సంస్థ ఇంజనీర్స్ జనరల్ మేనేజర్ మరియు ప్రాజెక్టు కన్సల్టెంట్స్ సత్యనారాయణమూర్తి క్షేత్ర కన్సల్టెన్సీ, కేంద్ర పురావస్తు శాఖ అధికారులు డాక్టర్ హెచ్ ఆర్ దేశాయ్, డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్, డాక్టర్ రోహిణి పాండే,అసిస్టెంట్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్, ఎం నవీన్ కుమార్
వరంగల్ సబ్ సర్కిల్ ఇంచార్జి,
డైరెక్టర్ హెరిటేజ్ తెలంగాణ,రాములు నాయక్,డిప్యూటీ డైరెక్టర్ మల్లు నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ వరంగల్ నర్సింగ్,
అసిస్టెంట్ డైరెక్టర్ (ఇంజనీరింగ్), ఆర్డీఓ వెంకటేష్,పర్యాటక అభివృద్ధి సంస్థ ఇంజనీర్స్ డిఈ ధనరాజ్,పర్యాటక శాఖ తరపున డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్, రెవిన్యూ,పంచాయితి రాజ్,ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిర్పూర్ నియోజవర్గంలో రైల్వే సమస్యలు పరిష్కరించండి

## ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో జనవరి 6 (జనం సాక్షి)**

సిర్పూర్ నియోజకవర్గం లో పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్నకు సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు వినతిపత్రం అందజేశారు. సోమవారం 430 కోట్లతో నిర్మించిన అదునాతన చర్లపల్లి రైల్వే స్టేషన్ ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రారంభోత్సవంలో కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిర్పూర్ నియోజకవర్గం లో రు.300 కోట్లతో నిర్మించే రైల్వే, ఇతర పనులకు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి సోమన్నను కోరారు. అలాగే సిర్పూర్ నియోజకవర్గం లో గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడి కేంద్రాలకు కేంద్ర ప్రభుత్వం
నిధులు మంజూరు చేయడం పట్ల ఎమ్మెల్యే హరీష్ బాబు కేంద్రమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే హరీష్ బాబు వెంట రైల్వే యాత్రి సేవా సమితి ప్రతినిధులు ప్రయాగ్ తివారి, పవన్ బలదేవ్ లు పాల్గొన్నారు.

# ఆదివాసీల సమస్యలను పరిష్కరించాలని మంత్రి సీతక్కకు వినతి

**ఆదిలాబాద్ ప్రతినిధి జనం సాక్షి**



తమకు న్యాయం చేయాలని కోరుతూ కొమరం భీమ్ కాలనీవాసులు తుడం దెబ్బ ఆదివాసీ హక్కుల పోరాట సమితి ఆద్వర్యంలో జిల్లా కేంద్రానికి వచ్చిన మంత్రి సీతక్క కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కో కన్వీనర్ గొడం గణేష్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మవల మండలం లోని కొమరం భీం కాలనీ సమస్యలను ఏ అదికారులు ప్రజా ప్రతినిధులు ఇప్పటి వరకు పట్టించు లేదన్నారు. దీంతోఆదివాసీ గిరిజనులు కాలనీలో తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో రాత్రి వేళల్లో క్రీమీ కీటకాలు విష సర్పాలు ఇళ్లలోకి వస్తున్నాయన్నారు. రాత్రి వేళల్లో బిక్కు బిక్కు మంటూ కాలం వెళ్ళదీస్తున్నమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కాలనీలో విద్యా, విద్యం, విద్యుత్, మంచి నీటి సౌకర్యాలు కల్పించాలని మంత్రి సీతక్కని కోరారు.కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి

**ములుగు ప్రతినిధి, జనవరి 06(జనంసాక్షి).**



జిల్లా గ్రామీణాభివృద్ధి – ఈజీఎం ఎం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా నేపథ్యంలో సోమవారం పీఎస్ఆర్ గార్డెన్స్ చల్వాయిలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పర్శిలించి, అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన 50 ప్రత్యేకమైన డైరెక్ట్ ప్లేస్మెంట్ ఇచ్చే కంపెనీలకు, ప్రత్యేకమైన స్టాల్స్ ను ఏర్పాటు చేసి, మరియు 30 శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించే స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలుపుతూ జాబ్ మేళాకు వచ్చే యువతకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తూ, వచ్చిన యువతకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు.నేడు నిర్వహించనున్న మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ యువకులు హాజరై వివిధ కంపెనీ లలో ఉద్యోగం పొందే విధంగా, మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్
ఏ సంపత్ రావు, డిపిఎం ఏ సతీష్, ఏపీఎం డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# పేద విద్యార్థుల కోసం అల్పాహారాలు

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో జనవరి 6 ( జనం సాక్షి)**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం లోని కాగజ్ నగర్ మండలంలో సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విటల్ ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఆల్పహారాలు ( టిఫిన్స్, స్నాక్స్) ప్రారంభం అయ్యాయి. మండలంలోని భట్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చింతగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దహెగాం మండలంలోని ఇత్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అల్పాహారాలు ప్రారంభించబడ్డాయి. గత ఎన్నికల ముందు ఎమ్మెల్సీ సిర్పూర్ నియోజకవర్గం లో పేద విద్యార్థుల కోసం టిఫిన్స్ ప్రారంభిస్తామని ప్రజలకు హామీ ఇచ్చినట్లు, ఈ మేరకు టిఫిన్స్ ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి. నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు మేరాజ్ హుస్సేన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ఇక కొత్త రేషన్ కార్డులు!

## 26 నుంచి ఇవ్వనున్న రాష్ట్ర ప్రభుత్వం

- ప్రజాపాలన దరఖాస్తులు పనికిరావా..!
- దరఖాస్తులతోనే సరిపెడతారా.?




**వనపర్తి, జనవరి 06 (జనంసాక్షి) :** రేషన్ కార్డు ఆశావాహులకు తెలంగాణ సర్కార్ తీపి కబురు చెప్పింది. 26 జనవరి నుంచి కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నారు. కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించాలని తాజాగా కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. దీంతో కొత్త రేషన్ కార్డుల కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న పేద కుటుంబాల్లో ఆశలు చిగురించాయి. అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్త రేషన్ కార్డులిస్తామని ప్రజాపాలన సభల్లో దరఖాస్తులు తీసుకొని 9 నెలల పాటు వాటిని ప్రభుత్వం పరిశీలించ లేదు. అందుకే ఈసారి కూడా ఎన్ని అవాంతరాలు ఏర్పడుతాయో, ఇంకెంత కాలం జాప్యం చేస్తారో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పేదల అవసరాలైన కూడు, గూడు, గుడ్డ సమకూర్చాల్సిన రాజ్యాంగపరమైన బాధ్యత అయినా, తమకు ఓట్లను రాల్చే తాయిలాలను ఆశచూపి గద్దెనెక్కడానికి అన్ని పార్టీలు కుయుక్తులు పన్నడం పరిపాటిగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల లబ్ది కోసమే కోసమే మళ్లీ కొత్త రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం శ్రీకారం చుడుతున్నదని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

### కొత్త రేషన్ కార్డుల అర్హతపై సస్పెన్స్..

తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం చాలా కాలంగా ఎదురు చూస్తున్నారు. కుటుంబాల నుంచి వేరు పడిన వారు, పెళ్లిళ్లు చేసుకున్నవారు కొత్త రేషన్ కార్డుల కోసం ఆశగా చూస్తున్నారు.కొత్త రేషన్కార్డుల దరఖాస్తులు స్వీకరించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకుంది. కొత్త రేషన్ కార్డుల అర్హతపై సస్పెన్స్ కొనసాగుతోంది. కార్డుల జారీకి లబ్ధిదారుల ఆదాయ పరిమితి, అర్హతలపై నిబంధనలను పున:సమీక్షిస్తామని చెప్పడంతో ప్రజల్లో సందేహాలు నెలకొన్నాయి. బియ్యం అవసరం లేని వారికి స్మార్ట్ హెల్త్ కార్డులు ఇస్తామని చెప్పడంపైనా అనుమానాలున్నాయి. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులకు వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.50లక్షల్లోపు, పట్టణాల్లో రూ. 2లక్షల్లోపు ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అలాగే 3.5 ఎకరాలలోపు తరి, 7.5 ఎకరాలలోపు మెట్ట భూమి ఉన్నవారికి మాత్రమే ఇవ్వనున్నట్లు తెలిసింది.

### కొత్త రేషన్ కార్డులకు కొర్రీలెన్నో..!

కొంత కాలంగా ఊరిస్తూ వచ్చిన కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఎంత కాలం పడుతుందో అన్న సందేహాలు దరఖాస్తు దారులు వ్యక్తం చేస్తున్నారు. ప్రజా పాలన సందర్భంగా కార్డుల కోసం అన్ని వివరాలు ఇచ్చినప్పటికీ మళ్లీ ఎందుకు అర్జీలు అడుగుతున్నారో తెలియడం లేదని, ఇప్పటికే ఆన్లైన్లో వివరాలు ఉన్నందున ఈ పాటికే వాటిని పరిశీలించి అర్హుల జాబితా సిద్దం చేసి కొత్త కార్డులు ఇవ్వాల్సింది. కాని విధి విధానాలు ఖరారు చేస్తామని చెప్పడంతో ఆ మేరకు దరఖాస్తు చేసుకోవాలని నిర్ణయిస్తే తిరిగి ఎన్ని వ్యయ ప్రయాసలకు గురి కావాల్సి వస్తుందోనని ఆందోళన వ్యక్తం అవుతున్నది. ఆదాయ ధృవ పత్రాల కోసం ఎమ్మార్వో కార్యాలయాలు, రెవిన్యూ సిబ్బంది చుట్టూ తిరగాల్సి వస్తుందని వాపోతున్నారు. గతంలో ఉమ్మడి కుటుంబం కార్డుల్లో పేర్లున్న వారిలో చాలా మందికి వివాహాలై పిల్లలు కూడా ఉన్నారు. మరి అలాంటి వారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈ మేరకు పాత, కొత్త కార్డు దరఖాస్తుదారులతోపాటు పాత కార్డులున్న వారు కూడా మార్పులు, చేర్పులు చేసుకోనున్నందున గ్రామాల్లో జనజాతరలా సందడి నెలకోవడం ఖాయంగా కనిపిస్తోంది.

### సవాలక్ష సందేహాలు

కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించిన ప్రభుత్వం ఇందుకు సంబంధించి అనేక సందేహాలపై స్పష్టత ఇవ్వలేదు. దరఖాస్తులు తీసుకోవాలన్న ప్రభుత్వ ప్రకటనపై ప్రజలు అనేక సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. దరఖాస్తులకు చివరి గడువుపై ఎలాంటి స్పష్టత లేదు. దరఖాస్తు ఎక్కడ, ఎలా చేయాలి? అనే అంశంపై కూడా సరైన విధి విధానాలు లేవు. మీ-సేవలో చేసుకోవాలా..? లేక ప్రజాపాలన మాదిరిగా దరఖాస్తులు స్వీకరిస్తారా లేదా గ్రామసభలు నిర్వహిస్తారా అన్న సందేహాలు కొత్త కార్డులు ఆశించే లబ్దిదారులు వ్యక్తం చేస్తున్నారు. దరఖాస్తు ఎవరు చేసుకోవాలి, డిజిటల్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించిన నేపథ్యంలో ఇప్పటికే రేషన్కార్డులు ఉన్నవాళ్లు కూడా దరఖాస్తు చేసుకోవాలా..? లేక రేషన్కార్డు లేనివాళ్లు మాత్రమే దరఖాస్తు చేయాలా..? ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వాళ్లు మళ్లీ దరఖాస్తు చేయాలా..? అవసరం లేదా..? అనే దానిపై క్లారిటీ లేదు.ఏదేమైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాకరంగా భావించినందున ఈ సారి తప్పకుండా కార్డులు వస్తాయన్న విశ్వాసం ప్రజల్లో ప్రగాఢంగా నెలకొంది.

# 2 కోట్లు కాజేసిన సైబర్ ముఠా అరెస్టు

- సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్, జనవరి 06 (జనంసాక్షి) :** ఆన్లైన్ ధని లోన్ యాప్ ల ద్వారా 2 కోట్లు కాజేసిన సైబర్ నేరగాళ్ల ముఠా అరెస్టు చేసినట్లు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు.ఆన్లైన్ ధని యాప్ పేరుతో గుర్తుతెలియని వ్యక్తులు అమాయకులకు ఫోన్లు చేసి మీకు లోన్ సాంక్షన్ అయ్యిందని ఇన్సూరెన్స్, ప్రాసెసింగ్ ఫీజు పేరుతో కోట్ల రూపాయలు టోకరా పెట్టారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్. విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్ సంబంధించిన వివరాలు వెల్లడించారు. వనపర్తి పట్టణానికి చెందిన తోగుట రాజు, గత నెల 17 వ తేదీన. మధ్యాహ్నం 12:48 గంటల సమయంలో రాజు అనే వ్యక్తి ఫేస్బుక్ చూస్తుండగా, ధని ఫైనాన్స్ లోన్ యాప్ ప్రకటనల పేజీను టచ్ చేయగా అతనికి ఒక అజ్ఞాత వ్యక్తి కాల్ చేసి ధని ఫైనాన్స్ నుంచి మాట్లాడుతున్నామని, ఏమైనా లోన్ కావాలనా అని అడిగాడు. అందుకు అతను 3 లక్షల రూపాయలు కావాలి అని బదులిచ్చాడు. మూడు లక్షల లోన్ ఇస్తామని, దానికి ప్రతి నెల 8,860 రూపాయలు చెల్లించాలని ఫైబర్ నేరగాళ్లు చెప్పారు. ఈ విధంగా 36 నెలలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. కొద్దిసేపటికి స్కానర్ పంపియగా అతని కొడుకు టి. అరవింద్ ఫోన్ పే నుండి ఇన్సూరెన్స్ కొరకు అని మొదటగా 6,850లు ధర్మేంద్ర కుమార్ పేరుపై స్కానర్ ద్వారా పంపించాడు. మరికొద్ది సేపటికి 8,860 రూపాయలు పైన ఉన్న స్కానర్కు పంపించారు. దానికి ఒక ఐడి నెంబర్ వచ్చింది.ఈ మొత్తం రాత్రి వరకు అకౌంట్లో జమ అవుతుందని, రాత్రి వరకు వేచి చూసిన తర్వాత అకౌంట్ లోకి ఎలాంటి లోని డబ్బు రాలేదని గ్రహించిన అతను 8:30 గం ల సమయంలో సైబర్ నేరగాళ్లకు ఫోన్ చేస్తే ఎలాంటి సమాధానం లేదు. మరుసటి ఉదయం 10 గం. లకు సైబర్ నేరగాళ్లకు ఫోన్ చేయగా మీరు మరికొన్ని డబ్బులు వేయమని అన్నారు. వెంటనే బాధితునికి అనుమానం వచ్చి తదుపరి డబ్బులు కట్టలేదు. ఈ ఆన్లైన్ మోసం వలన వారు మోసపోయిన మొత్తం డబ్బులు 15,710 రూపాయలు, మొదట వారు ఎన్సిఆర్పి (1930) నందు రిపోర్ట్ చేసి, డిసెంబర్ 21న వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్ కు వెళ్లి మోసం చేసిన తెలియని వ్యక్తి పై చట్టపరమైన చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. సదరు వనపర్తి పోలీసు వారు ఎఫ్ ఐ ఆర్ న 341/2024 యూ/ఎస్ 318 (4)బి ఎన్ ఎస్ సెక్షన్ 66 (డి) ఐ టి యాక్ట్, సదరు ముద్ర, ధని లోని యాప్ ల ద్వారా మోసపోయిన సైబర్ ఫిర్యాదులు రాష్ట్ర స్థాయిలో పెద్ద మొత్తం లో నమోదు కాగా, ఈ ఫిర్యాదుల విచారణలో భాగంగా వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన కేసు విచారణను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, షికా గోయల్, డిసిపి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా ఎస్పీ గిరిధర్, అధ్వర్యంలో జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పి ఎన్.బి . రత్నం, ఎస్ఐ పి రవి ప్రకాష్, వనపర్తి సిఐ పి కృష్ణ అయ్య, వనపర్తి టౌన్ ఎస్ఐ పి శ్రీహరి ప్రసాద్ , జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో, జిల్లా పోలీసు సిబ్బంది ఉమ్మడిగా దర్యాప్తు చేసి ఆదివారం 35 మంది సైబర్ నేరస్తులను గుర్తించినట్లు ఎస్పి తెలిపారు, వారిలో 7 మందిని అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్నారు. మీడియా సమావేశంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ,వీరా రెడ్డి, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరా రావ్, సైబర్ క్రైమ్ డిఎస్పి, రత్నం, డిసిఆర్బి డిఎస్పీ, ఉమా మహేశ్వర రావ్, స్పెషల్ బ్రాంచ్ సీఐ,నరేష్ వనపర్తి సీఐ, క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రైల్వే నెట్ వర్క్ విస్తరణకు
# కేంద్రం ప్రాధాన్యతనివ్వాలి

- ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** భౌగోళికంగా ఉత్తర, దక్షణ ప్రాంతాలను కలుపుతున్న తెలంగాణా రాష్ట్రం రైల్వే కనెక్టివిటీలో మాత్రం పదో స్థానంలో ఉందని, జిల్లాలు, గ్రామాలను కలుపుతూ నెట్ వర్క్ ను మరింత విస్తరించేందుకు కేంద్రం చొరవ చూపాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్' ప్రారంభోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆయన హాజరై ప్రసంగించారు. వెనకబడిన రాజస్థాన్ రాష్ట్రంతో పోలిస్తే ఇక్కడి నెట్ వర్క్ అందులో సగం మాత్రమే ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. 'అభివృద్ధి, తలసరి ఆదాయంలో తెలంగాణ వేగంగా దూసుకెళ్తుంది. కానీ.. రైల్వే నెట్ వర్క్ విషయంలో మాత్రం చాలా వెనుకబడి ఉంది. ఈ పరిస్థితి మారాలి. కొత్త రైల్వే లైన్లను ఏర్పాటు చేయాలి. అలాగే ప్రస్తుతమున్న రైల్వే స్టేషన్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. ఈ విషయంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ చొరవ చూపాలి' అని కోరారు. అత్యాధునిక హంగులతో కూడిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ను వర్చువల్ గా ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీకి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు. రాబోయే రోజుల్లో సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్ల కంటే చర్లపల్లిలో ఎక్కువ రద్దీ ఉండే అవకాశముంది. ప్రయాణీకులకు ఇబ్బందులు తలెత్తకుండా ఇక్కడ అప్రోచ్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాల్సిన అవసరముంది. ఈ విషయంలో కేంద్రం.. రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలి. ఇందుకు ప్రత్యేక గ్రాంట్ ను మంజూరు చేయాలి' అని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీజీఐఐసీ ఈడీ పవన్ కుమార్, సీఈ శ్యాం సుందర్, జోనల్ మేనేజర్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో ఆగని వలసలు





- అప్పులు తీర్చడం కోసం పూణే, ముంబై పయనం
- ఖాళీ అవుతున్న గిరిజన తండాలు
- ఉపాధి హామీకి దూరంగా గిరిజనులు
- ఇంటికి కాపలాగా పిల్లలు వృద్దులు
- ముంబాయి ఎక్స్ ప్రెస్ జనరల్ బోగీలో కిక్కిరిసిన వలస కూలీలు
- ముఖ్యమంత్రి ఇలాకాలో వింత పరిస్థితి!



**వికారాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 5 (జనంసాక్షి) :** రెక్కాడితే కానీ డొక్కానిందని ప్రజల తల రాతలు మారడం లేదు. ప్రభుత్వాలు మారిన వారి బతుకులు మారడం లేదు. చేసిన అప్పు తీర్చడం కోసం ముంబాయి పూణే వంటి మహానగరాలకు వలసలు వెళుతున్నారు. వలసల వల్ల పల్లెలు ఖాళీ అవుతున్నాయి. దీంతో కొన్ని ఇండ్లకు తాళాలు పడితే మరికొన్ని ఇండ్లకు కాపలాగా పిల్లలు, వృద్దులు ఉంటున్నారు.

తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న వికారాబాద్ జిల్లాలో వలసలు మొదలయ్యాయి. తెలంగాణలో సర్కార్లు మారిన తమ తల రాతలు మారలేదని పల్లె ప్రజలు వలస బాట పట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ముగ్గురు అగ్ర నేతలు ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ఇంకా వలసలు కొనసాగడం చెప్పుకోదగ్గ విషయం. ముఖ్యంగా వికారాబాద్ జిల్లా పరిగి తాండూర్ కొడంగల్ పరిసర ప్రాంత గిరిజన తండాల నుంచి అధికంగా వలసలు సాగుతున్నాయి. రోజూ ఆర్టీసీ బస్సులు, ముంబాయి ఎక్స్ ప్రెస్ రైల్ జనరల్ బోగీలో వలస కూలీలతో కిక్కిరిసిపోతున్నాయి. పల్లెల్లో వలసల నివారణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయి. ముఖ్యంగా 120 రోజుల ఉపాధి హామీ పనులను గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి కోసం కల్పిస్తున్నారు. అయితే ఉపాధి కోసం ఇచ్చే కూలి ఏ మూలకూ సరిపోవడం లేదని గ్రామీణ ప్రాంతంలో ఉన్న తాండావాసులు ముంబాయి, పూణే పట్టణాలకు వలస వెళు తున్నారు. ఈ ఏడాది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంట పెట్టుబడి సహాయం కింద రైతులకు నిధుల మంజూరు చేయలేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం చేసుకుంటున్న రైతులు కొందరు ముంబాయి పూనే పట్టణ గుత్తేదారుల దగ్గర పంట పెట్టుబడి కోసం అప్పులు చేశారు. ఒక్కొక్క రైతు 50 వేల నుంచి లక్ష లోపు పంట పెట్టుబడి సహాయాన్ని గుత్తేదారుల నుంచి పొందారు. యాసంగి ఖరీఫ్ సీజన్ కోసం ఈ రూపాయలను పెట్టుబడిగా ఖర్చు చేశారు. ఆశించిన దిగుబడి పంటకు గిట్టుబాటు ధర రాకపోవడంతో గుత్తేదార్ అప్పు తీర్చలేకపోయామని పరిగి వికారాబాద్ తాండూర్ కొడంగల్ నియోజక వర్గంలోని కొందరు రైతులు తెలియజేశారు. గుత్తేదారుల అప్పు తీర్చడానికి తామంతా ముంబాయి పూణే ప్రాంతాలకు వలస వెళుతున్నామని వారు తెలియజేశారు. దాదాపు నెల రోజులకు సరిపడు రేషన్ తీసుకొని ఆర్టీసీ బస్సుల్లో ముంబై రైల్లో మహారాష్ట్రకు తరలి వెళ్తున్నారు. తాము తిరిగి శుభ కార్యక్రమం లేదా అశుభ కార్యక్రమానికి మాత్రమే ఇంటికి తిరిగి వస్తామని వారు తెలియజేశారు. తమ పిల్లలందరినీ హాస్టల్లో ఉంచి తమ వృద్ధ తల్లిదండ్రులను ఇంటిదగ్గర కాపలాగా ఉంచి వలస వెళుతున్నట్లు తెలియజేశారు. హాస్టల్లో చదువుతున్న పిల్లలకు సెలవులు వస్తే ముంబై పూణే నుంచి వచ్చి తీసుకొని వెళతామని వారు తెలియజేశారు. కొందరు గిరిజనులు పిల్లలను చదువులు మాన్పించి తమ వెంట వలస తీసుకువెళుతున్నారు. అక్కడికి వెళ్లిన తర్వాత పిల్లల తల్లిదండ్రులు పనికి వెళితే వారి పిల్లలు కొందరు ఇండ్లలో పాచి పని చేసి జీవనోపాధి గడుపుతున్నారని వారు తెలియజేశారు. గిరిజన గ్రామాల్లో ఎక్కువ మందికి భూములు లేవని దీని కారణంగానే వలసలు వెళ్లి జీవనోపాధి గడుపుతున్నట్లు తెలియజేశారు. మరికొందరికి ఉండడానికి ఇల్లు ఇంటి స్థలం లేదని ముంబై వలస వెళ్తే అక్కడ గుత్తేదారు ఉండడానికి చోటు ఇచ్చి రోజుకు 300 చొప్పున కూలి చెల్లిస్తారని అన్నారు. మేస్త్రి కి 700 రూపాయలు చెల్లిస్తారని వివరించారు. అడ్డాకూలీలయితే మేస్త్రికి 1500 రూపాయలు దినసరి కూలికి 700 రూపాయలు చెల్లిస్తారని కానీ తలదాచుకోవడానికి చోటు ఇవ్వరని అన్నారు. గుత్తేదార్ చోటు కల్పించిన చోట కూలి తక్కువగా ఉంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా కౌలు రైతుకు పంట పెట్టుబడి సహాయాన్ని అందిస్తామని ఇప్పటివరకు ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వం వాటిని ఇస్తే కొంతమేరకు పంట పెట్టుబడి కోసం ఆసరాగా ఉండేదని వారు తెలియజేశారు. ఎన్నికల ముందు హామీలు ఇచ్చి ప్రజలను ఆశల పల్లకిలో ఎక్కిస్తారని అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాలు అమలు చేయడంలో కాలయాపన చేస్తారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ వచ్చిన తర్వాత ప్రభుత్వాలు మారిన ప్రజల తలరాతలు మారే పథకాలు రాలేదని తమకు ఎప్పటి కష్టం తప్పదని వారు అన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో తల్లిదండ్రులకు దూరమై పిల్లల ప్రేమానురాగాలకు దూరమై రాష్ట్రం కానీ రాష్ట్రంలో జీవన ఉపాధి కోసం వలస వెళ్లి పూట గడుపుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే రైతులకు అందించే పంట పెట్టుబడి సాయం రుణమాఫీ వంటి పథకాలను వెంటనే అమలు చేయాలని వారు కోరారు.

# వరంగల్ పట్టణ ప్రాముఖ్యతకు గుర్తింపు

- అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం కృషి
- రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- హనుమకొండ కలెక్టరేట్లో మంత్రులు కొండ, పొన్నంతో కలిసి విలేకరుల సమావేశం




**వరంగల్ బ్యూరో, జనవరి 6 (జనం సాక్షి) :** వరంగల్ పట్టణ ప్రాముఖ్యతకు సీఎం రేవంత్రెడ్డి గుర్తింపునిస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, దొంతి మాధవరెడ్డి, కె ఆర్ నాగరాజ్, హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్, హనుమకొండ వరంగల్ జిల్లా కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, కుడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి డబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి హనుమకొండ వరంగల్ జిల్లాలలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతి, భద్రకాళి చెరువు పూడికతీత అభివృద్ధి తదితర అంశాలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూలంకషంగా సమర్థ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన తర్వాత వరంగల్ పట్టణం వరంగల్ ప్రాముఖ్యతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి హైదరాబాద్ తర్వాత హైదరాబాద్కు సమానంగా పాత వరంగల్ పట్టణాన్ని అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి ఆలోచనని, దానికి అనుగుణంగా మొదటి సంవత్సరం పూర్తి కాకముందే సీఎం రెండు పర్యాయాలు వరంగల్ పట్టణానికి వచ్చారని మొదటిసారి పర్యటన సందర్భంగా చేయాల్సిన అభివృద్ధి పై స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి అభిప్రాయాలను తీసుకొని ఎయిర్పోర్ట్, వరంగల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇన్నర్, అవుటర్ రింగ్ రోడ్, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రిగా తనకు బాధ్యతలు అప్పగించారని. రెండో పర్యాయం వచ్చినప్పుడు అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారని, 6 వేల కు పైగా వరదలాగా నిధులు మంజూరు చేశారని అన్నారు. 2041 మాస్టర్ ప్లాన్ మంజూరు చేశారన్నారు. భద్రకాళి చెరువు పూడికతీత, వివిధ అభివృద్ధి, మౌలిక వసతులు కల్పన టెండర్లు పిలిచామని అన్నారు. హైదరాబాదులో లాగా వరంగల్ లో కూడా కొన్ని ఎలక్ట్రికల్ బస్సులు సోమవారం లాంచనంగా ప్రారంభించుకున్నామని, సంక్రాంతిలోపు రెండో విడతలో మరికొన్ని ఎలక్ట్రికల్ బస్సులు ఇవ్వబోతున్నట్లు తెలిపారు. దేశంలో టిజిఆర్టీసీని మోడల్గా తీర్చిదిద్దే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆ శాఖను మంత్రి పొన్నం ప్రభాకర్ ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. గృహ నిర్మాణశాఖ సంబంధించి 2004 నుండి 2014 వరకు 25 లక్షల ఇల్లు కట్టించిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వాన్నిదని అన్నారు. గత ప్రభుత్వం గత 10 ఏళ్లలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇస్తామని కలలు కలలుగానే ఉంచిందన్నారు. గత ప్రభుత్వం మొండి గొడలతో వదిలేసిన 1.5 లక్షల ఇళ్ల పూర్తి చేస్తామన్నారు. ప్రజా పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా 80 లక్షల మంది ఇందిరమ్మ ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకోగా , ఇంటింటికి సర్వే నిర్వహించి ఇప్పటికే 65 లక్షల మంది వివరాలు ఆప్ ద్వారా సేకరించామని తెలిపారు. గతంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లను అర్హులకు కేటాయించి తలుపులు, మరమ్మతులకు అయిన ఖర్చు చెల్లిస్తామన్నారు.

దేశంలోనే ఎక్కడ లేని విధంగా25 లక్షల 65 వేల మంది రైతులకు రూ 22 వేల కోట్ల 2 లక్షల లోపు రుణమాఫీ చేశామని అన్నారు.రైతు భరోసా విషయంలో రాష్ట్రవ్యాప్తంగా కమిటీ పర్యటించి రైతుల నుండి అభిప్రాయాలు సేకరించామని తెలిపారు.భారత రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జనవరి 26వ తేదీ నుండి వ్యవసాయ యోగ్యత గల భూమికి ప్రతి సంవత్సరం ఎకరాకు రైతు భరోసా క్రింద 12 వేల రూపాయలు అందిస్తామన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా భూమిలేని పేద వ్యవసాయ కూలీలకు రూ 12 వేలు చెల్లిస్తామని అన్నారు. వరి పండించే రైతులకు భరోసా కల్పించే విషయంలో సన్న వడ్లకు 500 రూపాయల బోనస్సు ప్రభుత్వం ఇస్తుందన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల లో కేవలం 108 వేల రేషన్ కార్డులు మంజూరు చేసి కొన్ని తొలగించిందని అన్నారు. జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డుల కొరకు దరకాస్తూ లు స్వీకరిస్తామని అన్నారు.



## పంతకాని శ్రీనివాస్కు
# మహాత్మా జ్యోతిబాపూలే జాతీయ అవార్డు

**మంథని, (జనంసాక్షి) :** బీసీ ఉద్యమకారుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఉద్యమకారుడు, పంతకాని శ్రీనివాస్ కు బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జాతీయ అవార్డును అందజేసినట్టు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ తెలిపారు. ఆదివారం రాత్రి హైదరాబాదులోనీ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ ఎనిమిదవ జాతీయ సదస్సులో దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన బహుజన సాహిత్య అకాడమీ ప్రతినిధుల సమక్షంలో జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ పంత కానీ శ్రీనివాస్ కు మహాత్మ జ్యోతిబాపూలే జాతీయ అవార్డును అందజేశారు. బి ఎస్ ఏ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ పంతకాని శ్రీనివాస్ బీసీ ఉద్యమంలో కీలకంగా పనిచేస్తూ బీసీల హక్కుల కోసం చేస్తున్న పోరాటాన్ని కృషిని గుర్తించి మహాత్మ జ్యోతిబా పూలే జాతీయ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. అనంతరం మహాత్మా జ్యోతిబా పూలే జాతీయ అవార్డు గ్రహీత పంత కానీ శ్రీనివాస్ మాట్లాడుతూ..ఈ అవార్డు తనపై మరింత బాధ్యత పెంచిందని రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేసి బీసీల ఐక్యతకు, బీసీల రాజ్యాధికారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన బి ఎస్ ఏ ప్రతినిధులతో పాటు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం ఎం గౌతం, స్పెషల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ తాటిపల్లి ఈశ్వర్, ప్రతినిధులు మట్ట ప్రభాత్ కుమార్, బాలయోగి, షాజీ, తాటి కంటి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370